


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 196: ఆదివారం 15 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు30:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

### గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయం

### గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణెలి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

2

## ఏపీకి రూ.341 కోట్ల కేంద్రసాయం



2



2

### దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననమే

## చంద్రబాబు అజెండా

హామీల అమల్లో పచ్చి మోసం.. అప్పుల్లో రికార్డు

రాయలసీమకు ద్రోహం చేసిన నేత చంద్రబాబే

వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ప్రజల అభివృద్ధి కోసం కాకుండా ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేయడానికే ఉపయోగిస్తున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు అబద్ధాలకే కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఆరోపించారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఒక్క మంచి పని కూడా చేయలేదని ప్రశ్నించారు.




## రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిరసనలు

యూరియా కొరతపై 'అన్నదాత పోరు'

# వేసవి విపత్తుపై సమరశంఖం

## 'సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026' సిద్ధం!



'అవేర్ ద్వారా ముందుగానే వేసవి తీవ్రతపై అప్రమత్తం

జిల్లా అధికారులు, వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు

కేసుల నమోదుకు అనుగుణంగా సత్వర చర్యలు

1 71 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం!

ఉప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల స్థాయి నుంచి సన్నద్ధత

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**మనసులో మాట, అమరావతి:** రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 'సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026' అమలుపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం, వడదెబ్బ లక్షణాలను గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

మిగతా 2 లో

## గ్యాస్ కష్టాలపై ఆందోళన వద్దు

బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్




2



## అమరజీవి విగ్రహావిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

తూళ్లూరు అమరజీవి స్మృతివనంలో మంత్రి పర్యటన

58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాట్ల పరిశీలన

16న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ

## కిమ్ కవ్వింపు

ఒకేసారి 10 క్షిపణులు ఫైర్

అమెరికా-దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాల వేళ ఉత్తరకొరియా కవ్వింపులకు పాల్పడుతోంది. వరుసగా క్షిపణి ప్రయోగాలు చేపడుతూ బలప్రదర్శనకు దిగింది. శనివారం ఏకంగా 10 క్షిపణులను ఒకేసారి ప్రయోగించింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా మిలిటరీ వెల్లడించింది.



4



## భయపడకండి

యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్

మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది

అస్సాంలో మోదీ

.. వివరాలు 4లో

## మొజ్తబా ఆచూకీ చెబితే.. 10మిలియన్ డాలర్లు

రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి అమెరికా భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

4






- 11 మంది భారతీయుల అరెస్ట్
- నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు

## అమెరికాలో వీసా మోసాలు

4

# అమరజీవి విగ్రహావిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తూళ్లూరు అమరజీవి స్మృతివనంలో మంత్రి పర్యటన
- 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాట్ల పరిశీలన
- 16న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ
- భారీగా తరలొస్తున్న జనాలు
- ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దు : మంత్రి సవిత ఆదేశం



**మనసులో మాట, తుళ్లూరు/అమరావతి :** అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, ఆంధ్రజాతి కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యంతోనే పొట్టి శ్రీరాముల స్మృతివనం ఏర్పాటుచేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులను మంత్రి సవిత శనివారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు ఎంతవరకూ వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నానికే విగ్రహాన్ని సిద్ధం చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులకు సూచించారు. అనంతరం స్మృతివనం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలి ఏర్పాట్లను కూడా పరిశీలించారు. పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణకు ప్రజలు భారీ ఎత్తున తరలి రానున్నారని, ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సవిత స్పష్టంచేశారు. సాధారణ, వీఐపీ గ్యాలరీల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ నామకరణంతో 58 అడుగుల ఎత్తు మేర ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు పాల్గొనబోతున్నారన్నారు. బీసీ ఆత్మ గౌరవం నిలిపేలా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### రూ.3 లక్షల విరాళాలు

తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటుకు ముగ్గురు ఆర్యవైశ్య సామాజి వర్గీయులు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలను మంత్రి సవితకు అందజేశారు. విరాళాలు అందజేసని కొత్తూరు గంగాధర్, నాగుబండి ప్రకాశ్ రావు, కె.వెంకటేశ్వరరావును మంత్రి సవిత అభినందించారు. అనంతరం శ్రీమద్భగవద్గీత హ్యాండ్ బుక్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 'రక్షణ' కవచం

- ఏపీలో త్వరలోనే కొత్త చట్టం అమల్లోకి!
- వెనుకబడిన వర్గాల గౌరవానికి భరోసా
- విజయవాడలో బీసీ మంత్రుల కీలక భేటీ




**మనసులో మాట, విజయవాడ:** రాష్ట్రంలోని 138 వెనుకబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం 'బీసీ రక్షణ చట్టం'ను తీసుకువస్తోంది. శనివారం విజయవాడలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత నేతృత్వంలో నిర్వహించిన బీసీ మంత్రుల కమిటీ భేటీలో ఈ చట్టం రూపకల్పనపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ, బీసీలను కులం పేరుతో గానీ, వృత్తి పేరుతో గానీ దూషించినా, సాంఘిక లేదా ఆర్థిక బహిష్కరణలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రక్షణ చట్టాన్ని అమలు చేయబోతున్నామని ఆమె గర్వంగా ప్రకటించారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్ నేరుగా పాల్గొనగా, మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. చట్టం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైందని, సుమారు 15 రకాల వేధింపులను గుర్తించి వాటికి తగిన శిక్షలను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ముసాయిదాపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 జోన్లలోని బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సూచనల మేరకు ఎక్కడా వివాదాలకు తావివ్వకుండా ఈ చట్టానికి తుది రూపు ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల పక్షపాతి అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే తమ సంకల్పమని మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర పునరుద్ఘాటించారు. బీసీ మంత్రుల భేటీ వివరాలను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అతి త్వరలోనే ఈ చట్టాన్ని అధికారికంగా అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ కష్టాలపై ఆందోళన వద్దు

- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్




**మనసులో మాట, విజయవాడ:** రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం (జీవోఎం) నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

### బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:

విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని, సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసా రిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

### పైప్డ్ గ్యాస్‌పై ప్రత్యేక దృష్టి:

ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించుకోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీకి రూ.341 కోట్ల కేంద్రసాయం

**మనసులో మాట, విజయవాడ:** జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి(ఎన్డీఆర్ఎఫ్) నుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.341.48 కోట్ల సాయం ప్రకటించింది. గతేడాది సంభవించిన వరదలు, ఆకస్మిక వర్షాలు, మొంథా తుపాను, కొండచరియలు విరిగిపడటం కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లకు కలిపి మొత్తం రూ.1,912.99 కోట్ల సాయం చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్షా అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి కమిటీ నిర్ణయించింది. అందులో ఆంధ్రప్రదేశ్ కు రూ.341.48 కోట్లు (17.85%) కేటాయించింది.

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని



**పాడేరు,మార్చి14:** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణెలి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననమే
# చంద్రబాబు అజెండా

హామీల అమల్లో పచ్చి మోసం.. అప్పుల్లో రికార్డు

రాయలసీమకు ద్రోహం చేసిన నేత చంద్రబాబే

వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజం

**మనసులో మాట, కడప:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ప్రజల అభివృద్ధి కోసం కాకుండా ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేయడానికే ఉపయోగిస్తున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం కడపలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు అబద్ధాలకే కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఆరోపించారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఒక్క మంచి పని కూడా చేయలేదని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై ఆధారాలు లేకుండానే జంతు కొవ్వు కలిసిందని ఆరోపించడం ద్వారా కోట్లాది మంది భక్తుల మనోభావాలను చంద్రబాబు దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో జరిగిన సిట్ విచారణలో లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతు కొవ్వు లేదని తేలిన తర్వాత కూడా బాత్‌రూమ్ కెమికల్స్ కలిశాయని చెప్పడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. మతాన్ని, భక్తిని ఓట్ల కోసం ఉపయోగించుకోవడం చంద్రబాబుకే చెల్లిందని అన్నారు. రాయలసీమ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రస్తావించే చంద్రబాబు, రెండేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ నిజాలను బయటపెట్టలేకపోతున్నారని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపివేయడం, హైకోర్టు సీమకు రాకుండా అడ్డుకోవడం ద్వారా రాయలసీమకు అన్యాయం చేసింది చంద్రబాబేనని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూడా కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు అన్నీ కేవలం మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రెండు సంవత్సరాల్లో భారీగా అప్పులు చేసి కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదని మండిపడ్డారు. రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ద్వారా రైతులను మోసం చేశారని అన్నారు. మామిడి, టమోటా సహా పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రచార పిచ్చి వల్లే గతంలో గోదావరి పుష్కరాలు, ఇతర కార్యక్రమాల్లో జరిగిన తొక్కిసలాటల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కదిరి నర్సింహస్వామి రథయాత్రలో జరిగిన ఘటనకు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా అబద్ధాల రాజకీయాలను మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.



# 16 నుంచి టెన్త్ పరీక్షలు

**కేంద్రాలను తనిఖీ చేసిన భూమా అఖిలప్రియ**

**నంద్యాల,మార్చి14:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా, లేదా అని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలు ఉన్న చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటి వసతిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు... గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మధ్యహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విషయంలో అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తను పరిశీలించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

# జనసేన జెండా దిమ్మె ఏర్పాటు

**అడ్డుకున్న వైసిపి నేతలు**

**మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు**

**మచిలీపట్నం,మార్చి14:** మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. జనసేన పార్టీ జెండా దిమ్మ నిర్మాణంపై మొదలైన వివాదం గూడూరు పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఈ ఘటనలో వైసీపీ నేత బొర్రా విఠల్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంతో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు పోలీస్ స్టేషన్ వద్ద పేర్ని నాని చేసిన హంగామా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గత రెండు రోజులుగా మచిలీపట్నంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రామానాయుడుపేట సెంటర్‌లో జనసేన పార్టీ నాయకులు ఆ పార్టీ జెండా దిమ్మ నిర్మించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ నిర్మాణాన్ని వైసీపీకి చెందిన స్థానిక నేత బొర్రా విఠల్ అడ్డుకున్నట్లు సమాచారం. దీనితో అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు జోక్యం చేసుకున్నారు. రామానాయుడుపేట సెంటర్‌లో జరిగిన వివాదం నేపథ్యంలో పోలీసులు వైసీపీ నేత బొర్రా విఠల్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను గూడూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పేర్ని నాని వెంటనే తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తన అనుచరులతో వెళ్లిన పేర్ని నాని అక్కడ కాసేపు హంగామా చేశారు. బొర్రా విఠల్‌ను ఎందుకు అరెస్ట్ చేశారంటూ పోలీసులను ప్రశ్నించారు. అయితే పోలీసులు స్టేషన్ బెయిల్ మంజూరు చేసి బొర్రా విఠల్‌ను విడుదల చేశారు. అయినప్పటికీ అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగాయి. పోలీసులకు పేర్ని నాని తీవ్రంగా హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. రాజకీయంగా ఒక పార్టీకి మద్దతుగా పోలీసులు వ్యవహరించరని ఆయన ఆరోపించారు. పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరిన తర్వాత పేర్ని నాని నేరుగా మచిలీపట్నంలోని రామానాయుడుపేట సెంటర్‌కు వెళ్లారు. అప్పటికే పోలీసులు ఆప్రాంతంలో భారీగా మోహరించారు. అక్కడున్న పోలీసులపై కూడా పేర్ని నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జనసేన పార్టీ కార్యకలాపాలను పోలీసులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఒక పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదు-ర్కోవాల్సి వస్తుందని పేర్ని నాని హెచ్చరించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పోలీస్ అధికారులతో కూడా ఆయన గట్టిగా మాట్లాడినట్లు తెలుస్తోంది. పేర్ని నాని హెచ్చరికలతో అక్కడ ఉన్న ఆర్‌పేట, చిలకలపూడి సీఐలు మౌనంగా ఉండిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనతో మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగాయి. రెండు పార్టీల కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోడంతో మరింత హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించారు.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

**రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్**

**కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం**

**శ్రీశైలం, మార్చి 14:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.



# గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి

- మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి, మార్చి 14: గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశంచేశారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని సమస్య లేకుండా ప్రయత్నం చేయాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి.. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ఉన్నారు.



# వేసవి విపత్తుపై సమరశంఖం

- 'అవేర్ ద్వారా ముందుగానే వేసవి తీవ్రతపై అప్రమత్తం
- జిల్లా అధికారులు, వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు
- కేసుల నమోదుకు అనుగుణంగా సత్వర చర్యలు
- 1 71 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం!
- ఉప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల స్థాయి నుంచి సన్నద్ధత
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**మనసులో మాట, అమరావతి:** రాష్ట్రంలో ముంచుకొస్తున్న భానుడి భగభగలను తట్టుకునేందుకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ పటిష్టమైన 'సమ్మర్ యాక్షన్ ప్లాన్–2026'ను సిద్ధం చేసింది. శనివారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రణాళిక వివరాలను వెల్లడించారు. ఆర్టీజీఎస్ లోని 'అవేర్' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఏ ప్రాంతంలో వేసవి తీవ్రత ఎలా ఉండబోతోందో 4 నుంచి 5 రోజుల ముందే గుర్తించి, ప్రజలను మరియు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని మంత్రి తెలిపారు. గత పదేళ్ల డేటా ఆధారంగా వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే జిల్లాలను మ్యాపింగ్ చేసి, రియల్ టైమ్ మానిటరింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉష్ణోగ్రతల నమోదును బట్టి మూడు స్థాయిల్లో హెచ్చరికలు జారీ చేయనున్నారు. 27–32 డిగ్రీలను 'కాషన్' (హెచ్చరిక)గా, 33–41 డిగ్రీలను 'డేంజర్' (అపాయం)గా, 42 డిగ్రీల పైన నమోదైతే 'వెరీ డేంజర్' (మరింత అపాయం)గా గుర్తించి అప్రమత్తం చేస్తారు. వడదెబ్బ కేసులను ఎదుర్కోవడానికి రాష్ట్రవ్యాప్తంగా 1,71,66,381 ఓఆర్ఎస్ (రా–శా) ప్యాకెట్లను ఆస్పత్రుల్లో సిద్ధంగా ఉంచారు. వీటిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే 50 లక్షలకు పైగా ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన ఐవీ ఫ్లూయిడ్స్, మందులను కూడా సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. తీవ్రత ఎక్కువగా ఉంటే 108 అంబులెన్సుల ద్వారా వెంటనే పెద్దాస్పత్రులకు తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించడం మరియు చికిత్స అందించడంపై ఇప్పటికే జిల్లా అధికారులకు, పారామెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ పూర్తి చేశారు. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, ఉపాధి హామీ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు మరియు ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. 2025లో రాష్ట్రంలో 5,154 వడదెబ్బ కేసులు నమోదయ్యాయని, అత్యధికంగా కోనసీమలో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయిందని గుర్తు చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, విద్యుత్ వంటి శాఖల సమన్వయంతో జూన్ వరకు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు



- ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్
- థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరజన మహిళలు
- పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

**పాడేరు, మార్చి 14:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించారు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా–మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# గ్యాస్ సంక్షోభం లేకుండా చర్యలు

**అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి అనిత**

**విశాఖపట్నం, మార్చి 14:** ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుండటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఇదిలావుంటే శనివారం ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నేపథ్యంలో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈనెలాఖరిలో మంత్రుల బృందం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

**న్యూఢిల్లీ,మార్చి14:** దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. కొంతకాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యిల వాడకానికి అధికారికంగా అనుమతి నిచ్చింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో గతంలో కట్టెల పొయ్యిలు, బొగ్గు వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత కారణంగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కేంద్రం, ఈ నిబంధనలను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎల్‌పీజీ లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వంట కోసం ఇబ్బంది పడకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గ్యాస్ సంక్షోభం నుంచి ఉపశమనం పొందే వరకు ఈ అనుమతి వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కట్టెల పొయ్యిలకు అనుమతి ఇచ్చినప్పటికీ, కాలుష్యం మరీ పెరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. వీలైనంత వరకు పొగ తక్కువగా వచ్చే పద్ధతులను పాటించాలని కోరింది. కేవలం నివాస అవసరాలకు మాత్రమే ఈ అనుమతి ఉంటుంది. బహిరంగంగా పెద్ద ఎత్తున కాల్చడంపై ఆంక్షలు కొనసాగుతాయి. కేంద్రం నిర్ణయం పట్ల ఢిల్లీలోని మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం, పైగా కొరత ఉండటంతో కట్టెల పొయ్యిలు ఇప్పుడు పెద్ద ఊరటనిస్తాయని భావిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మొజ్తబా ఆచూకీ చెబితే.. .10మిలియన్ డాలర్లు

- రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా



**వాషింగ్టన్, మార్చి 14:** ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్‌ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.



## సంపాదకీయం

# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి!

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్దానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావంణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం. బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి. పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# భయపడకండి

- యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్
- మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది
- అస్సాంలో ప్రధానమంత్రి మోదీ



**సిల్చార్, మార్చి 14:** దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం అస్సాంలోని సిల్చార్‌లో పర్యటించిన ఆయన, సుమారు రూ.23,500 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా రూ.22,864 కోట్లతో నిర్మించనున్న సిల్చార్ - షిల్లాంగ్ యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావం భారత్‌పై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాల పరిరక్షణలో విఫలమవ్వడమే కాకుండా, అంతర్జాతీయ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారి మోదీని దూషించడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. భారతదేశం సాధిస్తున్న శీఘ్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని శక్తులు అబద్ధాలు, వదంతులతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం అభివృద్ధి గురించి కానీ, దేశ భవిష్యత్తు గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. గతంలో అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు నడిపించిన కాంగ్రెస్ పాలనకు భిన్నంగా, నేడు బీజేపీ ప్రభుత్వం యువతకు సమృద్ధిగా అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే మా అభివృద్ధి పని ప్రారంభమవుతుంది" అని వ్యాఖ్యానించిన ఆయన, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన మంత్రమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అమెరికాలో వీసా మోసాలు

- 11 మంది భారతీయుల అరెస్ట్
- నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు




**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

# కిమ్ కవ్వింపులు

## ఒకేసారి 10 క్షిపణులు ఫైర్



**న్యూ ఢిల్లీ:** అమెరికా-దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాల వేళ ఉత్తరకొరియా కవ్వింపులకు పాల్పడుతోంది. వరుసగా క్షిపణి ప్రయోగాలు చేపడుతూ బలప్రదర్శనకు దిగింది. శనివారం ఏకంగా 10 క్షిపణులను ఒకేసారి ప్రయోగించింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా మిలిటరీ వెల్లడించింది. ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపం నుంచి ఈ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా తెలిపింది. అయితే, ఇవి ఎంతదూరం ప్రయాణించాయో తమకు తెలియదని పేర్కొంది. మరోవైపు, జపాన్ రక్షణ శాఖ ఈ పరిణామాలపై స్పందించింది. కిమ్ సర్కారు ప్రయోగించిన ఆయుధాలు తమ దేశ ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్ వెలుపల ఉన్న సముద్ర జలాల్లో పడినట్లు తెలిపింది. ఈ వారం ఆరంభంలోనూ ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం చేపట్టింది. ఓ యుద్ధనౌక నుంచి తన తీరానికి సమీపంలోని దీవులపై క్రూజ్ క్షిపణులను ప్రయోగించింది. ఆ ప్రయోగ పరీక్షలను ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్, తన 13 ఏళ్ల కుమార్తె కిమ్ జు యేతో కలిసి కాన్ఫరెన్స్ హాలులో కూర్చుని వీక్షించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా సంస్థ వెల్లడించింది. తమ దేశంపై అణ్వస్త్ర దాడి ముప్పును నిరోధించడానికే ఈ శక్తిమంతమైన క్షిపణులతో ప్రయోగాలు చేస్తున్నట్లు కిమ్ ఇప్పటికే ప్రకటించారు.

# ఖర్గ్ ఐలాండ్‌పై దాడి..

## అమెరికాకు ఇరాన్ వార్నింగ్

**ఢిల్లీ:** ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా.. ఖర్గ్ ఐలాండ్ పై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఆ ద్వీపంలోని సైనిక స్థావరాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. తాజాగా ఈ దాడులను ఇరాన్ కూడా ధ్రువీకరించింది. అయితే, చమురు మౌలిక సదుపాయాలకు ఎలాంటి హాని కలగలేదని వెల్లడించింది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. యూఎస్‌కు గట్టి హెచ్చరికలు చేసింది. ఇరాన్ మీడియా ప్రకారం.. ఖర్గ్ ఐలాండ్‌పై జరిగిన దాడుల గురించి ఇరాన్ సాయుధ దళాల కార్యాలయం ప్రతినిధి ఓ ప్రకటనలో స్పందించారు. 'మా చమురు మౌలిక సదుపాయాలపై జరిగే ఏ దాడినైనా తీవ్రంగా పరిగణిస్తాం. అలా చేస్తే ఈ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న చమురు కంపెనీల మౌలిక సదుపాయాలు తుడిచిపెట్టుకుపోతాయి. వాటిని బూడిద కుప్పలుగా మార్చేస్తాం' అని హెచ్చరించారు. ఇక, ఇరాన్ చమురుకు వ్యూహాత్మక హబ్ అయిన ఖర్గ్ ఐలాండ్‌పై తన ఆదేశాల మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ దాడి చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇక్కడి చమురు సదుపాయాల జోలికి వెళ్లలేదని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి వద్ద నౌకల రవాణాను అడ్డుకుంటే మాత్రం.. వాటిని కూడా టార్గెట్ చేస్తామని హెచ్చరికలు జారీచేశారు.



# మరింత దిగజారిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, మార్చి 14:** అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివారం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 15-03-2026 పేజీలు : 5

# అరణ్యమే వేదిక..గిరిజనమే అతిథులు

## పాడేరు నియోజక వర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

### మారుమూల గిరిజన గ్రామం ఓనూరులో పార్టీ పతాకం ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**పాడేరు , మార్చి 14 (మనసులో మాట) :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పచ్చటి అడవి తల్లి మధ్యలో, గిరిపుత్రులే ముఖ్య అతిథులుగా నిర్వహించారు. శనివారం పాడేరు పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం ఓనూరులో ఘనంగా నిర్వహించారు. గిరిజనులు నిర్మించుకున్న పార్టీ స్తూపాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. గిరిజనులు తమ సంప్రదాయ థింసా నృత్యంతో ఆహ్వానం పలికారు. వేడుకలను వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలను పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలకరించి, పార్టీ కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నడుస్తూ పరిశీలిస్తూ ప్రేమగా పలకరిస్తూ అనంతరం ఆయన ఓనూరు కూడలి నుంచి నందిగరువు వరకు 2.4 కిలోమీటర్ల మేర అడవితల్లి బాట పథకంలో భాగంగా పీఎం జన్ మన్ ద్వారా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను, అడవితల్లి బాట పథకంలో నిర్మించిన రోడ్ల వివరాలను అధికారులు వివరించారు. బీటీ రోడ్డుపై ఆయన నడుస్తూనే మార్గమధ్యంలోని గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. పవన్ కళ్యాణ్

10వ పేజీలో





# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం

## - విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు



**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 16 నుండి వచ్చే నెల ఒకటవ తేది వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి... విద్యార్థి భవిష్యత్తుకు తొలి మెట్టు అని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్ష పత్రంలో ఉన్న ప్రశ్నలను పూర్తిగా చదివి అర్థం చేసుకుని చక్కటి చేతివ్రాతతో సమాధానాలు వ్రాయాలని చెప్పారు. పరీక్షల మధ్య ఉన్న రోజులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుని తదుపరి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షల సమయంలో పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు.

**పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి :**

జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 119 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా జిల్లాలోని 449 పాఠశాలల నుండి 22,961 మంది రెగ్యులర్ విద్యార్థులు (బాలురు 11,487, బాలికలు 11,474) మరియు 564 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని,అదనంగా ఓపెన్ స్కూల్‌కు చెందిన 631 మంది విద్యార్థులు ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వివరించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, సరిపడే బెంచీలు, వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు 119 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 119 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, 3 మంది అదనపు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, 1210 మంది ఇన్విజిలేటర్లు ను నియమించామని, అదనంగా 7 ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రశ్నాపత్రాల పంపిణీకి 9 రూట్లు, భద్రపరచడానికి 29 పోలీస్ స్టేషన్లను స్టోరేజ్ పాయింట్లుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**144 సెక్షన్ అమలు:**

పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉంటుందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌లో ఉన్న QR కోడ్ సహాయంతో పరీక్షా కేంద్రానికి సులభంగా చేరుకోవచ్చని, హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. అనివార్య కారణాల వల్ల ఆలస్యంగా వచ్చే విద్యార్థులను ఉదయం 10 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు.నో ఫోన్ జోన్: అన్ని పరీక్షా కేంద్రాలను "నో ఫోన్ జోన"గా ప్రకటించామని, ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకు రాకూడదని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం పరీక్షలకు సంబంధించిన సమాచారం అందించేందుకు కంట్రోల్ రూమ్‌ను 08922-351399, 7382157686 ఫోన్ నంబర్లతో ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

# అనకాపల్లి లో ఘనంగా

# నూకాంబిక అమ్మవారి ఘటాలు ఊరేగింపు

## - ముఖ్యఅతిథి అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ చే ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 14 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ఏపీయుఎఫ్ఐడిసి ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ ఈ ఘటాల ఊరేగింపు ను శనివారం ప్రారంభించారు. అనకాపల్లి పురవీధులలో పెద్ద ఎత్తున ఘటాల ఊరేగింపు జరిపారు. అనంతరం శ్రీ నూకాంబిక అమ్మవారి మాల ధారాణ సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో కొత్త అమావాస్య జాతర ను పురష్కరించుకొని ఆలయ ఆవరణంలో 5000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను ( గొల్ల బాబు) ప్రారంభించారు. కాగా ఊరేగింపు కార్యక్రమానికి అనకాపల్లి నియోజవర్గ ఇన్చార్జి భీమరశెట్టి రాంకీ , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, దేవాదాయ ధర్మదాయ శాఖ డిసి ఎన్ సుజాత హజరయ్యారు. ఇదిలావుంటే అమ్మవారి ఘటాలు ఊరేగింపు కార్యక్రమం లో నిర్వహించిన శూలాలు, డాన్సులు, పులి వేషాలు, దాండియా డాన్స్, తంబోలా డ్రమ్స్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవారి అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, అమ్మవారి ఆలయ మాజీ ఛైర్మెన్ బి.ఎస్.ఎం.కె జోగినాయుడు, ప్రముఖ సంఘ సేవకులు కాండ్రేగుల శ్రీరామ్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్,కూటమి పార్టీ నాయకులు,మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# అక్షర ఆంధ్ర పరీక్షలను విజయవంతం చేయాలి : కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 14 (మనసులో మాట) :** నిరక్షరాస్యులైన స్వయంశక్తి సంఘాల మహిళలకు , గ్రామీణా ఉపాధి హామీపథకం లో పని వేతనదారులకు, అక్షరాస్యులను చేయటకు ఉద్దేశించి, వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర" అక్షరాస్యతా కార్యక్రమంలో నమోదు చేసుని తరగతులు పూర్తి చేసుకున్న అబ్యాసకులకు వారి యొక్క స్థాయిలను అంచనా వేయుటకై నిర్వహిస్తున్న పౌండేషన్ లిటరసీ న్యూమరసీ ఎసెస్మెట్ పరీక్ష (ఎఫ్.ఎల్.ఎన్. ఏ.టి)ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం అక్షరాంధ్ర కార్యక్రమం పై జిల్లా, మండల సాయి అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో ఈనెల 15 న నిర్వహించవలసిన ఎఫ్.ఎల్.ఎన్.ఏ.టి పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 93,292 మంది అభ్యాసకులు హాజరు ఉవుతున్నారని, ఇందుకుగాను 2478 మంది ఇన్విజిలేటర్లు 2478 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడమైనదన్నారు.ఈనెల 15 న నిర్వహిస్తున్న ఈ పరీక్షకు డిఆర్డిఎ నుండి 51,500 మంది, డిఎంఎ నుండి 32,000 మంది, ఎంఈపిఎంఎ నుండి 10,292 మంది అభ్యాసకులు హాజరు కానున్నారని, పరీక్షాకేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వెబెక్స్ సమావేశంలో ద్వామా పిడి పూర్ణిమ దేవి, వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి చిన్నికృష్ణ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, జి ఎస్ డబ్ల్యు ఎస్ జిల్లా అధికారి మంజులవాణి, ఎంఇపిఎంఎ పిడి పద్మావతి, ఐ సి డి ఎస్ పి డి, మండల ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంకు వాడకాని వినయ్ సాదర స్వాగతం

**చింతపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఘనస్వాగతం లభించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో పాల్గొనేందుకు పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ పరిధిలోని నందిగరువు గ్రామానికి విచ్చేసిన ఆయనకు హెలిప్యాడ్ వద్ద నాయకులు, కార్యకర్తలు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు వాడకాని వినయ్ ఉప ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, మన్యం ప్రాంతానికి ఆయన రాక పట్ల హర్షం వ్యక్తం చేశారు. అడవి బిడ్డల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధిని క్షేత్రస్థాయిలో పరిశీలించడమే లక్ష్యంగా సాగిన ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ స్థానిక గిరిజనులతో మమేకమయ్యారు. నందిగరువు గ్రామానికి ఆయన చేరుకోగానే గిరిజన సాంప్రదాయ నృత్యాలు, జనసేన శ్రేణుల నినాదాలతో ఆ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. అడవి తల్లిని నమ్ముకుని బతుకుతున్న గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి రాజీ పడబోమని ఈ పర్యటన ద్వారా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మన్యం అభివృద్ధిలో ఈ 'అడవి తల్లి బాట' కార్యక్రమం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని వాడకాని వినయ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన వేదిక,పరిసర ప్రాంతాలను

# పరిశీలించిన హోం మంత్రి అనిత



**ఎస్ రాయవరం / నక్కపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరగనున్న వేదిక ఏర్పాట్లును రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. నక్కపల్లి ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానున్నద`ని, స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమా నికి అతిరథమహారథులు తోపాటు భారీ సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు రానున్న దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అధికారులతో చర్చించారు. ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమ వేదికను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని హోంమంత్రి అనిత అధికారులును ఆదేశించారు.ఎక్కడ ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ స్థానిక సీఐతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అనకాపల్లి లో ఘనంగా జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చే పార్టీ జెండా అవిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమం

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 14 (మనసులో మాట) :** అనకాపల్లి రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం జనసేన పార్టీ 13 వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ జెండాను అవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ 13 వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు అనకాపల్లి నియోజకవర్గమంతటా విస్తృతంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ లో మొక్కలు నాటే కార్యక్రమం, ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం, రోగులకు, బాలింతలకు పండ్లు, రొట్లు పంపిణీ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ జన సైనికులకి జన నాయకులకి 13 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్యులకి అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలన్న ఉద్దేశ్యంతో 2007 లో కామన్ మాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం రాజకీయంగా ప్రజలకు అండగా నిలబడడం కోసం ఒక మంచి ఆశయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రానికి మంచి ప్రయోజనాలు చేకూర్చాలని, రాష్ట్ర యువతకు, రైతాంగానికి మంచి భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో ఆదర్శమైనటువంటి పరిపాలన ఉండాలని మంచి ఆలోచనతో 2014 లో జనసేన పార్టీని స్థాపించారన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ నిస్వార్థ రాజకీయాలు చేస్తున్నందుకు దేశంలోనే మంచి రాజకీయ నాయకుడిగా గుర్తింపు వచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఏ పవన్ నహి హే అంది హే అని, మేర సాత్ పవన్ హే అంటూ గొప్పగా పొగడడం గుర్తు చేశారు. రైల్వే జోన్ కూటమి ప్రభుత్వం వచ్చాక నెరవేరి వచ్చే రెండు నెలలో నిర్మాణ పనులు మొదలుపెట్టే విధంగా చర్యలు చేపడుతు న్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ, అనకాపల్లి, ఆంధ్ర రాష్ట్రానికే మంచి గ్రోత్ ఇంజిన్ గా తయారవుతుందన్నారు. లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులుతో ఈ జిల్లాల్లో ఐటీ కంపెనీలు, పెద్ద కంపెనీలు వస్తున్నాయన్నారు. దేశం మొత్తం మీద 25 శాతం పెట్టుబడిలతో ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నాయని, అందులో అత్యధికంగా ఉమ్మడి విశాఖ జిల్లాకి వస్తున్నాయన్నారు. అతి త్వరలోనే అతిపెద్ద ప్రపంచస్థాయి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ హబ్ గా విశాఖపట్నం మారిపోతుందని ఆయన అన్నారు. ఇప్పటికే పెద్ద పెద్ద కంపెనీలు విశాఖపట్నం లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో నెలకొల్పుతున్నా రన్నారు. పక్క రాష్ట్రాలలో ఉద్యోగ అవకాశాలు వెతుక్కోకుండా ఇక్కడే ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ అందించే విధంగా కార్యచరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# 1.40 కోట్లు సిఎస్ఆర్ నిధులతో

# అనకాపల్లి ఎన్టీఆర్ హస్పెటల్ లో మూడు భవనాలు నిర్మాణం

## - పనులు పరిశీలించిన మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో నూతనంగా ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ సహకారంతో సిఎస్ఆర్ నిధులు సుమారు1 కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, మదర్ ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్, మోడరన్ మార్చురీలకు సంబందించిన మూడు భవనాల నిర్మాణ పనులను మాజీ మంత్రి,అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు. అనంతరం భవనాలకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్ లో అత్యవసర విభాగాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు కోసం వైద్యులను, రోగులను వివరాలు అడిగి తెలుసుకుని పరిశుభ్రమైన వాతావరణంతో కూడిన, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన చేశారు. తదనంతరం ఎన్టీఆర్ హాస్పిటల్ ఆవరణలో ఉన్న అన్నా క్యాంటీన్ ని సందర్శించి, భోజనం క్వాలిటీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, భోజనం క్వాలిటీగా ప్రజలకు అందించాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడేది లేదని కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, డాక్టర్ డి డి నాయుడు, తాడి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు .

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కిముడిపల్లిలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పెదబయలు , మార్చి 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల పంచాయితీ అయినా సోమవారం కిముడుపల్లి కేంద్రంలో( పీపుల్స్ హెల్త్ సొసైటీ )ప్రజా ఆరోగ్య వేదిక గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం తేదీ 16 నాడు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా పూర్వ అధ్యక్షులు బొండా సన్నిబాబు జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన్న పడాల్ ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి బోండా గంగాధరం, మండల అధ్యక్షులు జంప్రంగి సునీల్ కుమార్,తదితరులు మాట్లాడుతూ కిముడుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల గ్రామాలైన కిముడిపల్లి, సేదుపుట్టు, వంతర్భ, పులిగుంది, బంగారు మామిడి, చుట్టుపక్కల గ్రామాలకు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మెడికల్ క్యాంపు జయప్రదం





చేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈనెల 16వ తేదీన కిముడు పల్లెలో విశాఖపట్నం నుండి వైద్య నిపుణులైన డాక్టర్ల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు జరుగుతుందని ఈ క్యాంప్లో అన్ని రకాల వ్యాధులకు వైద్యం చేయుటకు అవకాశం ఉంటుందని అన్నారు వ్యాధిగ్రస్తులకు చెకప్ చేసి నాణ్యమైన మందులు సరఫరా చేయుటకు విశాఖపట్నం నుండి నాణ్యమైన మందులు తెచ్చి సరఫరా చేస్తున్నామని అన్నారు. చుట్టుపక్కల పంచాయతీల గ్రామాల ప్రజలు ఎవరైనా ఏ రకమైన వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందు లు పంపిణీ చేయబడుతుందని కావున వ్యాధిగ్రస్తులు వివిధ రకాల వ్యాధులు, ఉన్నవారు వైద్య శిబిరానికి వచ్చి ఉచితంగా వైద్య సదుపాయం పొందా లని కోరారు గ్రామ ప్రజలకు ఆదివాసి గిరిజన సంగం బృందం ప్రచారం చేశారు.

# ఎస్ఎస్సి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు మనోవైజ్ఞానిక సూచనలు : డా.ఎన్వీఎస్.సూర్యనారాయణ సైకాలజిస్ట్

**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సరైన సిద్ధత, ప్రశాంతమైన మనసు, కుటుంబం మరియు సమాజం నుండి సహకారం ఉంటే విద్యార్థులు విజయాన్ని సులభంగా సాధించగలరని ప్రఖ్యాత సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ తెలిపారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరు కోవాలని, పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందు కేంద్రానికి చేరుకోవడం మంచిదని సూచించారు. సమయపాలన ఆందోళనను తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతుందన్నారు. ముందురోజే పరీక్ష కేంద్రాన్ని సందర్శించడం మంచిదని, ప్రశ్నాపత్రాన్ని ఇవ్వగానే జాగ్రత్తగా, క్షుణ్ణంగా చదివి మీకు బాగా తెలిసిన ప్రశ్నలతో సమాధానాలు రాయడం ప్రారంభించారన్నారు. ప్రశాంతత మరియు ఆత్మవిశ్వాసాన్ని కాపాడుకోవాలని, పరీక్ష సమయంలో భయపడకుండా నమ్మకంతో సమాధానాలు రాయాలి. అవసరమైతే కొద్దిసేపు లోతుగా శ్వాస తీసుకోవడం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చు అని సూచించారు. ఆరోగ్యం మరియు అవసరమైన వస్తువులపై దృష్టి పెట్టాలని, పరీక్షకు వెళ్లే ముందు తప్పకుండా అల్పాహారం తీసుకోవాలి. పెన్, పెన్సిల్, స్కేలు, రబ్బరు, షార్పనర్, నీటి సీసా, మజ్జిగ లేదా కొబ్బరి నీళ్లు, అలాగే రెండు చాక్లెట్లు వంటి అవసరమైన వస్తువులు వెంట తీసుకెళ్లడం మంచిదన్నారు. ప్రతి ప్రశ్నలకు తగిన సమయాన్ని కేటాయిస్తూ నిర్ణీత సమయంలో అన్ని సమాధానాలు వ్రాయడశీ పూర్తి అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని ఆయన సూచించారు.

**తల్లిదండ్రులకు సూచనలు :**

పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా పరీక్షల సమయంలో పిల్లలకు మానసికంగా ధైర్యం ఇవ్వాలని చూపించారు.. మార్కుల లక్ష్యాలు



పెట్టి లేదా ఇతరులతో పోల్చి ఒత్తిడి చేయకుండా వారిని ప్రోత్సహిస్తూ సానుకూలంగా పరీక్షలు రాసేలా చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని ఇంట్లో చదువుకు అనుకూలమైన ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలన్నారు. అలాగే పరీక్ష కేంద్రానికి వెళ్లి రావడానికి సరైన ఏర్పాట్లు చేయాలిని సూచించారు. పిల్లలకు పోషకాహారం అందేలా చూసి తగిన విశ్రాంతి మరియు నిద్ర ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని ఆయన పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.



## ట్రిపుల్ ఐటీ డీన్‌గా సింహాచలం

**శ్రీకాకుళం , మార్చి 14 (మనసులో మాట) :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం, ఎచ్చెర్ల క్యాంపస్ విద్యార్థుల బాలుర సంక్షేమ విభాగం డీన్‌గా డాక్టర్ సింహాచలం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సండ్ర అమరేంద్ర కుమార్, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ శివ రామకృష్ణ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి, విద్యా సంస్థ అభివృద్ధికి డాక్టర్ సింహాచలం అనుభవం ఎంతో దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్‌వాసు, క్యాంపస్-2 ఇన్‌ఛార్జ్ సాగర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నదుల్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ..!

- నదుల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, నదులు
- ఎండగట్టం పద్ధతి కాదు

**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** నదుల్ని కాపాడుకుంటేనే మానవాళితోపాటు సమస్త జీవరాసులకు మనుగడ అనిమరిశర్ల కృష్ణమూర్తి నాయుడు అన్నారు.సువర్ణముఖి నదిలో అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినోత్సవం నిర్వహించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీవై పార్టీ విజయనగరం జిల్లా కన్వీనర్ మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు నాయుడు శనివారం మాలతి కృష్ణమూర్తి నాయుడుతో కలిసి సువర్ణముఖి నదిలో అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణముఖి నదిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నదిలోని గంగమ్మ తల్లికి పుష్పాలతో జల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ మానవాళితోపాటు ఎన్నో రకాల జీవజాతుల మనుగడకు నదులే ఆధారం అన్నారు. మితిమీరిన మానవ కార్యకలాపాల వల్ల నదులు స్వచ్ఛతను, ఉనికిని కోల్పోతున్నాయన్నారు. వీటి పరిరక్షణ పట్ల అందరికీ బాధ్యత ఉండాలన్నారు. ముఖ్యంగా నదుల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు లేకుండా చూడాలన్నారు. నదులు కాలుష్యం భారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాజ్యాంగంలోని 51వ అధికరణ ప్రకారం నదులు, సరస్సులు తదితర వాటిని పరిరక్షించడం పౌరుల బాధ్యత అన్నారు. మానవులకు ఏ విధంగా చట్టప్రకారం హక్కులు ఉన్నాయో, నదులకు కూడా అదే విధంగా చట్టప్రకారం హక్కులు ఉన్నాయన్నారు. వాటి హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు



చర్యలు చేపట్టాలన్నారు. నదులు, జలాశయాల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. జలచక్రం, జీవవైవిద్యానికి ఆధారమైన నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నదులను పూజించే భారతదేశంలో ఏ నది చూసినా కాలుష్యం కోరల్లో, ఇసుక దోపిడీతో చిక్కిశల్యం అవుతున్నా యన్నారు. నదుల ఉనికి ప్రశ్నార్థకమైతే పర్యావరణానికి హాని తప్పదన్నారు. మానవాళితో పాటు సమస్త జీవరాసుల ఉనికికి ప్రమాదమన్నారు. నదుల్లో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టడం, కాలుష్యాన్ని నివారించడం చర్యలు చేపట్టి నదులను పరిరక్షించాలని కోరారు

# ఉపాధి హామీ పథకం వీజీ రామ్ జీ పనులు తక్షణమే ప్రారంభించాలి

- గిరిజన సంఘ మండలఅధ్యక్షులు సోమేలి చిట్టిబాబు ఆదివాసీ కన్వీన ర్స్ కె.శ్రీను డిమాండ్

**పెదబయలు , మార్చి 14 (మనసులో మాట)** : ఉపాముఖ్యమంత్రి పర్యటన లో రేషన్స సరుకులు పంపిణీ తంబులు విధానాన్ని రద్దు చేయాలి ఉపాధి వేతనదారులకు పే స్కేల్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి ఈ సందర్భంగా అన్ని గ్రామాల కు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించాలని సమన్న పనికి సమన్వేతనం అందించాలని ఆర్థికంగా గిరిజనులు ఇబ్బందుల ఎదుర్కొంటు న్నారని డిమాండ్ చేశారు. అలాగే రైతుల పండించిన పంటలు గిట్టుబాటు ధరలు కల్పించాలని జీవో నెంబర్ మూడు పునరుద్ధరించాలని షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు తక్షణమే జీవోను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు నందివలస గ్రామంలో వృద్ధులకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు కాఫీ వాడ్ని చెప్పంటలను గిట్టుబాటు ధరలను ప్రకటించాలని డిమాండ్ చేశారు డోలిమొత్తలల నివారణపై తక్షణమే రహదారి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అటవీ పలసయాలను గిట్టుబాటు ధర కల్పిం



చాలని డిమాండ్ చేశారు నేటికి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని వలస కూలీలుగా నివారించాలని డిమాండ్ చేశారు నెలలు కుడుస్తున్న ఉపాధి హామీ పనులు లేక రైతు కూలీలు వలసలకు పోతున్నారని డిమాండ్ చేశారు ఈ తక్షణమే ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పి.లక్కు కాఫీ జాతీయ నాయకులు కామరాజు,ఈశ్వరరావు, అర్జున్, వెంకట్రావు తదితర ఫెలోసిఫ్ కా ర్యకర్తలు పాల్గొన్నారు

## రంగురాళ్ల స్మగ్లింగ్ చేసిన మీరా..

# అయ్యన్నపాత్రుడుపై విమర్శలా ?

- వందల కోట్లతో అభివృద్ధి చేసిన నాయకుడిపై అర్థంలేని ఆరోపణలా?
- తెలుగుదేశం యువ నాయకుడు గెడ్డం ఆనంద్ విమర్శ



**నర్సీపట్నం రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** గత ఎన్నికల ముందు ఓటర్లను మభ్యపెట్టేందుకు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తూతూమంత్రంగా వేసిన నాసిరకం రోడ్లు ఆయన పనితీరుకు నిదర్శనమని గొలుగొండ మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గడ్డం ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలకు వారం రోజుల ముందు కేవలం ఓట్ల కోసమే ఎలాంటి నాణ్యత లేని రోడ్లు వేసి ప్రజలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. సాలిక మల్లవరం వద్ద రంగురాళ్లను ఎత్తుకెళ్లి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన చరిత్ర ఉన్న ఉమాశంకర్ గణేష్ కు మంత్రి అయ్యన్నపాత్రుడిని విమర్శించే నైతిక హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఈ 24 నెలల కాలంలోనే అయ్యన్నపాత్రుడు గొలు గొండ మండలానికి రూ. 100 కోట్ల నిధులు మంజూ రు చేశారని, ఒక్క పాత మల్లంపేట పంచాయతీకే రూ. 5.70 కోట్లు కేటాయించి ప్రతి పల్లెకు సిమెంట్ రోడ్లు నిర్మించారని ఆనంద్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 35 కోట్లు, అలాగే మొత్తం నియోజకవర్గానికి రూ. 415 కోట్లు నిధులు తీసుకు వచ్చిన ఘనత అయ్యన్నపాత్రుడికే దక్కుతుం దన్నారు. నర్సీపట్నం చెరువు వద్ద 108 అడుగుల శివపార్వతుల విగ్రహాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఎంతో అద్భుతంగా నిర్మిస్తున్నా రని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మీరు తప్పుడు ఆరోపణ లు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సీపట్నం నియోజకవర్గంలో గుడి, బడి, ఆసుపత్రి ఇలా ఏదైనా అభివృద్ధి జరగాలంటే అది కేవలం అయ్యన్నపాత్రుడి వల్లే సాధ్యమని, ఆయనపై మరోసారి అసత్య విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని గడ్డం ఆనంద్ హెచ్చరించారు.

## ప్రజా సమస్యలపై "పబ్లిక్ గ్రీవెన్స్ ": ఎంపీ కలిశెట్టి



**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట)** : :జిల్లాప్రతినిధి :మార్చ్ 14: విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం విజయనగరం టిడిపీ పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యలపై" పబ్లిక్ గ్రీవెన్స్" నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతలను స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈరోజు వచ్చిన అర్జీలను పరిశీలించిన విసంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# విజయనగరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం పచ్చ జెండా

**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** విజయనగరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం పచ్చ జెండా ఊపిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. నేడు అయిన పాత్రికేయుల తో మాట్లా డుతూ...విజయనగరం సంగీత కళాశా లకు నిధులు కేటాయించాలని కేంద్రాని కి లేఖ రాశాం అని ఉద్ఘాటించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామ న్నారు. త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయానికి రోడ్డు కనెక్టివిటీ పెంచే విధంగా కేంద్రానికి లేఖ రాశామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని "సర్ విజ్జి " స్టేడియం లో లక్ష మొక్కలు నాటే విధంగా ప్రణా



ళిక సిద్ధం చేసామని తెలిపారు. రానున్న వర్షాకాలంలో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబోతున్నట్లు, సుమారు పదివేల మంది విద్యార్థులతో ఈ కార్యక్రమం చేయబోతున్నాం అన్నారు.మానవ వనరుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, దీనికి ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని, పత్రికలు, ప్రసారమాధ్యమాలు విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఐ వి పీ రాజు, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో పదో తరగతి పరీక్షలకు 565 మంది విద్యార్థులు : ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ వెల్లడి

**కొయ్యూరు , మార్చి 14 (మనసులో మాట) :** మండలంలో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 565 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఏటీడబ్ల్యూఓ క్రాంతికుమార్ తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుండి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.మండలంలోని ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థులను సెంటర్ వారీగా విభజించినట్లు ఆయన వెల్లడించారు. వివరాల ప్రకారం బాయ్స్-1 స్కూల్ సెంటర్‌లో 203 మంది,గవర్నమెంట్ హై స్కూల్ సెంటర్‌లో 152 మంది, ఏపీటిడబ్ల్యూఆర్ స్కూల్ సెంటర్‌లో 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. వాటిలో జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) కొయ్యూరు -1, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) కొయ్యూరు--2, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) శరభన్నపాలెం, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) నడింపాలెం, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) చిట్టంపాడు, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలురు) డౌనూరు, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలికలు) రావణాపల్లి, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలికలు) వై.ఎన్.పాకలు, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలికలు) కొమ్మిక, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలికలు) పి.మాకవరం, జీటిడబ్ల్యుఏ ఆశ్రమ పాఠశాల (బాలికలు) ఆర్.జె.పాలెం, ఏపీటిడబ్ల్యూఆర్ గురుకుల పాఠశాల కొయ్యూరు, ప్రభుత్వ ఉన్నత



పాఠశాల కొయ్యూరు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కొయ్యూరు పాఠశాలల విద్యార్థులు ఉన్నారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఏటీడబ్ల్యూఓ క్రాంతికుమార్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు.

# నర్సీపట్నంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నర్సీపట్నం రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు అప్పన ఎన్ ఎస్ జి దొరబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొడ్డేపల్లిలో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం, బొడ్డేపల్లి రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ, స్వామి వివేకానంద, భగత్ సింగ్, చేగువేరా వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు అన్నారు. ఇటువంటి పార్టీలో ఉన్న ప్రతి జన సైనికుడు అదృష్టవంతులని కొనియాడారు. రాజకీయాలు అంటే



పదవులు కాదని, నిస్వార్థమైన సేవ అని స్పష్టం చేశారు. ప్రజలకు విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా పార్టీలు ప్రభుత్వాలు పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్, మీసాల సత్యనారాయణ, మారిశెట్టి రాజా, పోతల గణేష్, తాతబాబు, నాయుడు, సుకల నాని, లంక సత్యనారాయణ, సహదేవుడు, మురళి, సతీష్, బద్రి, చొప్ప నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కరాటే ఉషూ క్రీడల సెలెక్షన్స్ ఫలితాల ప్రకటన

**నర్సీపట్నం రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** జిల్లాస్థాయి కరాటే, ఉషూ సెలక్షన్ ట్రయల్స్ టోర్నమెంట్ నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సీపట్నం పట్టణ టిడిపి అధ్యక్షులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు హాజరయ్యారు. మొదటి స్థాయి కరాటే లో మాకవరపాలెం కేబిజివి స్కూల్ విద్యార్థినులు, సీనియర్ మహిళల విభాగం లో అవంతి కాలేజీ విద్యార్థినులు గెలుపొందారు..బాక్సింగ్ లో నర్సీపట్నం బాక్సర్లు మొదటి స్థాయి లో గెలుపొందారు. ఉషూ లో జిల్లా పరిషత్ గర్ల్ హై స్కూల్ నర్సీపట్నం మరియు జెడ్ పి హెచ్



బొడ్డేపల్లి విద్యార్థినులు గెలుపొందారు. ఈ పోటీలలో 90 మందికి పైగా బాల బాలికలు ఇతర మండలాల నుండి పాల్గొనారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాజేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో నర్సీపట్నం స్పోర్ట్స్ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నింజాస్ అకాడమీ డైరెక్టర్స్ సుతాపల్లి శ్రీకాంత్, వెలగా జగన్నాద్, సీనియర్ కోచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయం..ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం




**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయమని జనసేన నేతలు పాలవలస యశస్వి , గురాన అయ్యలు అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ఆవిర్భావ సంబరాలు జరుపుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు అనంతరం రక్తదాన శిభిరం నిర్వహించారు. డొక్కా సీతమ్మ పేరుతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన నేతలు పాలవలస యశస్వి ,గురాన అయ్యలు మాట్లాడుతూ నేను ప్రశ్నించడానికే వచ్చానుఅంటూ పవన్ కళ్యాణ్ అనే ఒకే ఒక్కడు ఎగరేసిన జనసేన జెండా, నేటికి 13 వసంతాల అలుపెరుగని ప్రయాణాన్ని పూర్తి చేసుకుందన్నారు. ఓటమి వెక్కిరించినా, అవమానాలు చుట్టుముట్టినా, ప్రజల పక్షాన నిలబడాలనే పవన్ కళ్యాణ్ సిద్ధాంతమే ఈ 13 ఏళ్ల ప్రస్థానానికి ఆయువుపట్టు అన్నారు. కేవలం రాజకీయ పార్టీగా కాకుండా, ఒక సామాజిక విప్లవంగా జనసేన రూపుదిద్దుకుందన్నారు. రాజకీయాల్లో నాయకుడు అంటే కేవలం ఓట్లు అడిగే వాడు, హామీలు ఇచ్చేవాడు కాదని.. కష్టాల్లో కన్నీళ్లు తుడిచి, ఆదుకునేవాడని పవన్ కళ్యాణ్ తన చేతలతో నిరూపించారన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలే తన బలమని, వారే తన కుటుంబమని నమ్మి, వారికి బీమా సౌకర్యం కల్పించి అండగా నిలవడం జనసేన నైజమన్నారు. విమర్శలు, కుట్రలు, అపజయాలు.. ఎన్నో ఎదురైనా, మొక్కవోని దీక్షతో సాగిన ప్రయాణానికి 2024 ఎన్నికల ఫలితం ఒక మధురమైన ప్రతిఫల మన్నారు. సాధించిన అద్భుత విజయం జనసేన ప్రస్థానంలో ఒక చారిత్రక మైలురాయి అన్నారు. కేవలం పార్టీ ప్రయోజనాల కంటే రాష్ట్ర భవిష్యత్తే మిన్న అని భావించి, కూటమి ఏర్పాటులో పవన్ కళ్యాణ్ చూపిన రాజకీయ పరిణతి, ఆయన నిస్వార్థానికి నిలువుటద్దమని కొనియాడారు. అధికారం కోసం ఆరాటం కాదు, ప్రజల కోసం పోరాటం అనే నినాదంతో సాగుతున్న జనసేన ప్రస్థానం స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళాలు, జన సైనికులు పాల్గొన్నారు.

# దిగుడుపుట్టు గ్రామంలో మంచినీటి బోర్‌కు శంకుస్థాపన



**హుకుంపేట , మార్చి 14 (మనసులో మాట) :** హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ పరిధిలోని దిగుడుపుట్టు గ్రామంలో పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.3.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచినీటి బోర్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట పూర్ణిమ మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం ఊట నుంచి వచ్చే నీటిని సోలార్ వ్యవస్థ ద్వారా వినియో గిస్తున్నప్పటికీ వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారని చెప్పారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బోర్ ఏర్పాటు చేసి మోటార్, ట్యాంక్ ద్వారా పైపులైన్ ద్వారా మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. సమస్యకు వెంటనే స్పందించి మంచినీటి సదుపాయం కల్పిస్తున్న ందుకు గ్రామస్తులు సర్పంచ్ పూర్ణిమకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు అనిల్, పార్టీ నాయకులు గడ్డంగి సూరిబాబు, వొండాలి నాగేష్, వల్లంగి రాజారావు, అప్పన్న తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పరదేశమ్మ తల్లి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ




**శృంగవరపుకోట , మార్చి 14 (మనసులో మాట) :** శృంగవరపుకోట మండలం,వినాయకపల్లి గ్రామంలో గ్రామ దేవత శ్రీ పరదేశమ్మ తల్లి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. పరదేసమతల్లిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ నెల 30, 31 మరియు 1 తేదీలలో జరిగే గ్రామ దేవత జాతర సందర్భంగా ఆలయ పునఃనిర్మాణం చేసి జాతర నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు.

# ఘనంగా మునగపాకలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగపాక , మార్చి 14 (మనసులో మాట) :** మునగపాక మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అదే శాలతో, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచనలతో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ హాజ రయ్యారు. అనంతరం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఒక ప్రకటనలో తెలిపారు.



క్రియాశీలక సభ్యత్వాలు ద్వారా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం మునగపాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, రొట్టెలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, జనసేన పార్టీ నాయకులు ఏవి సత్యనారాయణ, నాగులపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్లపు భాస్కరరావు, పెంటకోట నర్సింగరావు, చూచుకొండ పిఎసిఎస్ అధ్యక్షులు బొడ్డేడ అప్పలనాయుడు, కాళ్ల చంద్రమోహన్, మొల్లేటి ఆనందు,ఆడారి శ్రీకాంత్, ఒంపోలు సర్పంచ్ సూరిబాబు, ఉల్లింగుల వరసత్య, కాంద్రేగుల గాంధీ ఆడారి గణేష్, సూరిశెట్టి అప్పలనాయుడు,కారుకొండ కాశీ, సుందరపు ధనలక్ష్మి అధిక సంఖ్యలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం

## - పలు సేవా కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ




**నాతవరం , మార్చి 14 (మనసులో మాట) :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు శనివారం నర్సీపట్నం నియోజకవర్గంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నాతవరంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్ను, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం జరిగిన సభలో సూర్యచంద్ర మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదల జీవనంలో విప్లవాత్మక మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు ప్రజల సమస్యలపై అండగా నిలిచారన్నారు. పార్టీ సభ్యత్వ నమోదుతో జనసైనికులకు అండగా నిలిచారని చెప్పారు. ప్రతి జనసైనికుడు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమి సభ్యత్వ నమోదు గడువు ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించారని, నియోజకవర్గంలో సభ్యత్వ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉ పాధ్యక్షులు ఊడి చక్రవర్తి, పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పీఏసీఎస్ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, నాతవరం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బెడ్డు సూరిశేఖర్, లాయర్ సెల్ అలివేలు మంగ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇస్సం రమణ, నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు, సత్యప్రసాద్, అబ్బానాయుడు, అసెన్ కుమార్, వర్రె నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల హక్కుల పై దాడి అమానుషం



**దేవరాపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** 2005 నాటి యుపిఎ ప్రభుత్వంపై వామ పక్షాలు, ఒత్తిడితో తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా రూపొందించడం ద్వారా రాజ్యాంగంలో పొందు పరిచిన పని హక్కును కొంత మేరకు కూడా అమలయ్యేలా చేశాయని, ఈ చట్టం మూలంగా గ్రామీణ ప్రాంత ప్రజానీకం ఒక డిమాండ్ లా ఉ పయోగించుకుని వంద రోజుల పని సాధించు కున్నారని ఇప్పుడు ప్రజలు హక్కుల పై నరేంద్ర మోదీ ప్రభుత్వ పూర్తిగా దాడి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న పేర్కొన్నారు. శనివారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు చట్టం అమలుకయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేదని అన్నారు. చట్టంలో మార్పులు వల్లన,దేశ వ్యాప్తంగా వ్యవసాయ సంక్షోభం కరోనా లాంటి విపత్తులు నేపథ్యంలోను,కోట్లాది మంది గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ముఖ్యంగా మహిళలు, దళితులు, ఆదివాసులకు ఈ పథకం జీవనాడిగా ఉందని అన్నరు. అధికార చౌర్యం మూలంగా నిరుద్యోగం మరింత తీవ్రతరమై వలసల పెరుగుదలకు దారి తీస్తుందని,ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత పేదలు తిరిగి భూస్వాముల, వడ్డీ వ్యాపారుల విషపు కోరలకు బలి కావాల్సి ఉంటుందని దీన్ని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని వెంకన్న కోరారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా జిల్లాలో

# కార్డన్ అండ్ సెర్చ్



**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాలతో ఏకకాలంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలోని 202 కాలనీ, బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో బాడంగి పోలీసు స్టేషన్ పరిధిలోని కోడూరు గ్రామంలో మరియు చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో గుర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని దేవునికనపాక గ్రామంలో సుమారు 300మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.. విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో తనిఖీలు నిర్వహించగా, బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో బొబ్బిలి రూరల్ సిఐ ఎస్.శ్రీనివాస్, చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో చీపురుపల్లి డిఎస్పీ, ఎస్.రాఘవులు ఆధ్వర్యంలో సుమారు 600 ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు..బాడంగి మండలం, కోడూరు గ్రామంలో నిర్వహించిన తనిఖీలలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి 35 మద్యం బాటిల్స్ను స్వాధీనం చేసుకున్నారు . గుర్ల మండలం, దేవునికనపాక గ్రామంలో నిర్వహించిన తనిఖీలలో నాటుసారా తయారు చేయడానికి వినియోగించే 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసారు రికార్డులు సక్రమంగాలేని మొత్తం 25 మోటారు సైకిళ్ళు, 1 కారు, 1 ట్రాక్టర్ను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు..జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో మార్చి 14న తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లాలో మెగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ చేపట్టారు. "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూల న, అనుమానిత వ్యక్తులు, నాటుతుపాకులు, నాటుసారా, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్



నిర్వహించామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఉత్తర్వుల మేరకు విజయ నగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలోని 202 కాలనీలో సుమారు 100మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఈగల్ టీం అధికారులు మరియు సభ్యులతో బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా సుమారు 200 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించామన్నారు. 202 కాలనీలోని అన్ని ఇండ్లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసి ఒక అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే విధంగా వాహనాల రికార్డులను పరిశీలించి, రికార్డులు సక్రమంగాలేని 5 ద్విచక్ర వాహనాలు మరియు 1 కారును తదుపరి చర్యల నిమిత్తం పోలీసు స్టేషనుకు తరలించామన్నారు. అనుమానిత వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందుగానే దిగ్బందనం చేసామన్నారు. రాబోయే రోజుల్లో "ఆపరేషన్ వజ్రప్రహార్"భాగంగా ఇదే తరహాలో జిల్లాలో తరుచూ మరిన్ని ప్రాంతాల్లో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్స్ ఆకస్మికంగా చేపట్ట నున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచనలు, ఆదేశాలమేరకు ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందితో సంబంధిత ఇంచార్జ అధికారులు మమేకమై "కార్డన్ అండ్ సెర్చ్" ఉద్ధేశ్యాన్ని, ఈ ఆపరేషన్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించి, ప్రజలెవ్వరితో దురుసుగా వ్యవహరించ వద్దని దిశా నిర్దేశం చేసారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషనులో ఎటువంటి నిషేధిత వస్తువులు, గంజాయి, నాటుసారావంటివి లభ్యం కాలేదన్నారు. 202 కాలనీలోని సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులతో మాట్లాడి, వారి కదలికలపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషను తరువాత గ్రామస్థులతో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన చేపట్టి, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు గాని, డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అనంతరం అక్కడ ఉన్న యువత, ప్రజలతో యాంటి డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించి, గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి ఎవరు కూడా గంజాయి జోలికి వెళ్ళకుండా ఉండాలని కోరారు. బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో బొబ్బిలి రూరల్ సిఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాడంగి పోలీసు స్టేషన్ పరిధిలో కోడూరు గ్రామంలో సుమారు 100మంది పోలీసు అధికారులు, సిబ్బందితో సుమారు 150 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసామన్నారు. తనిఖీలలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి 35 మద్యం బాటిల్స్ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్కడి యువత, ప్రజలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. రికార్డులు సక్రమంగాలేని 5 మోటారు సైకిళ్ళు, 1 ట్రాకర్ను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు. చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో చీపురుపల్లి డిఎస్పీ, ఎస్.రాఘవులు ఆధ్వర్యంలో గుర్ల పోలీసు స్టేషన్ పరిధిలో దేవునికనపాక గ్రామంలో సుమారు 100మంది పోలీసు అధికారులు, సిబ్బందితో 250 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం. ఎన్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేసామన్నారు. తనిఖీలలో నాటుసారా తయారుచేయ డానికి వినియోగించే 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసారు. అనంతరం అక్కడి యువత, ప్రజలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. రికార్డులు సక్రమంగాలేని 15 మోటారు సైకిళ్ళను సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు. "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషను అనంతరం గ్రామస్థులతో సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన చేపట్టి, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు గాని, డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి ఎవరు కూడా గంజాయి జోలికి వెళ్ళకుండా ఉండాలని పోలీసు అధికారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, పలువురు సిఐలు, ఎస్ఐలు, ఈగల్ టీం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ఖండించండి .సిపిఐయం

**అచ్యుతాపురం , మార్చి 14 (మనసులో మాట) :** అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రజలంతా వ్యతిరేకించాలని అచ్యుతాపురంలో సిపిఐయం ఆధ్వర్యంలో యుద్ధ వ్యతిరేక ర్యాలీ ,నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐయం జిల్లా కార్యదర్శి ఆర్ రాము మాట్లాడుతూ ఇరాన్ పై ట్రంప్ చేస్తున్న దాడులు అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారని ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికా సామ్రాజ్యవాద దాడిని ఖండించని కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్ర దేశం. మనకు అవసరమైన ముడి చమురులో అత్యధిక ఈ దేశం నుండి సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించకపోవడం అన్యాయం అని యుద్ధం వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేశారు.అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగా ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు కు తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు, వెంటనే యుద్ధాన్ని ఆపాలని యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బి జె పి ప్రభుత్వం పెంచిందని, మనదేశంలో హోటల్స్ సంక్షోభంలో చిక్కుకున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచగా, క్షేత్రస్థాయిలో విచ్చలవిడిగా జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్ తో హోటల్ యజమానులు దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చిన్న హోటల్ రోడ్ల పక్కన బళ్ళ పై వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు ఈ యుద్ధం అవకాశం ఇస్తుందని అన్నారు. చమురు నిక్షేపాల కోసం అమెరికా వస్తున్న కుట్రలను ప్రపంచ దేశాల్లో వ్యతిరేకిస్తున్నాయని, దేశంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం మౌనం వహించి పరోక్షంగా ఇజ్రాయిల్ కు సహకరిస్తోందన్నారు. యుద్ధంలో అమెరికా ఇరాన్ లో ఆసుపత్రులు, పాఠశాలలపై బాంబుల వర్షంతో పసిపిల్లల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఐ ఎఫ్ ఆర్ కి వచ్చి వెనక్కి వెళ్తున్న నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది ఇరాన్ సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్య గావించింది అని అన్నారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారే చర్యలు విడనాడాలని డిమాండ్ చేశారు.

## పారదర్శకంగా పదవ తరగతి పరీక్షలు

- పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం
- పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, 144 సెక్షన్
- అనకాపల్లి జిల్లా డిఇఓ గిడ్డి అప్పారావు నాయుడు



**అనకాపల్లి రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అనకాపల్లి జిల్లా డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మనసులో మాట పత్రికకు వివరాలు అందజేశారు. అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి (ఎస్ ఎస్ సి) పరీక్షలు ఈనెల 16 న సోమవారం నుంచిప్రారంభమవుతాయన్నారు పరీక్షలు సజావుగా జరగడానికి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్నఅన్ని పరీక్షల కేంద్రాలలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి స్వయంగా పరిశీలించానన్నారు. విద్యార్థులు తప్పని సరిగా హాల్ టికెట్లు తెచ్చుకోవాలని, సమయానికి ముందుగా హాజరుకావాలని, పరీక్ష కేంద్రాలు లోనికి మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్ పరికరాలు అలాగే ఇతర టెక్నాలజీ పరికరాలు నిషేధమని, పరీక్ష కేంద్రాలలోపలికి అనుమతించబో మన్నారు.జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు నుంచి హాజరు అయ్యే విద్యార్థులు 14309, ప్రైవేట్ పాఠశాల నుంచి విద్యార్థులు 6268, ఏజెంట్ పాఠశా ల నుంచి 1707 విద్యార్థులతో కలిపి 20577 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షలు రాయ నున్నారన్నారు. వీరి కోసం 102 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష తరగతి గదులలో 1079 పర్యవేక్షకులు, ప్రశ్న పత్రాలు వంటి రహస్య సామాగ్రిని తరలింపు, సేకరణ కోసం 58 మంది కస్టోడియన్స్, 5 ఆకస్మిక తనిఖీ బృందాలు, 102 ముఖ్య పర్యవేక్షకులు,102 శాఖపరమైన అధికారులు (డివో) పరీక్షల పగడ్బందీ నిర్వహణ కోసం సిద్ధం చేశామన్నారు. జిల్లాలో ఉన్న పరీక్ష కేంద్రాలలో 8 సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించామన్నారు. సీసీ కెమెరాల నిఘా, 144 సెక్షన్ అమలులో ఉంటాయన్నారు.హాల్ టికెట్స్ ద్వారా సెంటర్ లోకేషన్ చెక్ చేసుకోవడానికి జియో టాగింగ్ కూడా ఏర్పాటు చేశామని విద్యార్థులువినియోగించుకో వచ్చున్నారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 9963299492,9246666525 ,6304444980, 98660 95364, 9705143380

## పల్లవించిన పదనిసలు..పరవళ్లు తొక్కిన పదనర్తనలు

**- కన్నుల పండుగగా సాంస్కృతి కోత్సవం**

**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** ఉగాది సంబరాలు పేరిట విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతి కోత్సవం లో పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేసాయి. కళాకారుల గీతాలు వీనులవిందుగావించాయి. మొత్తంగా సాంస్కృతి కోత్సవం పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు సిరమ్మ జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నవ చైతన్యానికీ విశ్వసౌందర్యానికీ ప్రతీక ఉగాది. కొత్త ఆశల చిగుళ్లను ఆవిష్కరించే వసంతం ఉగాది. తెలుగువారి తొలి పండుగ ఉగాది. వసుధ మీదకు వసంతం వస్తోందని త్వరలో రానున్న ఉగాది విజయనగరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ కాలం మార్పుల ప్రవాహమని, సుఖ దుఃఖాలూ, శుభాశుభాల నిరంతర పరంపర అని అన్నారు. వచ్చే మార్పులు ఎప్పటికప్పుడు నిత్య నూతనాలు, నవనవోన్మే షాలు అని సర్వమూ ఈశ్వర ప్రసాదమూ, భగవద్విలా సమూఅని భావించి నారాయణుని ఆస్వాదించే ఆత్మస్థైర్యాన్ని ఆ జగదీశ్వరుడు అందరికీ ప్రసాదించాలని



అభిలషించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని నృత్య రంగంలో వరలక్ష్మీత్యాగరాజ కళాశాలకు చెందిన గాయత్రి, అమృతవర్షిణి డాన్స్ స్కూల్‌కు చెందిన తెలికిచెర్ల సౌమ్య, లయ లాస్య డాన్స్ స్కూల్‌కు చెందిన బెల్లాన రాజు, విశ్వకర్మ డాన్స్ అకాడమీకి చెందిన ప్రవీణ్‌కుమార్ ఆచార్య, కుమారి హర్షితలకు, సేవారంగం నుండి ముళ్లపూడి సుభద్రాదేవి, డివి సత్యనారాయణ, డిమ్స్ రాజు, తాడేపల్లి నాగేశ్వరరావులకు, పాత్రికేయ రంగం నుండి కె జె శర్మ, మజ్జి శివకుమార్‌లకు, వెంట్రిలాక్విజమ్ నుండి శ్రీనివాస పండిట్, ఫోటోగ్రఫీ రంగం నుండి బుర్రా శ్రీనివాసరావులకు , కళారంగం నుండి గంటాలక్ష్మీలకు ఉగాది పురస్కారాలను సమాఖ్య అధ్యక్షులు గురుప్రసాద్ తో కలసి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ప్రదానం చేసారు. కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అందరినీ అలరించాయి. నృత్యం చేసిన చిన్నారులనువిజయనగరంకు గర్వకారణంగా నిలిచిన వరలక్ష్మీ త్యాగరాజ నృత్యకళాశాల వ్యవస్థాపకురాలు లక్ష్మిరామదాసు ఆశీర్వదించారు.





## రాష్ట్రవ్యాప్తంగా జీడిమామిడి రైతులకు భరోసా అవసరం

( ప్రత్యేక కథనం )



**కొయ్యూరు, మార్చి 14 (మనసులో మాట) :** ఎండాకాలంలో వచ్చే ముఖ్యమైన వాణిజ్య పంటలలో జీడిమామిడి ఒకటి. ముఖ్యంగా గిరిజన, కొండ ప్రాంతాల రైతులకు ఇది ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేల ఎకరాల్లో జీడిమామిడి తోటలు సాగు అవుతున్నాయి. అయితే సరైన మార్కెట్, గిట్టుబాటు ధర లేకపోవడం, అగ్నిప్రమాదాలు వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో జీడిమామిడి సాగు ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, విశాఖపట్టణం జిల్లా ఏజెన్సీ మండలాలు, అలాగే శ్రీకాకుళం విజయనగరం తూర్పు గోదావరి ప్రకాశం జిల్లాల ప్రాంతాల్లో విస్తారంగా జీడిమామిడి తోటలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు, చిన్న రైతులే ఈ పంటను సాగు చేస్తున్నారు.జీడిమామిడి పంట సాధారణంగా ఎండాకాలంలో కోతకు వస్తుంది. అయితే ఇదే కాలంలో అడవులు, కొండ ప్రాంతాల్లో అగ్నిప్రమా దాల ముప్పు ఎక్కువగా ఉంటుంది. అనుకోకుండా మంటలు చెలరేగితే ఒక్కసారిగా ఎకరాల కొద్దీ తోటలు కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలోనే అగ్నికి ఆహుతి అయితే రైతు ఏడాది కష్టమే వృథా అవుతోంది.ఇంకా ఒక ప్రధాన సమస్య మార్కెట్. చాలాచోట్ల రైతులు జీడిమామిడి పంటను మధ్యవర్తులకు అమ్మాల్సిన పరిస్థితి ఉంది. దీంతో సరైన ధర అందకపోవడంతో రైతుల లాభాలు తగ్గిపోతున్నాయి.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జీడిమామిడి పంటపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం జీడిమామిడి గింజలను నేరుగా కొనుగోలు చేసే విధానం అమలు చేసి, కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. అలాగే గిరిజన సహకార సంస్థలు, ఐటిడీఏల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు మార్కెట్ సమస్య తగ్గుతుంది.అదే విధంగా ఎండాకాలంలో జరిగే అగ్నిప్రమాదాల వల్ల తోటలు నష్టపోతే ప్రత్యేక నష్టపరిహారం లేదా పంట బీమా కల్పించాలని రైతులు కోరుతున్నారు. తోటలు నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందితే వారు తిరిగి సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. జీడిమామిడి పంట గిరిజన రైతుల జీవనాధారంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం మార్కెటింగ్, గిట్టుబాటు ధర, నష్టపరిహారం వంటి అంశాల్లో చర్యలు తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా వేలాది రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు .జీడిమామిడి రైతుల కష్టానికి విలువ దక్కేలా ప్రభుత్వం ముందడుగు వేయాల్సిన సమయం ఇదే అని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు

**కోటవురట్ల , మార్చి 14 (మనసులో మాట) :** మండల కేంద్రమైన కోటవురట్లలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రామారావు తెలిపారు. శనివారం పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 16 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్, స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. రెండు కేంద్రాల్లో 451 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఫర్నిచర్



తగినంత లేకపోవడంతో సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కేజీబీవీ నుంచి బెంచ్ లను తీసుకువచ్చామన్నారు. ఇటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష కేంద్రాలు తాగునీటి సౌకర్యాన్ని కనిపిస్తున్నామన్నారు. వైద్యానికి సిబ్బందిని నియమిస్తున్నామన్నారు.

## అనకాపల్లిలో మహిళా పారిశ్రామిక పార్కుకు శంకుస్థాపన

**అనకాపల్లి రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. శనివారం అనకాపల్లి మండలం కోడూరు పరిధిలో ఏపీఐఐసి సెర్ప్ ఎం ఎస్ ఎం ఈ పార్క్ సమీపంలో మౌలిక సదుపాయాలు కల్పించుట కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటులో మహిళలనుప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించి, ఆర్థిక సాధికారత సాధించేందుకు చిన్న పరిశ్రమలఏర్పాటుకు దోహదపడే శిక్షణ, ఇతర సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఏఎల్ఏపీకి సుమారు 31.77 ఎకరాలలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించడంతో, ఎలిప్ మహిళా శక్తి భవన్ పరిపాలన భవనం, శిక్షణ కార్యాలయాన్ని నిర్మించే దుకు భూమి పూజ చేశారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మహిళా పారిశ్రా మిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చే ప్రాధాన్యతకు ఈ పారిశ్రామిక పార్కు ఒక నిదర్శనమని అన్నారు.




మహిళాపారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సబ్సిడీతో కూడిన రుణాలు మరియు అన్ని రంగాల్లో వారికి అవసరమైన తోడ్పాటును ఈ పార్కు ద్వారా అందించనున్నారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగామహిళా పారిశ్రామికవేత్తల కోసం భారీ సబ్సిడీని ముఖ్యమంత్రిప్రకటించారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం శుభపరిణామమని, మహిళలు అన్ని రంగాల్లోనూరాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా వేలాది మంది మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరూ సమిష్టిగా కృషి చేసి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్లా సురేంద్ర, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, ఎలీప్ సంస్థ ప్రెసిడెంట్ రమాదేవి, చదరం నాగేశ్వరరావు, కొణతాల రత్నకుమారి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పెట్టొద్దు!

- అడవిని కాల్చుకుంటే మనని మనం కాల్చుకున్నట్టే
- అడవులు కాలిపోతే జీవకోటికి అపార నష్టం
- అడవులను కాపాడుకోవడం మన బాధ్యత
- అడవులు పడిపోతే భావితరాలకు భవిష్యత్తు ఉండదు





**చింతపల్లి, , మార్చి 14 (మనసులో మాట) ప్రతినిధి :** ప్రకృతి మనకు ఇచ్చిన అమూల్యమైన సంపదలలో అడవులు అత్యంత ముఖ్యమైనవి. భూమిపై జీవజాలం కొనసాగడానికి అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. చెట్లు, మొక్కలు, జంతువులు, పక్షులు, కీటకాలు, నీటి వనరులు కలిసి ఒక సమగ్ర జీవవ్యవస్థను నిర్మిస్తాయి. అడవులు కేవలం చెట్ల సమాహారం మాత్రమే కాదు; అవి ప్రకృతికి ఊపిరితిత్తుల వంటివి. కానీ ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా అడవుల్లో అగ్నిప్రమాదాలు పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో సహజ కారణాల వల్ల మంటలు చెలరేగినా, ఎక్కువగా మనుషుల నిర్లక్ష్యం, స్వార్థం మరియు అవగాహన లోపం కారణంగా అడవులు కాలిపోతున్నాయి. అడవిని కాల్చడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. దీని ప్రభావం మనిషి జీవితం, వాతావరణం, వ్యవసాయం, నీటి వనరులు మీద పడుతుంది.

### అడవుల ప్రాముఖ్యత

అడవులు ప్రకృతి వ్యవస్థలో ముఖ్యమైన భాగం. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందువల్లే అడవులను భూమి ఊపిరితిత్తులుగా పరిగణిస్తారు. చెట్లు గాలి కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. అదేవిధంగా అడవులు వర్షపాతం ఏర్పడటంలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. అడవులు ఉన్న ప్రాంతాల్లో మేఘాలు ఎక్కువగా ఏర్పడి వర్షాలు పడతాయి. అడవులు మట్టిని కాపాడే సహజ రక్షణ కవచంలాంటివి. చెట్ల వేర్లు మట్టిని బలంగా పట్టుకుని ఉంచుతాయి. దీనివల్ల వర్షాల సమయంలో మట్టి కొట్టుకుపోవడం తగ్గుతుంది. అదేవిధంగా అడవులు నీటి వనరులను కూడా కాపాడుతాయి. అడవుల్లో ఉన్న వాగులు, నదులు, జలపాతాలు, చెరువులు భూమికి జీవనాధారంగా ఉంటాయి.

### అడవిని కాల్చడానికి కారణాలు

అడవుల్లో అగ్నిప్రమాదాలు అనేక కారణాల వల్ల సంభవిస్తాయి. కొన్ని సహజ కారణాల వల్ల కూడా మంటలు చెలరేగవచ్చు. ఉదాహరణకు తీవ్రమైన వేడి, మెరుపులు పడటం వంటి కారణాలు మంటలకు దారితీస్తాయి. కానీ ఎక్కువ సందర్భాల్లో మనుషుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొంతమంది వేట కోసం అడవిలో మంటలు పెడతారు. కొందరు కొత్త సాగు భూమి కోసం చెట్లను కాల్చేస్తారు. కొన్ని సందర్భాల్లో అడవిలో సిగరెట్ ముక్కలు, అగ్గిపెట్టెలు పడేయడం వల్ల కూడా మంటలు మొదలవుతాయి. వేసవి కాలంలో ఎండిన ఆకులు, పొడి గడ్డి ఎక్కువగా ఉండటంతో చిన్న మంట కూడా వేగంగా వ్యాపించి పెద్ద అగ్నిప్రమాదంగా మారుతుంది.

### అడవిని కాల్చడం వల్ల ప్రకృతికి కలిగే నష్టాలు

అడవి అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వేలాది చెట్లు నాశనం అవుతాయి. కొన్ని గంటల్లోనే వందల ఎకరాల అడవి పూర్తిగా కాలిపోతుంది. ఒక చెట్టు పెరగడానికి పది సంవత్సరాలు పడితే, ఒక అగ్నిప్రమాదం దాన్ని కొన్ని నిమిషాల్లోనే నాశనం చేస్తుంది. అడవుల్లో నివసించే అనేక జంతువులు, పక్షులు మంటల్లో కాలిపోతాయి. కొన్ని జంతువులు ప్రాణాలు కాపాడుకునేందుకు అడవి బయటకు వస్తాయి. దీంతో గ్రామాల్లోకి ప్రవేశించి మనుషులకు కూడా ప్రమాదం కలిగించే పరిస్థితులు ఏర్పడతాయి. కొన్ని అరుదైన జాతులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అడవుల్లో ఉండే అనేక ఔషధ మొక్కలు కూడా అగ్నిప్రమాదాల్లో నాశనం అవుతాయి. ప్రకృతి మనకు ఇచ్చిన ఔషధ సంపద కోల్పోతే భవిష్యత్తులో అనేక వ్యాధులకు మందులు కనుగొనడం కూడా కష్టమవుతుంది.

### వాతావరణ మార్పులపై ప్రభావం

అడవులు భూమి వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కానీ అడవులు కాలిపోతే భారీగా కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. దీని వల్ల గ్లోబల్ వార్మింగ్ పెరుగుతుంది. ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గిపోవడం, కరువు పరిస్థితులు ఏర్పడటం అడవి అగ్నిప్రమాదాల ప్రభావాలే. వాతావరణ మార్పులు తీవ్రంగా పెరిగితే భూమిపై జీవం కొనసాగడమే కష్టమవుతుంది.

### మట్టి మరియు నీటి వనరులపై ప్రభావం

అడవులు మట్టిని కాపాడే సహజ రక్షణ కవచంలాంటివి. చెట్లు లేకపోతే మట్టి బలహీనంగా మారుతుంది. వర్షాలు పడినప్పుడు మట్టి కొట్టుకుపోయి భూసార నష్టం జరుగుతుంది. దీని వల్ల వ్యవసాయం కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. రైతులకు పంటలు పండించడం కష్టమవుతుంది. అదేవిధంగా అడవులు లేకపోతే నీటి వనరులు కూడా తగ్గిపోతాయి. వాగులు, నదులు, చెరువులు ఎండిపోతాయి. భూగర్భ జలాలు కూడా తగ్గిపోతాయి.

### గిరిజనుల జీవితంపై ప్రభావం

అడవుల్లో నివసించే గిరిజనులకు అడవి జీవనాధారం. వారు పండ్లు, తేనె, ఔషధ మొక్కలు, ఇతర అటవీ ఉత్పత్తులను సేకరించి జీవనం సాగిస్తారు. అడవి కాలిపోతే వారి జీవన విధానం పూర్తిగా దెబ్బతింటుంది. వారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. ఆర్థికంగా కూడా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల అడవిని కాపాడడం అంటే గిరిజనుల జీవితాన్ని కాపాడినట్టే.

### అడవి అగ్నిప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు

అడవులను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత. అడవిలో సిగరెట్ ముక్కలు, అగ్గిపెట్టెలు పడేయకూడదు. చెత్తను కాల్చకూడదు. వేట కోసం లేదా ఇతర అవసరాల కోసం అడవిలో మంటలు పెట్టడం పూర్తిగా నిషేధించాలి. ప్రభుత్వం అడవి ప్రాంతాల్లో కఠినమైన చట్టాలను అమలు చేయాలి. అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. అడవి ప్రాంతాల్లో ఫైర్ లైన్లు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అడవుల విలువను తెలియజేయాలి. అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్లు, ఉపగ్రహాల ద్వారా అడవి అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించే చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచాలి. గ్రామస్థులు, అటవీ అధికారులు కలిసి పనిచేస్తే అడవులను సులభంగా కాపాడవచ్చు. అడవి ప్రకృతి మనకు ఇచ్చిన అమూల్యమైన వరం. అడవులు ఉంటేనే వర్షాలు ఉంటాయి. పర్యావరణం సమతుల్యంగా ఉంటుంది. జీవజాలం అభివృద్ధి చెందుతుంది. అడవిని కాల్చడం అంటే మన భవిష్యత్తును కాల్చినట్టే. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులను కాపాడాలి. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద విపత్తుకు కారణం అవుతుందని గుర్తుంచుకోవాలి. “అడవిని కాపాడితేనే భూమి కాపాడబడుతుంది ప్రకృతిని రక్షిద్దాం!.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** విజయనగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. విజయనగరం బాలాజీ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ భావన దంపతులు జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే పార్టీ రంగులను ప్రతిబింబించే విధంగా సిద్ధం చేసిన బెలూన్లను గాలిలోకి విడిచిపెట్టారు. అనంతరం కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ 2014లో ప్రజలకు మంచి చేయాలన్న ఆశయంతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలోంచి ఆవిర్భవించినదే జనసేన పార్టీ అని అన్నారు. అటువంటి మహోన్నత ఆశయాలు కలిగిన జనసేన పార్టీలోనూ, ప్రజలతోపాటు ప్రకృతిని కూడా ప్రేమించే గొప్ప మనసున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనూ పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఆశయం ఉన్న నాయకుడు అధికారంలోకి వస్తే బడుగు బలహీన వెనుకబడిన వర్గాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఎలా ఉంటుందో పవన్ కళ్యాణ్ ని చూస్తే అర్థమవుతుందని అన్నారు వన్యప్రాణి సంరక్షణ పర్యావరణ పరిరక్షణ లతోపాటు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా గ్రామసభలు నిర్వహించి రికార్డులు నెలకొల్పిన జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ల కాలంలో 10 కోట్ల రూపాయల వరకు సొంత సొమ్మును ప్రజాసంక్షేమం కోసం ఖర్చు చేయడం గొప్ప విషయం అన్నారు గతంతో పోలిస్తే విజయనగరం జిల్లాలో జనసేన పార్టీ బలం పుంజుకుందని ముఖ్యంగా విజయనగరం నియోజకవర్గంలో ఉద్యమి జనసేన సభ్యత్వాలు ఊపందుకున్నాయన్నారు. సాధక్ లు ఉత్సాహం, ఉత్తేజం, ఉల్లాసం ఉట్టిపడే విధంగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నారని గుర్తు చేశారు. పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచేస్తూ పార్టీలో నాయకత్వాన్ని పెంపొందిస్తూ పార్టీని ముందుకు నడిపిద్దామని పిలుపునిచ్చారు. డా.అవనాపు భావన మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం జనసేన పార్టీ లక్ష్యమని అన్నారు. మానవత్వం, మంచితనం పవన్ కళ్యాణ్ గారి ఆయుధాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ మా ధైర్యం, మా ఆయుధం, మా భవిష్యత్తు అని ఈ సందర్భంగా డాక్టర్ భావన స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా జనసేన నాయకులు అవనాపు విక్రమ్, భావన దంపతులు సమక్షంలో జొన్నవలస గ్రామానికి చెందిన కంది సన్యాసి నాయుడు, కంది శ్రీను, చుక్క శ్రీనివాసరావు తదితరులు వైసీపీ ని వీడి జనసేన పార్టీలో చేరారు. వీరిని డాక్టర్ భావన, విక్రమ్ దంపతులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, సాధక్ లు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గం కుమహోర్దశ

- ఈనెల 23 స్టీల్ ప్లాంటుకు శంఖుస్థాపన
- రూపుమారనున్న ఎస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలు
- స్టీల్ ప్లాంటుతోపాటు ఇతరపరిశ్రమలుఏర్పాటు
- ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం




**ఎన్.రాయవరం, మార్చి 14 (మనసులో మాట) :** దేశంలోనే అతి పెద్ద ప్రోజెక్ట్ పాయకరావుపేట నియోజకవర్గంలో ఏర్పాటుకానుండటంతో ఈప్రాంతం రూపురేఖలు మారనున్నయి. నక్కపల్లి మండలం లో అర్సెలర్ మిట్టల్ నిస్సాన్ స్టీల్ ప్యాక్టరీకి ఈనెల 23 న శంఖుస్థాపన జరగనుంది. ఈ భారీ ప్రోజెక్ట్ ఏర్పాటు తో ఎస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల దశతిరగనుంది. ఈపరిశ్రమతో పాటుమరిన్నిపరిశ్రమలు ఈప్రాంతానికి రానుండటంతో ఈప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. సుమారు 2,200 ఎకరాలలో ఏర్పాటుకానున్న ఈ పరిశ్రమ రూ. 1.5 లక్షలకోట్ల తో ఏర్పాటు కానుంది.ఈ స్టీల్ ప్లాంట్ రెండు దశలలోనిర్మాణకానుంది. మొదటిదశ 2029 నాటికి పూర్తిఅయ్యి 8.2 మిలియన్ టన్నుల ఉక్కు ఏడాదికి ఉత్పత్తి కానుంది. రెండ దశ నిర్మాణం 2034 నాటికిపూర్తిఅయితే ఏటా 10. 5మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తికానుంది. ఈప్యాక్టరీ ఏర్పాటుతో 32వేల మందికి ఉపాధి లభించేఅవకాశం ఉంటుంది. తొలిసారిగా ఈభారీ ఉక్కు కార్మాగారం రావటంతో ఈప్రాంతంలోని నిరుద్యోగులుకు ఉపాధి మెరుగుపడ్తుందని అంచనావేస్తున్నారు. మరోపదిఏళ్ళలో ఈప్రాంతంరూపురేఖలు మారిపోనుందని నిపుణులఅంచనా. ఇదిలాఉండగా గత ఆరుసంవత్సరాలుగా స్తబ్ధతగాఉండిపోయిన రియల్ వ్యాపారం ఇటీవల తిరిగి ఊపందుకుంది. గ్రామీణ ప్రాంతాలలోసైతం లేఅవుట్లు వేసివిక్రయస్తున్నారు. దీనిలోభాగంగాకొంతమంది రియల్ వ్యాపారులు ప్రభుత్వభూములు, చెరువులు, కాలువలు కబ్జాచేసేందుకు సిద్దమయ్యారు.ఉక్కు కార్మాగారంతోపాటు మరిన్నిఅనుబంధ పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటుకా నుండటంతో ఇప్పటివరుకు నగరాలుకు పరిమితమైన రియల్ వ్యాపారులు పాయకరావుపేట నియోజకవర్గంలోని మూడుమండలాలుపై దృష్టిసారించారు.






# రోడ్డు ప్రమాదంలో ముగ్గురుకి తీవ్ర గాయాలు





**ఎస్.రాయవరం , మార్చి 14 (మనసులో మాట) :** ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అనకాపల్లి నుండి బైక్ పై నక్కపల్లి మండలం ఉప్మాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళుతుండగా,ముందు యూటర్న్ తీసుకుంటున్న బస్సును వెనక నుండి బైక్ నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టాడు. దీనితో బైకునడపుతున్న యువకుడుతోపాటు మరో ఇద్దరుమహిళలు తీవ్రంగా గాయ పడ్డారు .

గాయపడిన వారిని చికిత్స కోసం 108 వాహనంలో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ఎస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# నూతన సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**పాయకరావుపేట , మార్చి 14 (మనసులో మాట) :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ రోడ్ల అభివృద్ధిలో భాగంగా పాయకరావుపేట పట్టణంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో రాజుగారి బీడు పాముల వారి వీధిలో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు కూటమి నాయకులు శనివారం భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు ఆచంట దొరబాబు, పాయకరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి బాబురావు,జనసేన పార్టీ మండల కార్యదర్శి శివలంక నాగమల్లి,బోండా వీర వెంకట సత్యనారాయణ,వార్డ్ మెంబర్ దేవు వినోద్, జనసేన పార్టీ వీర మహిళలు పెదిరెడ్డి పద్మ, గీసాల పద్మ,జన సైనికులు సాదు శ్రీను రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ ఎండలు..జర జాగ్రత్త

- వడగాలులపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ప్రజలకు కలెక్టర్ రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి



**విజయనగరం , మార్చి 14 (మనసులో మాట) :** రాబోయే ఎండాకాలంలో ఎండ తీవ్రత మరియు వడగాలుల ప్రభావం పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు. సాధారణంగా రెండు రోజులు 45 డిగ్రీల సెంటిగ్రెడ్ ఉష్ణోగ్రత కొనసాగితే లేదా సాధారణ ఉష్ణోగ్రత కంటే 6.4శ్వై అధికంగా ఉంటే హీట్‌వేవ్‌గా, 47డిగ్రీల సెంటిగ్రెడ్ పైగా ఉంటే తీవ్రమైన హీట్‌వేవ్‌గా పరిగణిస్తారని తెలిపారు. హీట్‌వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఎవేర్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ నిర్వహిస్తూ, ఆసుపత్రుల్లో హీట్ స్ట్రోక్ చికిత్స గదులు, ఓఆరఎస్, ఐవి ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు పలుచటి కాటన్ దుస్తులు ధరించడం, తలపై టోపీ లేదా రుమాలు ధరించడం, తరచుగా మంచినీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో ఎక్కువసేపు పని చేయకూడదని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడ ఉన్న చల్లటి ప్రదేశానికి తరలించి తడి గుడ్డతో శరీరాన్ని చల్లబరచాలని, అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతున్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎండ తీవ్రత సమయంలో చేయదగ్గవి పలుచటి తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలి. తలపై టోపీ ధరించాలి లేదా రుమాలు కట్టుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ నీరు వంటి ద్రవాలు తరచుగా తీసుకోవాలి. ఎక్కువ సార్లు మంచినీరు త్రాగాలి. ఇంటి నుండి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాసు నీరు త్రాగాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నిమ్మరసం, కొబ్బరినీరు లేదా చల్లని నీరు తీసుకోవాలి. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లని, నీడ ఉన్న ప్రదేశానికి తరలించి తడి గుడ్డతో శరీరాన్ని చల్లబరచాలి. పరిస్థితి మెరుగుపడకపోతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్స అందించాలి. ఎండ తీవ్రత సమయంలో చేయకూడనివి : వేడి గాలులు, సూర్యకిరణాలకు ఎక్కువసేపు గురి కాకూడదు. నలుపు రంగు లేదా మందపాటి దుస్తులు ధరించరాదు. తలపై టోపీ లేదా రుమాలు లేకుండా ఎండలో తిరగరాదు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్ర శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు. వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడవరాదు. ఎండలోనుండి వచ్చిన వెంటనే తీపి పదార్థాలు లేదా తేనె తీసుకోవడం నివారించాలి.

# ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో సిసి రోడ్ ఏర్పాటు

- భూమి పూజ చేస్తున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం



**మునగపాక , మార్చి 14 (మనసులో మాట) :** ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో మునగపాక స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డులో సీసీ రోడ్ ఏర్పాటు చేయడానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లన్నీ సీసీ రోడ్లుగా రూపాంతరం సిద్దుతున్నాయని, ఈ గ్రామంలో చూసిన నూతన రోడ్లు ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో కల సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత దాడి ముసిలి నాయుడు, బిజెపి నేత డాక్టర్ బిసూర్యనారాయణ, ఎం సత్య నారాయణ, ఆడారి గణేష్, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి అప్పలనాయుడు పలువురు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న సంఘ సభ్యులుకు అర్థిక సాయం



**ఎస్.రాయవరం , మార్చి 14 (మనసులో మాట) :** మండలంలోని అడ్డురోడ్డు జంక్షన్ లోని శ్రీ లక్ష్మీ గణపతి మోటార్ మెకానిక్ యూనియన్ సభ్యులైన ఎలక్ట్రీషియన్ శ్రీను, ఎలక్ట్రీషియన్ రాజులు అనారోగ్యంతో భాదపడతుండటంతో ఆసంఘంసభ్యులు శనివారం అర్థిక సహాయం అందచేసారు.గ్యాస్ వెల్డింగ్ చేస్తూ ఉండే వీరిద్దరికీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని మిగిలిన సభ్యులు అంతాకలిసితోటి మెకానికులుకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. దీనితో సుమారుగా 20,500 రూపాయలును అనారోగ్య భాదితులుకు అందచేసారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పులి సత్తిబాబు,ఎం శివరాజు డి శ్రీనివాసరావు, వెంకట్రావు, బుజ్జి, సతీష్,నాని, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోణం గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులే వర్కర్లు



**చీడికాడ , మార్చి 14 (మనసులో మాట) :** మండలంలో కోణం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులే వర్కర్లుగా మారారు వివరాలు లోకి వెళ్తే కోణం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో హాస్టల్లో ముగ్గురు వర్కర్లు పనిచేస్తున్నారు అందులో ఒక మహిళ సెలవుపై వెళ్లింది దీంతో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు, వార్డెన్ విద్యార్థుల చేత భోజనాలు వడ్డిస్తున్నారు ఇదేమిటనేవి విలేకరుల ప్రశ్నిస్తే మహిళా వర్కరు సెలవు పై వెళ్లడంతో విద్యార్థులు చేత వడ్డిస్తున్నామని సమాధానం చెప్పారు చదువుకోవడానికి విద్యార్థులు వస్తే వారి చేత భోజనాలు వడ్డించడమేమిటిని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు

# నర్సీపట్నం జాతీయ లోక్ అదాలత్ లో 769 కేసులు పరిష్కారం



**నర్సీపట్నం రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** శనివారం జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో నర్సీపట్నం కోర్టు సముదాయ ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న 769 కేసులు పరిష్కరించారు. ఎక్కువ స్థాయిలో కేసుల పరిష్కారానికి నర్సీపట్నం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి షియాజ్ ఖాన్ విశేష కృషి చేశారు. పోలీసు, అటవీ, ఎక్సైజ్ అధికారులతోనూ, న్యాయవాదులతోను సమావేశాలు ఏర్పాటు చేసి సాధ్యమైనంత ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేశారు. ఇరు వర్గాల కక్షిదారులను సంప్రదించి కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులను ప్రోత్సహించారు. సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పి షియాజ్ ఖాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, ఎలమంచిలి ఇన్చార్జి న్యాయమూర్తి జి స్పందన రెండు బెంచ్ లు ఏర్పాటుచేసి కేసులు పరిష్కరించారు. ఆశించినట్లుగానే శనివారం జరిగిన లోక్ అదాలత్ లో ఎక్కువ స్థాయిలో కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్ అధికారులు, పెద్ద సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.



## పెదపూడి నూకాంబిక అమ్మవారి ఆలయ వార్షిక ఉత్సవ కమిటీ ఏర్పాటు



**బుచ్చియ్యపేట , మార్చి 14 (మనసులో మాట) :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన పెదపూడి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ వార్షిక ఉత్సవానికి ఈనెల 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరుపుకొనుటకు గాను జిల్లా దేవాదాయ శాఖ అధికారిని ఎన్. సుజాత అనుమతినిచ్చారు. ఈ మేరకు 11 మంది సభ్యులతో కూడిన ఆలయ వార్షిక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా దేవాలయ శాఖ అధికారిని సుజాత జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు దేవాదాయ చట్టాలను అనుకరించి వార్షికోత్సవాలు విజయవంతంగా జరుపుకొనుటకు అనుమతులు ఇచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు గోకివాడ సత్తిబాబు(మహేశ్) స్థానిక ఎస్ ఐ భాస్కరరావు కు దేవదాయ శాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వు కాపీని అందజేసి వార్షిక ఉత్సవాలకు తగిన బందోబస్తు కల్పించాలని కోరారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**దేవరాపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి వివి ఈశ్వరరావు శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 500 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు కు హాజరవుతారని ఆయన తెలిపారు మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాల 2 ప్రైవేట్ పాఠశాల కు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తారని ఆయన తెలిపారు ఈ ఏడాది అదనంగా జీనబాడు పినకోట ఆశ్రమ పాఠశాల చెందిన విద్యార్థులు మండల కేంద్రంలోని దేవరాపల్లి పరీక్ష కేంద్రాలకు పరీక్షలు రాసేందుకు హాజరవుతారని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు ఈనెల 16 నుంచి ఏప్రిల్ 1 తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు కొనసాగుతుందని తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా 119 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం



**విజయనగరం ,మార్చి 14 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా వ్యాప్తంగా 22,926 మంది రెగ్యులర్ విద్యార్థులు, 526 మంది ప్రైవేట్ విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు తెలిపారు. నేడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....జిల్లా వ్యాప్తంగా 119 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసామన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు నిర్ణీత సమయానికి గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రయాణ సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పరీక్ష రాసేందుకు 30 నిమిషాలు వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. హాల్ టికెట్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా పరీక్షా కేంద్రాలను గుర్తించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు.

## విగ్రహ నిర్మాణానికి కొల్లి సురేష్ విరాళం



**దేవరాపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** మండల కేంద్రం స్థానికమాట నాలుగు రోడ్లు కూడలి లో నూతనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో శర వేగంగా పనులు జరుగుతున్నాయి దేవరాపల్లి కి చెందిన కొల్లి సురేష్ జ్యోతి దంపతులు 20 వేల రూపాయలు విరాళం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకు శనివారం అందజేశారు అతి త్వరలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు విరాళాలు అందజేయాలని భాస్కర్ రావు ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు మాడుగుల మార్కెట్ కమిటీ బోర్డు డైరెక్టర్ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు బంధం అప్పలరాజు పంచాయతీ పాలకవర్గ సభ్యులు దీవి శంకర్రావు కొల్లి ఈశ్వరరావు గుల్లిపల్లి మురళీకృష్ణ కంచి మాల అప్పారావు గవిరెడ్డి సింహ బండారు అప్పలనాయుడు కుమిరెడ్డి పోతురాజు సింహాచలం నాయుడు అనిమిరెడ్డి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 8 సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు



**రావికమతం , మార్చి 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లాలో సమస్యాత్మక పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో జరుగుతున్న పరీక్షలను కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించే ఏర్పాట్లు చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నాతవరం, రావికమతం, ఎన్ రాయవరం, రావులమ్మ పాలెం,పాల్తేరు గవర్నమెంట్ హైస్కూల్ చీడికాడ, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ తెనుగుపూడి గొలుగొండ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని డిఇఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## అల్లూరి జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్యకు నూతన కమిటీ అధ్యక్షుడిగా వి.ఎన్.వి. సత్యనారాయణ ఎన్నిక!



**హుకుంపేట , మార్చి 14 (మనసులో మాట) :** అల్లూరి సీతా రామ రాజు జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్యకు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో హుకుంపేట పంచాయతీ అభివృద్ధి అధికారి వి.ఎన్.వి. సత్యనారాయణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సింహాచలం, ఉపాధ్యక్షులుగా మాకిరెడ్డి బాబురావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జ్యోతి, జనరల్ సెక్రటరీగా చిన్నం నాయుడు, జాయింట్ సెక్రటరీగా యోగి, ట్రెజరర్‌గా సత్యరంజన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లాలోని 11 మండలాల నుంచి ఒక్కొక్క పంచాయతీ అభివృద్ధి అధికారి సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షకులు మహేష్, చిన్ని నిర్వహించినట్లు తెలిపారు

## మునగపాక ఎస్సీ కాలనీలో రామాలయ వార్షికోత్సవం

- గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు పర్యవేక్షణలో

**మునగపాక , మార్చి 14 (మనసులో మాట) :** మునగపాకలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న రామాలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 15వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ దిమ్ముల అప్పారావు తెలిపారు. కార్యక్రమ వివరాలు ఆయన తెలియజేశారు.

ఉదయం రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన (అన్నదానం) ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీతారాములను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

# అరణ్యమే వేదిక..గిరిజనమే అతిథులు



**ఐదు తరువాయి** చూసేందుకు వచ్చిన స్కూలు పిల్లలను దగ్గరికి తీసుకొని, వారితో ఫొటోలు దిగారు. స్కూలు బ్యాగులను అందించారు. ఓనూరు గ్రామంలో స్థానికులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడే అంగన్వాడీ కేంద్రాన్ని, పాఠశాలను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. విద్యార్థుల మధ్యలో కూర్చొని పాఠశాల సౌకర్యాల గురించి వాకబు చేశారు. పిల్లలు తయారు చేసిన సైన్సు ప్రాజెక్టులను, పరిశీలించి, బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. స్కూలు పిల్లలకు కిట్లు పంపిణీ చేశారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా వేసిన పనులను స్వయంగా పరిశీలించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి నడుచుకుంటూ నందిగరువులో గిరిజనులతో మాట–మంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరి గంగులయ్య గారు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాసరావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలు నాయక్, ఐ.టి.డి.ఎ. పీవో వెంకటేశ్వరరావు తదితరులు వెళ్ళారు.




## గ్రామాల అభివృద్ధికి కృషి



**దేవరాపల్లి , మార్చి 14 (మనసులో మాట) :** దేవరాపల్లి పంచాయతీ శివారు ముత్యాలమ్మ పాలెం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి ముత్యాలమ్మ తల్లి ఆలయం వరకు రూ.16.5 లక్షలం ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న 400 మీటర్ల సీసీ రోడ్డు పనులను శనివారం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, వార్డ్ మెంబర్లు దీవి శంకర్రావు,కొల్లి ఈశ్వరరావు, ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం ఛైర్మన్ గుల్లిపల్లి మురళీకృష్ణ, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జున్‌రావు, గవిరెడ్డి సింహ తదితరులు పాల్గొ న్నారు. దేవరాపల్లి పంచాయతీ శివారు ముత్యాలమ్మపాలెం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి ముత్యాలమ్మ తల్లి ఆలయం వరకు రూ.16.5 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న 400 మీటర్ల సీసీ రోడ్డు పనులను శనివారం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, వార్డ్ మెంబర్లు దీవి శంకర్రావు,కొల్లి ఈశ్వరరావు, ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం ఛైర్మన్ గుల్లిపల్లి మురళీకృష్ణ, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జున్‌రావు, గవిరెడ్డి సింహ తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయకూడదు : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- పైపులైన్ కనెక్షన్లుపై ఎమినిటి సెక్రటరీస్, మున్సిపల్ అధికారులతో సమీక్ష



**శ్రీకాకుళం , మార్చి 14 (మనసులో మాట) :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నగరంలో జరుగుతున్న డ్రైనేజీ పనులు మరియు మంచినీటి పైపులైన్లు పనులపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ అధికారులు, శానిటరీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వార్డుల్లో ఎంతవరకు పనులు జరిగాయని రిపోర్టు రూపంగా చూపించాలని సంబంధిత ఎమినిటి సెక్రటరీలను ప్రశ్నించారు. వారి సమాధానాలతో సంతృప్తి చెందని కలెక్టర్ సంబంధిత అధికారుల ఉద్దేశించి ప్రజారోగ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాల్సిన వారు ఎందుకు విఫలమవుతున్నారనీ, ఎవరు చేయాల్సిన పనులు వారు సకాలంలో పూర్తి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని గుర్తుచేస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా వ్యవస్థలో లోపాలు, పైపులైన్ల కనెక్షన్లు,పారిశుధ్య నిర్వహణలో వైఫల్యాలు కనిపిస్తున్నాయని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడం వల్లే డయేరియా వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ప్రజల సౌకర్యాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, పైపులైన్ల పనులు సకాలంలో పూర్తి చేయాలని, లీకేజీలు, మురుగునీటి కాలువల పూడికతీత పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎం.హెచ్.ఓ డా. సుధీర్, అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్, డి.ఇ.ఇ. రవిశర్మ, ఎ. ఈలు, సత్యనారాయణ, సందీప్, రాజేష్, ఎ.ఒ. మంగమ్మ, ఎమినిటి సెక్రటరీస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మన్యవాసులంటే ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా..?

- అసంపూర్తిగా అంగన్వాడీ భవనం.. పట్టని అధికారులు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిపి సాయిబాబా

**డుంబ్రిగుడ , మార్చి 14 (మనసులో మాట) :** మండలం అరుకు పంచాయతీ కొండ వీది గ్రామంలో సుమారు ఐదు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడి భవనాన్ని తక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిపి చట్టారి సాయిబాబా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కొండవిదిలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చిన్నారుల అభివృద్ధి, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారం కోసం అత్యంత కీలకమైన అంగన్వాడీ కేంద్రం ఇలా సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటం చాలా దురదృష్టకరం అని అన్నారు. కొండ వీది గ్రామంలో సుమారు వందమంది చిన్నారులు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడి సేవలపై ఆధారపడిన సరైన భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన అంగన్వాడి భవనం ఇప్పటివరకు పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం అంగన్వాడి కార్యకలాపాలు తాత్కాలిక షెడ్లు లేదా అసౌకర్య ప్రదేశాల్లో నిర్వహించాల్సి వస్తుండటంతో చిన్నారులు ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం అన్న తేడా లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకహారంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి గురించి పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తూ ఉండగా, ఒక చిన్న అంగన్వాడి భవనం కూడా ఐదు సంవత్సరాలుగా పూర్తి చేయలేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గిరిజన పిల్లలు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం నిర్మించాల్సిన అంగన్వాడి భవనాన్ని ఇంతకాలం నిర్లక్ష్యం చేయడం గిరిజనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అంటే ప్రభుత్వానికి గిరిజనులంటే ఇంత చిన్న చూపా అని ఆయన మండి పడ్డారు.హొ జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొండ వీది గ్రామంలోని అంగన్వాడి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి, సాలపు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి పథకాన్ని నీరుకారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- కొత్త చట్టంతో కూలీలుకు తప్పని తిప్పలు : వైఎస్ షర్మిల



**ఎన్. రాయవరం / నక్కవల్లి , మార్చి 14 (మనసులో మాట) :** నూతన చట్టంతో కేంద్ర ప్రభుత్వము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుకార్చాలని చూనస్తుందని,రాష్ట్రంలోని టిడిపి,జనసేన, వైసిపి పార్టీలు దీనిని ప్రశ్నించడం లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వెదుర్ల పాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయఉపాధి హామీచట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా ఉపాధి హామీ పథకం కూలీలతో సమావేశం అయ్యారు .ఈ సందర్భంగా రచ్చబండ నిర్వహించి కూలీల సమస్యలను అడిగితెలుసుకున్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గించి పేద ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చదని గుర్తు చేశారు. ఆ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము రద్దు చేయడం వల్ల కూలీలతో పాటు ప్రభుత్వానికి చాలా నష్టమని ఉపాధి హామీ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 10శాతంనిధులు చెల్లిస్తే,90 శాతం కలిపి కేంద్రం నిధులు ఇచ్చేదని అటువంటి చట్టాన్ని రద్దుచేసి విబి జీ రామ్ జి అనే పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు . ప్రధానమంత్రి మోడీ తీసుకొచ్చిన చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు చెల్లిస్తే మిగతా 60 శాతం కలిపి కేంద్రం ఇస్తుందని అన్నారు. కొత్త చట్టంతోరాష్ట్రానికి 5000 కోట్ల రూపాయలు భారం పడుతుందని ఇప్పటికే వైయస్ జగన్ ,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటూ 12 లక్షల కోట్లు అప్పుల్లో రాష్ట్రాన్ని నెట్టారని దీనివల్ల జరిగే పరిణామాలను గుర్తించకుండా రాష్ట్రంలో ఉన్న ఈ మూడు పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. గడిచిన ఏడాది కాలంగా రాష్ట్రంలోని సుమారు 18 లక్షల జాబ్ కార్డులను తొలగించారని,100 రోజులను 125 రోజులు పని దినాలు కలిపిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు .ఈ కొత్త చట్టం ద్వారా మన గ్రామంలో మన పనులు గుర్తుంచుకునేందుకు అవకాశం లేదని గ్రామ స్వరాజ్యం లేకుండా చేయడమే మోడీ చేస్తున్నారని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ పోరాటానికి కూలీలతో పాటు ప్రజలు మేధావులు మద్దతు పలకాలని అభ్యర్థించారు. ప్రస్తుతం పనులు జరిగే సమయంలో తమకు ఎటువంటి సదుపాయాలు కల్పించట్లేదని కూలీలు వాపోయారు. రాష్ట్రప్రభుత్వకల్పించిన ఉచిత బస్సువలన తమకుఫలితంలేదని గ్రామస్తులు చేయుటంతోవెంటనే అర్టీసీ అధికారులుతోమాట్లాడి సమస్యపరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి జెడి శీలం, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ కె. ప్రభాకర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొడ్డ శ్రీనివాసరావు ,మాజీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గుమ్మెళ్ల గోవిందరావు, పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ కన్వీనర్ మారుతి నారాయణ చక్రవర్తి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడేటి శంకర్ ,ఎన్ఎస్ వి సత్యనారాయణ ,ఉమ్మిడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు : జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు , మార్చి 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేసామని జిల్లా విద్యాశాఖ అధికారి కె రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 11988 మంది కాగా మొత్తం పాఠశాలలు 264 పరీక్ష కేంద్రాలు పాడేరు డివిజన్లో 44 పోలవరం జిల్లాలో 28 మొత్తం 72 పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్ష కేంద్రాలకు డివోలు 72 సీఎస్ లు 72 మంది ఇన్విజిలేటర్లు 653 మంది ఫ్లైయింగ్ స్క్వార్లు 8 మంది 72 సెంటర్లకు 72 మంది స్పెషల్ ఆఫీసర్లు 8 సమస్య ఆత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రాలు 15 కాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పది పరీక్ష కేంద్రాలు పోలవరం జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలలో ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం విద్యార్థులు 1417 మంది ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్ష రాయనున్నారని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా పటిష్టమైన భద్రత నడుమ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ సదుపాయనికి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామని త్రాగునీరు మరుగుదొడ్లు పరీక్ష కేంద్రాలలో అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**బుచ్చియ్యపేట , మార్చి 14 (మనసులో మాట) :** ప్రశిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కార్యకర్తలను కోరారు. మండలంలోని పి భీమవరం గ్రామంలో శనివారం జరిగిన చోడవరం నియోజకవర్గం పరిదిలోని నాలుగు మండలాల బిజేపి అధ్యక్ష కార్యదర్శులు, ఇతర పదాతిదళాల నాయకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లాలోని అన్నీ మండలాల్లో కార్యకర్తలకు ప్రశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గం నాలుగు మనడాల నుండి హాజరైన బిజేపి మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు, ఇతర పదాతిదళాల సభ్యులకు మండలాల్లో ప్రశిక్షణ కార్యక్రమం ఏ విధంగా జరపాలే అనే విషయాలపై పరమేశ్వరరావు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఈర్ల శ్రీరామ్ మూర్తి అధ్యక్షన జరిగిన ఈ కారక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాబాజీ, చోడవరం, బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల బిజేపి అధ్యక్ష కార్యదర్శులు, ఇతర పదాతిదళాల నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావును ఈర్లే శ్రీరామమూర్తి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు విడుదల చేయాలి

- సుజల స్రవంతి బాధిత రైతులు విన్నపం



**అనకాపల్లి రూరల్ , మార్చి 14 (మనసులో మాట) :** 2013 చట్టం ప్రకారం సుజల స్రవంతి పథకంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బాధ్యత రైతులు కోరారు. అనకాపల్లి మండలం తుమ్మపాల రెవెన్యూ పరిధిలోగల తుమ్మపాల, సత్యనారాయణపురం,మూలపేట రైతులు వినతి పత్రము సమర్పించారు. ఆర్ఏ ఆర్ఎస్ కేంద్రం ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో అనకాపల్లి 22వ విడత పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ విడుదల జిల్లా కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర సుజాత స్రవంతి నిర్వాసితులు 2013 చట్ట ప్రకారం వెంటనే నష్టపరిహారం ఒకటికి నాలుగు రెట్లు చెల్లించాలని, పోలవరం ప్రాజెక్టులో కలపాలని వారు కోరారు. నేటి వరకు ఎటువంటి చెల్లింపులు చేయలేదని వెంటనే నిధులు మంజూరు చేసి చెల్లింపులు చేపట్టాలని రైతు సంఘం నాయకులు పిఎం కిసాన్ జిల్లా కన్వీనర్ పీలా మురళి, శిరసుపల్లి వెంకట్రావు, ఊట శ్రీనివాసరావు, పీలా గంగా నాగేశ్వరరావు, పీలా మధు, పీలా ఉమామహేశ్వరరావు, శిరసపల్లి రామకృష్ణ, చిన్ని శ్రీనివాస్, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |





జనసేన రాజమహేంద్రవరం కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో..

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీ రాజమండ్రి కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నగరమంతా జనసేన జెండాలు రెపరెపలాడుతుండగా వందలాది మంది యువతతో కూడిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం విశేషం. నగర వీధులన్నీ జనసైనికుల నినాదాలతో మారుమోగుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి. శనివారం ఉదయం కంబాల చెరువు సెంటర్‌లోని మదర్ థెరెస్సా పార్క్ వద్ద ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీ దేవి చౌక్, ఆజాద్ చౌక్, టీటీడీ కల్యాణ మండపం, బైబిల్ ప్లేస్, ఏవీ అప్పారావు రోడ్డు, జేఎన్ రోడ్డు మీదుగా దానవాయిపేట వరకు కొనసాగింది. వందలాది బైకులు, జనసేన జెండాలతో యువత ఉత్సాహంగా పాల్గొనడంతో నగర ప్రజల్లో విశేష ఆకర్షణ కలిగింది.

అనంతరం దానవాయిపేటలోని రాజు న్యూరో హాస్పిటల్ సమీపంలో వై శ్రీనివాస్ తన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో జనసేన పార్టీ జెండాను వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీర మహిళలు, నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. జనసేన పార్టీ కోసం కృషి చేస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసైనికుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించి వారి సేవలను స్మరించుకున్నారు. అదే విధంగా నగర పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేసి వారికి కృతజ్ఞతాభివందనలు తెలిపారు. క్రియాశీలకంగా పనిచేస్తున్న జనసాధకులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వై శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడారు. ప్రజల కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ ఎన్నో అవమానాలు, విమర్శలు, ఆటంకాలు ఎదుర్కొన్నప్పటికీ తన ధ్యేయాన్ని విడిచిపెట్టకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రయాణం కొనసాగుతోందన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో కనీస సదుపాయాల అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. గ్రామాలకు రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు అందించేందుకు ఆయన చూపుతున్న నిబద్ధత నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనమన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజల ఆత్మగౌరవం, పారదర్శకత, సేవ అనే విలువలపై నిర్మితమై ఉన్నాయని, అదే ఆత్మతో జనసైనికులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

పార్టీ ఆవిర్భావం నుండి రాజమహేంద్రవరం నగరంలో తనతోపాటు కలిసి పయనిస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులు, జనసైనికులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పార్టీ కోసం కష్టపడి పనిచేసి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసైనికుల కుటుంబాలకు జనసేన పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నూతన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, ఎండోమెంట్ డైరెక్టర్లు, జన సైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులు, జనసేన అభిమానులు పాల్గొన్నారు.



## రాజీ కాదగిన కేసులు రాజీ చేసుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుంది

# ఇరువురు చిరునవ్వుతో ఇంటికి వెళ్ళతారు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శ్రీదేవి ...**

**ఏలూరు, మార్చి 14(మనసులో మాట)..** జాతీయ న్యాయ సేవాదికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ కాదగిన కేసులను రాజీ చేసుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆదావుతుందని అన్నారు. కేసులు పరిష్కారంలో ఏర్పడిన జాప్యాన్ని నివారించడం కోసం జాతీయ లోక్ అదాలత్ సులువైన ఉత్తమమైన మార్గమని, దీన్ని ఉపయోగించుకుని కేసులు నుండి విముక్తి పొందాలని సూచించారు. ఈ రోజు సాయంత్రం 7:00 వరకు జరిగిన జాతీయలోక్ నందు 8,815 కేసులు రాజీ చేయబడినట్లు, అందులో 111 ప్రీ లిటిగేషన్ కేసులను, 147 మోటారు వాహన ప్రమాద భీమా కేసులను, 166 సివిల్ కేసులను, 94 చెక్ బౌన్స్ కేసులు, 36 కుటుంబ వివాదాలు కేసులు, 8261 కేసులు క్రిమినల్ మరియు ఇతర కేసులను రాజీ చేయడం జరిగిందని తెలిపారు.వాహన ప్రమాద భీమా కేసులలో రూ 6 కోట్లు పైబడి పరిహారముగా చెల్లించడం జరిగిందని తెలియజేశారు.



చక్కగా పరీక్షలు రాసి

# విజయం సాధించాలి

- ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు చర్యలు
- జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి సమయానికి పరీక్షలకు హాజరై చక్కగా పరీక్షలు రాసి విజయం సాధించాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆకాంక్షించారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వ్రాత పరీక్షల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్, సోలార్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా డీహెచ్ఎండీ, హెచ్హెచ్ఎండీ లతో తనిఖీలు నిర్వహిస్తూ పరీక్షలు పూర్తయ్యే వరకు విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును, కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా పోలీసు శాఖ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమాలను ఎస్పీ వివరించారు. అభ్యర్థులకు నిర్దేశించిన సమయం (ఉదయం 8.30) లోపు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు. అభ్యర్థుల సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించబడవని తెలిపారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయరాదని ఎస్పీ డీ నరసింహ కిషోర్ హెచ్చరించారు.

# పిఠాపురంలో ఘనంగా జనసేన ఆవిర్భావ వేడుకలు

**- ఉప్పాడ బస్టాండ్ లో భారీ కేక్ కటింగ్ - ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**



**పిఠాపురం( మనసులో మాట) మార్చి 14:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఉప్పాడ బస్టాండ్ లో భారీ వేదికను నిర్మించి వేడుకలను జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా జనసైనికులు, నాయకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పట్టణం జనసేన జెండాలతో రెపరెపలాడింది.

ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్ పిఠాపురానికి శాశ్వత ఎమ్మెల్యేగా ఉంటారు. ఇక్కడి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు" అని పేర్కొన్నారు.

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "పిఠాపురంలో ఇప్పటికే 60,000 మందితో జనసేన ఒక పెద్ద కుటుంబంగా మారింది. త్వరలోనే లక్ష సభ్యత్వాల మార్కును చేరుకుంటాం. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర స్థాయి నేత మాత్రమే కాదు, దేశ స్థాయి నాయకుడిగా ఎదిగారు" అని కొనియాడారు.

స్థానిక ఉప్పాడ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై జనసేన నేతలు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పిఠాపురం నుండి గొల్లప్రోలు వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్రోలులో భారీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి జనసేన నాయకులు తమ సేవా నిరతిని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదురి కిషోర్, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వహించాలి

- నిడదవోలు పీహెచ్‌సీ సందర్శన -జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- రోగులతో ముఖాముఖి, ఆసుపత్రి సౌకర్యాలు, మందుల నిల్వలపై ఆరా
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్యులు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపు



**నిడదవోలు / రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవతావాదంతో కూడిన పవిత్రమైన సేవ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మంత్రి దుర్గేష్ అక్కడ నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొని వైద్యులు, సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగిన మంత్రి దుర్గేష్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై రోగుల నుండి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, మందుల నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు. వైద్యులు విధి నిర్వహణలో మానవతా దృక్పథాన్ని చాటుకోవాలని, రోగులకు భరోసా కల్పిస్తూ చికిత్స అందించాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో పీహెచ్‌సీ వైద్యుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. పీహెచ్‌సీల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరపున పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని, 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' నిర్మాణంలో ప్రతి వైద్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. చివరగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ధైర్యం చెప్పిన మంత్రి దుర్గేష్ మెరుగైన వైద్యం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మైనారిటీల అభివృద్ధి

## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- జాంపేటలో ఇఫ్తార్ విందుకు హాజరు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** ముస్లిం మైనారిటీల అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక జాంపేటలోని తాజ్ హోటల్ వద్ద భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలు, అలాగే పార్టీ కేడర్‌కు శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరిగిన ముస్లింల మతపరమైన ప్రార్థనల్లో పాల్గొని అల్ సమి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా తదితర ముస్లిం మైనారిటీ పెద్దలతో కలసి ఇఫ్తార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అన్ని మతాలను ఏకం చేసేదే ఈ పవిత్రమైన ఇఫ్తార్ విందు అన్నారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసం, ప్రార్థనలు మనల్ని ఆత్మ విశ్వాసం, కరుణ, సోదరత్వం వైపు నడిపిస్తాయన్నారు. రంజాన్ మనకు బోధించే సత్యం ఏమిటంటే... మనం అందరూ ఒకే దేవుని సృష్టులం, భగవంతుని మార్గంలో ఐక్యంగా నడవాలని సూచిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈ సోదరత్వాన్ని పెంచుతోందని, మతం, కులం, మతపరమైన విభేదాలను మరచి, పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధికి కృషి చేస్తుస్తోందన్నారు. ఈ రంజాన్ రాష్ట్రంలో శాంతి, సమృద్ధి, ఐక్యతను తీసుకువస్తుందని నమ్ముతున్నామన్నారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలంతా ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అలాగే 2014 – 2019 మధ్యలో నగరంలోని మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి వివిధ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ జీవోల తీసుకురాగా అటు తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు వాటిని విస్మరించారన్నారు. నగరంలోని మసీదులు, షాధి ఖానాలకు, ముస్లిం బరియల్కు ఇప్పటికే కమిటీలు నియమించినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలిసి ముందుకు నడుస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## పది పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపట్నుంచి ఏప్రిల్ 1 వరకూ..
- ఉదయం 9.30 నుండి 12.45 గంటల వరకూ
- డీఈఓ కంది వాసుదేవరావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** రేపట్నుంచి (సోమవారం) నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 138 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు, సదరు పరీక్షలకు బాలురు 12,568 బాలికలు 11,998 మొత్తం 24,566 విద్యార్థులు హాజరు అవుతున్నారన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు అంటే 3 గంటల 15 నిమిషాలు పరీక్షా సమయం అన్నారు. అభ్యర్థులు ఉదయం 8.45 నుండి 9.30 లోపు మాత్రమే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, 9:30 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష హాలులోకి అనుమతించబడరని తెలిపారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయుటకు గాను 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని, ఒకొక్క స్క్వాడ్ కు విద్యాశాఖాధికారి, ఒక రెవెన్యూ అధికారి, ఒక పోలీసు అధికారి ఉంటారన్నారు. అలాగే 18 సిట్టింగ్ స్క్వాడ్ లను కూడా ఏర్పాటు చేశారన్నారు. ప్రశ్నా పత్రాలను జిల్లాలో 22 పోలీసు స్టేషన్లలో భద్రపరచడమైనదని, ప్రతి రోజు పోలీసు స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్ల ద్వారా పంపేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 138 పరీక్షా కేంద్రాలకు 1600 మందిని ఇన్విజిలేటర్స్ గా నియమించడం జరిగిందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా హాల్ టికెట్స్ ను అభ్యర్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షా కేంద్రానికి మొబైల్ ఫోన్, లేప్ టాప్స్, టాబ్స్, కెమెరాలు, స్మార్ట్ వాచ్ మొదలగునవి అనుమతించబడవని తెలిపారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ వారి పాఠశాలలకు సంబంధించిన హాల్ టికెట్ లను డౌన్ లోడ్ చేసి సంబంధిత విద్యార్థులకు అందజేసి పరీక్షకు హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకొనవలసిందిగా ఆదేశించినట్టు తెలిపారు. అన్నీ పరీక్ష కేంద్రాలలో ఫర్నీచర్, త్రాగునీరు, మెడికల్ వసతులు మొదలైన అన్ని సౌకర్యాలు కల్పించినట్టు డీఈఓ తెలిపారు.

## తూర్పు గోదావరి జిల్లాలో
# ఎల్పీజీ సరఫరా సజావుగా కొనసాగుతోంది

- వినియోగదారులు ఆందోళన చెందవద్దు
- జిల్లాలో రోజుకు 12 వేలకుపైగా గ్యాస్ సిలిండర్ల సరఫరా
- అవసరానికి మించి బుకింగ్లు చేయవద్దు
- సాధారణ కంటే 90 శాతం పెరిగిన గ్యాస్ బుకింగ్లు
- ఎఫ్ఐఎఫ్ఓ విధానంలో సిలిండర్ల డెలివరీ కొనసాగుతోంది
- గోకవరం, విశాఖపట్నం, విజయవాడ బాట్లింగ్ ప్లాంట్ల నుంచి సజావుగా ఎల్పీజీ సరఫరా
- వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూమ్- హెల్ప్ లైన్ 80746 61259
- తప్పుడు సమాచారంతో అధిక బుకింగ్లు చేయవద్దు
- అవసరమైతే మాత్రమే గ్యాస్ బుక్ చేయాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** వాట్సాప్, మిస్డ్ కాల్ ద్వారా కూడా గ్యాస్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ సరఫరా చేయడం జరుగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లాలో గృహ అవసరాల వినియోగం, అత్యవసర సేవల కోసం ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ పంపిణీదారులతో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు సుమారు 12 వేల నుండి 12,500 వరకు ఎల్పీజీ సిలిండర్లు 52 మంది గ్యాస్ పంపిణీదారుల ద్వారా వినియోగదారులకు సరఫరా అవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గ్యాస్ పంపిణీదారుల వద్ద సుమారు 17,360 సిలిండర్లు నిల్వగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సాధారణంగా రోజుకు 11 వేల నుండి 11,500 వరకు గ్యాస్ రీఫిల్ బుకింగ్లు ఉండేవని, అయితే ఇటీవల రోజుకు సగటున 22 వేల నుండి 22,500 వరకు బుకింగ్లు నమోదవుతున్నాయని వెల్లడించారు. అంటే సాధారణ బుకింగ్ లతో పోలిస్తే దాదాపు 90 శాతం పెరుగుదల కనిపిస్తోందని తెలిపారు. అయితే సిలిండర్ల డెలివరీలు సీరియల్ (ఎఫ్ఐఎఫ్ఓ) పద్ధతిలో కొనసాగుతుండటంతో కొంత ఆలస్యం జరిగినట్లు వినియోగదారులకు అనిపించే అవకాశముందని వివరించారు. జిల్లాకు ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేసే గోకవరం, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాల్లోని బాట్లింగ్ ప్లాంట్లు సజావుగా పనిచేస్తున్నాయని, అక్కడ సరిపడా నిల్వ కూడా ఉందని కలెక్టర్ తెలిపారు. అక్కడి నుండి ప్రతి రోజూ జిల్లాలోని గ్యాస్ పంపిణీదారులకు సిలిండర్ల సరఫరా కొనసాగుతోందని చెప్పారు. కావున వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. తప్పుడు సమాచారంతో అధికంగా బుకింగ్ లు చేయటం లేదా సిలిండర్లను నిల్వ ఉంచుకోవటం చేయకుండా, అవసరం మేరకు మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే హెల్ప్‌లైన్ నెంబర్ 8074661259 కు సంప్రదించాలని సూచించారు. ఒకేసారి అధిక సంఖ్యలో రీఫిల్ బుకింగ్ లు చేయటం వల్ల కొంతమంది వినియోగదారులకు కాల్స్ కనెక్ట్ కాకపోవచ్చని, అలాంటి సందర్భాల్లో ఆయిల్ కంపెనీలు అందించిన నెంబర్లకు వాట్సాప్ ద్వారా లేదా మిస్డ్ కాల్ ఇవ్వటం ద్వారా కూడా గ్యాస్ బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.




కొవ్వూరు మినీ బస్టాండు వద్ద

## ఆక్రమణల తొలగింపు

-జిల్లా ప్రజా రవాణా అధికారి వైవీ మూర్తి

**కొవ్వూరు/ రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** కొవ్వూరు గ్రామంలో బ్రిడ్జి టోల్ గేట్ సమీపంలో గామన్ బ్రిడ్జి హైవే ద్వారా పయనించే ఏలూరు, విజయవాడ, హైదరాబాద్ దిశలకు వెళ్లే ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు ఆగేందుకు ఏర్పాటు చేసిన మినీ బస్టాండు వద్ద ఆక్రమణలను తొలగించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వైవీ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు మినీ బస్టాండు వద్ద పూల దుకాణం, ఇతర వ్యాపారాల కోసం స్థలాన్ని ఆక్రమించడంతో ప్రయాణికులు ఎండలో నిలబడాల్సి వస్తోందని, వృద్ధులు మహిళలకు కూర్చునే సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. బస్టాండు వద్ద ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రయాణికులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన సీట్లను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీంతో బస్సులు ఆగేందుకు, ప్రయాణికులు ఎక్కి దిగేందుకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అదే విధంగా జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లు, బస్ షెల్టర్ల వద్ద ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రజా రవాణా అధికారి వైవీ మూర్తి స్పష్టం చేశారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట్ల అదనపు సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముక్తికి మార్గం చూపేది బైబిల్

- బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజమండ్రిలో ఉమెన్స్ ఫెస్ట్
- హాజరైన సొసైటీ అధ్యక్షురాలు లీలావతి వేమూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** ముక్తికి మార్గం చూపే దివ్య గ్రంథం బైబిల్ అని, ప్రపంచంలో ఎక్కువ మంది చదివే పుస్తకమని బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు రెవరెండ్ డాక్టర్ లీలావతి వేమూరి అన్నారు. రాజమండ్రిలోని జవహర్ లాల్ నెహ్రూ రోడ్ లో ఉన్న చర్చ్ ఆఫ్ షాలోమ్ లో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "ఉమెన్స్ ఫెస్ట్ -2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ ప్రతాప్ సిన్హా కొమానపల్లి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లీలావతి వేమూరి సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. బైబిల్ గ్రంథంలో ఉన్న గొప్ప మహిళలను గురించి వివరించారు. కుటుంబంలో భర్త యజమానిగా ఉన్నప్పటికీ భార్య భక్తి విషయంలో ముందుండాలని, ఎక్కువగా ప్రార్థనలో గడిపి కుటుంబ సభ్యుల కొరకు ప్రార్థించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా రాజమండ్రిలో వుమెన్ ఫెస్ట్- 2026 తలపెట్టామన్నారు. బైబిల్ లేని వారికి అతి తక్కువ ధరలో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా అందిస్తున్నామన్నారు. మరి కొన్ని చోట్ల ఉచితంగా బైబిల్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముఖ్య వర్తమానాన్ని రెవ రెండ్ ప్రెస్కిల్లా విజయకుమార్ అందించారు. షారోన్ సిస్టర్, డాక్టర్ సునీత దెబోరా, రెవ రెండ్ డాక్టర్ లత సుధీర్ కుమార్ సంగీతాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రెవ రెండ్ డాక్టర్ కే సుధీర్ కుమార్, రెవ రెండ్ డాక్టర్ కే జాన్ విక్రమ్, రెవ రెండ్ పీ శామ్యూల్, బ్రదర్ ఎన్ జయ ప్రకాష్, రెవ రెండ్ డాక్టర్ మార్టిన్ గుళ్ల, రెవ రెండ్ బీ టాటా విక్టర్, డాక్టర్ మోజస్ బాబు, బ్రదర్ రెవ రెండ్ రక్షగానందం, బిషప్ రాజు బత్తిన, రెవ రెండ్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

- పాల్గొన్న ఎమ్మెల్సీ సోము



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** రాజమహేంద్రవరం నగరంలోని అంబేద్కర్ నగర్‌లో వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన స్థానిక ప్రజలకు, ఆలయ కమిటీ సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందించేలా ఈ ఆలయం కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని ప్రార్థించినట్టు ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తగరం సురేష్ బాబు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేపు సాయి రామ్, సుబ్రహ్మణ్యం, మండల ప్రెసిడెంట్ చింతపల్లి సాయి, వార్డు ఇంచార్జి పోలవరపు రాము, చింతపల్లి సతీష్, మాధవి, భవాని, ఎస్సీ మోర్చా నాయకులు యజ్జల శ్రీనివాస్, ఎర్రరపు రాము, బంగారు గిరిబాబు, మీసాల సతీష్, నాగ రాజు, వెంకట్, రాజు, రత్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు సర్వతోముఖాభివృద్ధే మా లక్ష్యం

- నిడదవోలు పట్టణంలో రూ. 90.41 లక్షల వ్యయంతో 11 అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- రూ.82.11 లక్షల మున్సిపల్ సాధారణ నిధులు, రూ.8.30 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో మౌలిక వసతుల కల్పించామని వెల్లడి
- రూ.77.46 లక్షలతో 8 విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, రూ.2.6 లక్షల విలువైన ఒక మినీ వాటర్ ట్యాంకు, రూ.4 లక్షల విలువైన ప్రహరీ గోడ, రూ.6.35 లక్షల విలువైన అంగన్ వాడీ కేంద్రం అభివృద్ధికి ప్రారంభోత్సవాలు
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తున్నామన్న మంత్రి







**నిడదవోలు / రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం నిడదవోలు పట్టణంలో రూ. 90.41 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన 11 వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా రూ.77.46 లక్షలతో 8 విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, రూ.2.6 లక్షల విలువైన ఒక మినీ వాటర్ ట్యాంకు, రూ.4 లక్షల విలువైన ప్రహరీ గోడ, రూ.6.35 లక్షల విలువైన అంగన్ వాడీ కేంద్రం అభివృద్ధికి మంత్రి దుర్గేష్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పనుల కోసం మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 82.11 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 8.3 లక్షలను వెచ్చించినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. పట్టణంలో రోడ్డు కనెక్టివిటీ, డ్రెయినేజీ సౌకర్యాలు, నీటి సరఫరా, ప్రజా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, నిడదవోలు మున్సిపాలిటీ పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు పట్టణంలో పలు కాలనీలో పర్యటించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. చిన్నారులతో మంత్రి దుర్గేష్ ఉత్సాహంగా గడిపారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తన పర్యటన కొనసాగించారు. పలు సమస్యలు విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలుత నిడదవోలు పురపాలక సంఘ పరిధిలోని 6వ వార్డు మహబూబ్ జానీ వీధి నందు రూ. 26.56 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిను పనులను, నోబల్ కాన్వెంట్ వీధి, పాత పంగిడి రోడ్డు నందు డ్రెయిన్లు, 7వ వార్డు వెలగంటి వారి వీధిలో డ్రెయిన్ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిడదవోలు పురపాలక సంఘ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 21.8 లక్షల అంచనా వ్యయంతో చిన్న మసీదు డోర్ నెంబర్ 7-4-1 నుండి 7-4-14 వరకు సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణాలను ప్రారంభించారు. రతీదేవి ప్రాతినిధ్యం వహిస్తున్న 6వ వార్డులోనే రూ. 62.71 లక్షల విలువైన 6 పనులు ప్రారంభించామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. అదే విధంగా 13, 16 వార్డుల్లో రూ. 12.95 లక్షలతో గాంధీ నగర్ నుండి చేపట్టిన అప్రోచ్ రోడ్డు నిర్మాణం, 23వ వార్డులో దాదాపు 15 లక్షల విలువైన లింగంపల్లి బరియల్ గ్రౌండ్ వద్ద మినీ వాటర్ ట్యాంక్, అంగన్ వాడీకి ప్రహరీ గోడ, లింగంపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర సీసీ డ్రెయిను పునర్నిర్మాణం, అదే విధంగా దున్న వెంకటరావు ఇళ్లు వద్ద సీసీ డ్రెయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని ఆశీర్వదించండి: మంత్రి దుర్గేష్**

అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నాయకత్వంలో అభివృద్ధిని ఆపకుండా ముందుకు తీసుకెళ్తున్నాం. నిడదవోలులో రోడ్డు కనెక్టివిటీ, మెరుగైన డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం" అన్నారు. నిడదవోలు పట్టణాన్ని ప్రణాళికా ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి గ్రామ దేవత నంగాలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి చేపడుతామని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పట్టణంలో జరిగిన అభివృద్ధిని పరిగణించి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే అవుదామని వచ్చిన తనను మంత్రిని చేసిన నియోజకవర్గం నిడదవోలు అని.. తాను ఇక్కడి ప్రజలకు ప్రజాసేవకుడిగా పనిచేస్తానన్నారు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పురపాలక సంఘ వైస్ ఛైర్మన్ పదవి ముస్లింలకు కేటాయించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను నిర్మించలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక శ్రద్ధ వహించి దాని నిర్మాణానికి చర్యలు తీసుకుందని త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలకు, ఓసీలకు కూటమి ప్రభుత్వంలో అగ్రతాంబూలం ఇస్తున్నామన్నారు. ఇరాన్ యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్ సిలిండర్ ధర పెరుగుతున్న నేపథ్యంలో క్రమబద్ధీకరణపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు అందు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఇచ్చి తీరుతామన్నారు. ప్రజలపై ఎలాంటి భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**గత ప్రభుత్వ విధానాలపై మంత్రి దుర్గేష్ ఫైర్..**

2019-24 మధ్య కాలంలో గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టలేదని, గుంతలుగా మారిన రోడ్లపై కనీసం తట్టెడు మట్టి వేయలేదని మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. స్థానికంగా మార్కెట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, రైతు బజార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే మున్సిపల్, రుడా, ఎస్సీ కాంపోనెంట్ తదితర వాటి నుండి నిధులు సమీకరించి కూటమి నాయకులతో కలిసి పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపల్ మంత్రి నారాయణ సహకారంతో నిడదవోలును స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మార్చామని గుర్తు చేశారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే కాదు వాటిని స్వయంగా తామే ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మార్చి 17 న కౌన్సిలర్ల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో కౌన్సిలర్ల పని తీరును మంత్రి దుర్గేష్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన రతీదేవిని మంత్రి దుర్గేష్ అభినందించారు. మరో ఆరు నెలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, స్థానిక కౌన్సిలర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థి ప్రతిభకు ఆర్జెడి ప్రశంసలు

**పెదపూడి (మనసులో మాట) మార్చి 14;** పెదపూడి మండలం సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభకు విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్ జి.నాగమణి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి పర్వత వర్ధినిని ఘనంగా సత్కరించారు. ఆర్జెడి నాగమణి శనివారం సంపర పాఠశాలను సందర్శించారు. అంతర్జాతీయ పై (గణిత శాస్త్ర గణాంక దినోత్సవం)దినోత్సవ సందర్భంగా పాఠశాలకు చెందిన ఆరో తరగతి చదువుచున్న వాడపర్తి పర్వత వర్ధిని అనే విద్యార్థి గణిత శాస్త్ర గణాంకాలకు సంబంధించి 45 సెకండ్లలో 300 అంకెల వరకు తడబాటు లేకుండా సునాయంగా చెప్పడం జరిగింది. విద్యార్థికి శిక్షణ అందించిన హిందీ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ పని బాబు సీతారామరాజు వడ్డీ వెంకటేశ్వర్లు ఆర్జెడి నాగమణి అభినందించారు. విద్యార్థి పర్వత వర్ధిని ని, ఆమె తండ్రి ఓడపర్తి తాతాలను ఆర్జీడి నాగమణి దుస్సాలువాతో సత్కరించారు. చిన్నారి వర్ధినికి నూతన వస్త్రాలు జ్ఞాపిక ఒక మొక్కను కూడా బహుకరించారు. విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆశీస్సులు అందించారు. పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు.

## మార్చి 16వ తేదీ నుండి దుచ్చర్తి శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**రంపచోడవరం మనసులో మాట మార్చి 14..** అడ్డతీగల మండలం దుచ్చర్తి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మ వారి జాతర మహోత్సవములు దుచ్చెర్తి గ్రామంలో ఈ నెల 16వ తేదీ సోమవారం నుండి 18 వ తేదీ వరకు జాతర మహోత్సవములు జరుగుచున్నవని ఆలయ కమిటీ నాయకులు కుప్పాల చంద్రమోహన్ తెలిపారు. ఈ జాతర మహోత్సవంలో సాంఘిక నాటకాలు గరగ డాన్సులు చిన్నపిల్లల అలరించే లక్క బొమ్మ లు వంటి ప్రోగ్రాలు ఈ జాతర మహోత్సవంలో ప్రదర్శించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉగాది పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ధర్మసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు అయినా కంబాల శ్రీనివాస్ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతరకు గాను లక్ష రూపాయలతో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నకు విరాళంగా ఇవ్వడం జరిగిందని వారి పేరు మీద భారీ అన్న సంతర్పణ చేపట్టడం జరుగుతుందని ఉత్సాహ కమిటీ నాయకులు తెలిపారు.

## పెదపూడిలో వైభవంగా సోమేశ్వర స్వామి కళ్యాణం



**పెదపూడి (మనసులో మాట) మార్చి 14;** శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన కాకినాడ జిల్లా పెదపూడి ప్రాచీన శివాలయంలో స్వామి వారి దివ్య కళ్యాణ వేడుకలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ఈవో వడ్డాది సత్యనారాయణ, ఆలయ అర్చకులు కోమాళ్ళపల్లి వెంకట్రావు, రాజా శర్మ ఆధ్వర్యంలో మార్ని శ్రీరామకృష్ణ దంపతులు యజ్ఞకర్తలుగా శైవాగమన శాస్త్ర పండితులు బాదంపూడి వైద్యనాధ శర్మ తదితర పండితులు శ్యామలాంబా సమేత సోమేశ్వర స్వామి దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో స్వామివారి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శివాలయం యూత్ సభ్యులు స్వామివారి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. వందలాదిమంది భక్తులు స్వామి వారి దివ్య కళ్యాణానికి తరలివచ్చారు. పెద్దాపురం సంస్థాన మహారాజు శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతమ్మ జగపతి బహదూర్ పేరు మీదుగా శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామికి తొలి పూజలు అభిషేకాలు నిర్వహించినట్లు అర్చకులు వెంకటరావుశర్మ తెలిపారు. స్వామి వారి దివ్య కళ్యాణ వేడుకలకు తరలివచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు..

# బాలయోగి స్టేడియంలో షటిల్ కోర్టు కు ఏ సి లు ఏర్పాటు చేయిస్తా

### - ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 14:** అమలాపురం బాలయోగి స్టేడియం షటిల్ కోర్టుకు ఏసీ సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కీలక ప్రకటన చేశారు. శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్టేడియం ఆధునికీకరణకు నిధులు వెచ్చిస్తామని పేర్కొన్నారు.మార్చి 14, 15 తేదీల్లో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ - 2026 క్రీడాకారుల నైపుణ్యాన్ని చాటేందుకు మంచి వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమలాపురం బాలయోగి స్టేడియంలో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌కు విచ్చేసిన క్రీడాకారులందరికీ స్వాగతం పలుకుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ క్రీడా సంబరాన్ని ఎమ్మెల్యే ఆనందరావు, జేసీ నిషాంతి, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామి నాయుడు ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, కానీ క్రీడా స్ఫూర్తి అనేది చాలా ముఖ్యమని ఇక్కడ గెలిచిన వారు జాతీయ స్థాయిలో రాణించాలని, ఓడిన వారు తమ లోపాలను సరిదిద్దుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని జేసి అన్నారు. వయసుతో సంబంధం లేకుండా క్రీడల పట్ల మీకున్న ఈ ఆసక్తి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకని బ్యాడ్మింటన్ అనేది శారీరక దృఢత్వానికి,మానసిక ఏకాగ్రతకు అత్యుత్తమ క్రీడ అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు అన్నారు. ఎమ్మెల్యే ప్రకటించినట్లుగా, బాలయోగి స్టేడియంలో ఏసీ వసతి కల్పించడం ద్వారా క్రీడాకారులకు గొప్ప ప్రయోజనం కలుగుతుందిని అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ "కోనసీమ జిల్లా నుండి ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు తయారవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు అమలాపురం లో నిర్వహించడం వల్ల స్థానిక క్రీడాకారులకు మంచి అనుభవం లభిస్తుందని డి ఎస్ డి ఓ రుద్ర అన్నారు.అనంతరం పోటీలను ఎమ్మెల్యే ప్రారంభంచారు. ఈ కార్యక్రమం లో స్టేడియం క్రీడాకారుడు మండేల బాబీ, స్టేడియం కోచ్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో మృతి చెందిన మణికంఠ కుటుంబానికి

# జనసేన నాయకుల ఆర్థిక సహాయం అందజేత



**అమలాపురం( మనసులోమాట) మార్చి14:** అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామ నివాసి కాకిలేటి మణికంఠ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెల్సిందే. ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి అమలాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు ముందుకు వచ్చారు.

జనసేన పార్టీ ఆవిర్భావశీ దినోత్సవం సందర్భంగా మణికంఠ కుటుంబానికి భరోసాగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా బాధిత కుటుంబాలకు అండగా నిలబడటం, ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీగా, అన్ని కులాలను , అన్ని మతాలను సమానంగా గౌరవించడం జనసేన పార్టీ విధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిక్కం భీమేశ్వరరావు, చిక్కాల సతీష్, గండి స్వామి, పినిశెట్టి సురేష్, దంగేటి శ్రీహరి, అరళ్ళపల్లి దుర్గ ప్రసాద్ చిక్కం బన్ను, గొలకోటి వెంకటేష్‌లి కాకిలేటి హరికృష్ణ, కులిసి బావి, తిక్క బాబ్జి, మంచం బాబి, పోలిశెట్టి బాలు, పరసా శ్రీను, కాకిలేటి రామలింగేశ్వర రావు, కాకిలేటి శ్రీనివాస్, కాకిలేటి సురేష్, వంగా నాయుడు, నల్ల రాము, కటికిరెడ్డి బాబి, పరస శివ, మోటూరి వెంకటేశ్వరరావు గ్రామస్తులు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# వి రెసిడెన్సి ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 14.** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు న అత్యాధునిక వసతులతో నిర్మాణమైన వి రెసిడెన్సి శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వి రెసిడెన్సి యజమానులు ఓబిన్ని వీర్రాజు, కూచిపూడి వీరబాబు,మార్ని వెంకటకృష్ణ, మద్దిపాటి రాంబాబు, మనోజ్ మాట్లాడుతూ జగ్గంపేటలో సామాన్యులకు అందుబాటులో ఈ రెసిడెన్సీలో సింగిల్ ఏసీ రూములు, డబల్ ఏసీ రూములు, నాన్ ఏసీ రూములు అత్యధిక సదుపాయాలతో సరసమైన ధరలకే లభిస్తాయని 24 గంటలు రూమ్ సర్వీస్, హాట్ వాటర్ స్పెసిలిటీ, లభిస్తుందని మా రెసిడెన్సీ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, అఖిలపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, జెట్రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, తాళ్లూరు సర్పంచ్ వీరబాబు, పైని వెంకటేశ్వరరావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గాది నాగరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 14..** జగ్గంపేట మండలం సగరపేట గ్రామంలో జనసేన పార్టీ 13వ జెండా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సగరపేట జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గాది నాగరాజు ఆధ్వర్యంలో జెండా వందనం, చేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి వృద్ధులకు పండ్లు అందజేశారు.అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాది నాగరాజు మాట్లాడుతూ ముందుగా జన సైనికులకు వీర మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి జనసేన పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, నియోజకవర్గాల్లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఒక పండగ వాతావరణంలో జరుపుకున్నామని అన్నారు.ఎక్కడ జనసేన జెండా ఉంటే అక్కడ గౌరవం దక్కుతుందని దశాబ్ద కాలం పాటు నడిపించిన జనసేన పార్టీ నేడు లక్షలాది మందితో జనంలోకి వెళుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని. అలాగే జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జన సైనికులం అందరం పార్టీ కోసం ఒకే మాట ఒకే బాటల ఆయన వెంట ఉంటామని మా జనసేన పార్టీ అధినాయకుడు, పవన్ కళ్యాణ్ ఆదర్శంతో, మా జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జన సైనికులం అందరం పలు సేవా కార్యక్రమాలతో ఇలాగే ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# అడ్డతీగలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రంపచోడవరం మనసులో మాట మార్చి 14..** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల మండలం అడ్డతీగలలో నియోజవర్గ నాయకులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ తాటికొండ రాజేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అడ్డతీగల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా జెండా ఎగురవేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా తాటికొండ రాజేంద్ర గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన మొదటి సంవత్సరం జనసైనికుల్లో ఎటువంటి ఉత్సాహం అయితే ఉందో ఈ 13 సంవత్సరాలు కూడా అంతే ఉత్సాహంతో ప్రతీ జనసైనికుడు వున్నారని అంటే దానికి కారణం కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే నని సామాన్య ప్రజల కష్టాలను తీర్చగలరనే నమ్మకం అని ఇలాంటి నాయకత్వం మరే నాయకుడికి ఉండదని, అలానే ఈసారి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పల్లె ప్రజల మధ్యన జరుపుకోవాలని పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం గిరిజన గ్రామాలలో పర్యటించడం నిజంగా చాలా అభినందనీయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రంపచోడవరంలో అన్ని మండలాలలో జెండా ఆవిష్కరణ జరుపుతున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ కాకి స్వామి అలాగే నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళలు అయిన పాతర సీతామాలక్ష్మి, భూముల విశాలాక్షి, గోగురబోయిన అరుణ, పండా వరలక్ష్మి, వై .వరలక్ష్మి నియోజవర్గ ముఖ్య నాయకులు కుంజ సిద్దు,రాగల సురేష్, గుర్రం సాయి, ముత్యాల సురేష్, ముత్యాల చిన్న రెడ్డి, కర్ర నరసయ్య, బాబి ప్రభాకర్, వీరబాబు, సాయి, గోపి శ్రీను అదిక సంఖ్యలో జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.



## కృష్ణవరంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

**కిర్లంపూడి (మనసులో మాట) మార్చి 14..** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు బొదిరెడ్ల సుబ్బారావు ఉమామహేశ్వరి దంపతులచే శ్రీ సీతారామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ మణిమ్మ దంపతులు హాజరై సీతారాముల పట్టాభిషేక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనులు పండుగ నిర్వహించుకున్నామని శ్రీ సీతారాముల పట్టాభిషేకం ధర్మ సంస్థాపనకు, సుపరిపాలనకు ప్రతీక సీతారాముల జీవితం అందరికీ స్ఫూర్తి అని వారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ బోదిరెడ్ల పుష్ప రత్నం, పంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, బొడ్డేటి సుమన్, యడల రాంబాబు, శరకణం రాజబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన చిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి, (మనసులో మాట) మార్చి14 :** మండలంలోని రౌతులపూడి గ్రామంలో అడపా కృష్ణకు చెందిన నూతనంగా ఐశ్వర్య ఎలక్ట్రికల్ బైక్ షోరూం ను భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా మాజీ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఎలక్ట్రికల్ బైక్ ను తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఈ ఎలక్ట్రికల్ బైక్ లు దోహదపడతాయని వాతావరణ కాలుష్యాన్ని కూడా అదుపు చేయగలుగుతామని రామ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు లవుడు శ్రీను, మాజీ మండల అధ్యక్షుడు వుటా శ్రీను, తుని జోన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదగిరి వెంకటరమణ పాల్గొన్నారు.

## కోలాహలంగా జనసేన కార్యాలయం ప్రారంభం



పెదపూడి (మనసులో మాట)మార్చి 14; కాకినాడ జిల్లా పెదపూడి మండలం సంపర గ్రామంలో మండల జనసేన అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి నూతనంగా నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని అనపర్తి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు. జనసేన పార్టీ ఆవిరిభావ వేడుకల్లో భాగంగా శనివారం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో జనసైనికుల కోలాహల మధ్య పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. కాకినాడ జిల్లాలోని మొట్టమొదటిసారిగా మండల స్థాయిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని నాగిరెడ్డి వీరాస్వామి ఏర్పాటు చేయటం పట్ల జనసైనికులు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా జనసేన ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ పతాకాన్ని శ్రీనివాసరావు, మండల శాఖ అధ్యక్షుడు వీరాస్వామి, జనసేన జోనల్ కన్వీనర్ రావాడ నాగేశ్వరరావు (ఆర్.నాగు) ప్రారంభించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జనసేన విస్తరణకు కృషి చేయాలని నాగిరెడ్డి వీరాస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో పైన సొసైటీ చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ, జనసేన నేతలు ఇంధన వీరబాబు (బిక్కవోలు), మహిళా నేత కాశిరాణి పాఠంచెట్టి,, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిబిరిశెట్టి గణేష్, యూత్ నేత బండారు నాగు, ఎంపీటీసీ శ్రీరామచంద్రమూర్తి, పలివెల బుజ్జి, వాసంశెట్టి సురేంద్ర, తివిరిశెట్టి ఫణీంద్ర కూటమి నేతలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలుకు సర్వం సిద్ధం



**గండేపల్లి మనసులో మాట మార్చి 14..**మార్చి 2026 పదవ తరగతి పరీక్షలు 16వ తేదీ నుండి ప్రారంభమవుతున్నాయి .ఏప్రిల్ ఒకటి వరకు ఈ పరీక్షలు జరుగుతాయి . ఈ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు గండేపల్లి ఎంఈఓ నాయక్ తెలిపారు. పరీక్షలకు సంబంధించి మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్ష జరుగును ..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండేపల్లి నందు 164 మంది , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెపల్లి నందు 177 మంది , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లూరు నందు 186 మంది ఈ పరీక్షకు హాజరవుతారు ..ఉదయం 9:30 నుంచి 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు 9 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరు కావలసి ఉంటుంది అని తెలిపారు. కాగా అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు తరగతి గదులు , విద్యుత్ సౌకర్యం , తాగునీరు బెంచిలు , వైద్య సౌకర్యం అందిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈరోజు అనగా శనివారం అన్ని పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని ఉన్నాము ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే నెహ్రూ కు ఆహ్వాన పత్రం అందించిన ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 14** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా మార్చి 16వ తేదీన 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ అమరావతిలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూకు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆహ్వాన పత్రం అందించి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలంలో 58 అడుగుల అమరజీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ, స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్యాగం మర్చిపోలేదని, త్యాగాన్ని గుర్తిస్తే చరిత్ర మాట్లాడుతుందని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆయన ప్రాణ త్యాగం భావితరాకు స్ఫూర్తి అని అమరావతి కేవలం ఒక రాజధానిగా కాకుండా సంస్కృతి, త్యాగం, పునర్నిర్మాణ సంకల్పం కలిసిన పవిత్ర భూమి అని నేడు అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశల ప్రతిరూపం అని రేపటి తరాలకు మార్గదర్శిక వెలుగు అని అలాంటి పవిత్ర భూమిపై త్యాగానికి ప్రతీక గా నిలిచే మహనీయుడు స్మృతి వనం చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- ఎంఈఓ మనోహరం



**రాజోలు మార్చి 14 మనసులోమాట:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని పదో తరగతి పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని మౌలికవసతులు కల్పించామని మండల విద్యాశాఖ అధికారి నల్లి మనోహరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, వీటిలో ప్రభుత్వ మరియు ప్రైయివేట్ పాఠశాలల నుంచి 1000 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరౌతారని తెలిపారు. వీరికి కావల్సిన బెంచీలు, విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలను నిర్వహిచడానికి సరిపడా ఇన్విజిలేటర్స్ ను నియమించడం జరిగిందని, వీరందరూ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను నిర్వహిస్తారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలవుతుందని, 100 మీటర్ల లోపు జిరాక్స్ సెంటర్ లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పదో తరగతి పరీక్షా కేంద్రాలు రాజోలు బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, మండలంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు.

**విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి**

విద్యార్థులందరూ ఎటువంటి ఒత్తిడికి లోనవకుండా పరీక్షలకు హాజరవ్వాలి. ప్రశాంతంగా పరీక్షలు రాసి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు, మంచి మార్కులు సాధించాలి. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ నా అభినందనలు.

# 16 నుండి రాజమండ్రిలో మున్సిపల్ రాష్ట్ర మహా సభలు

- కార్మిక సమస్యల పరిష్కారానికై పోరాట కార్యాచరణ
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** సాంస్కృతిక ఉద్యమాల రాజమహేంద్రవరం నగరంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో జరగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ దేశంలో అందునా నాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో భాగమైన ఆంధ్రప్రదేశ్‌లో 1936లో రాజమండ్రి నాటి మున్సిపల్ నేతలు పూడి అప్పలస్వామి, రంగారావు, ఆకుల అప్పారావు, విజయనగరం మెకర అప్పారావు, సింహాచలం, సుబ్బారావు, చిత్తూరు లక్ష్మయ్య, తిరుపతి జగన్నాథం, కర్నూలు అబ్దుల్ కలాం, కడప అయ్యన్న, నెల్లూరు రామచంద్రయ్య, ఒంగోలు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు అయిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణతో కలసి రాష్ట్రంలో నెక్కంటి సుబ్బారావు, తులసేంద్ర, కిర్ల కృష్ణారావు నేటి తరం నాయకుల వరకు మున్సిపల్ కార్మికుల సంక్షేమం పట్ల, వీరి పనిభద్రత పట్ల ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఆర్థిక సరళీకరణ విధానాలను శరవేగంగా సాగించడం వంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ఆ మేరకు స్వచ్ఛ భారత్ పేరుతో మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రైవేటీకరణ ఆర్థిక విధానాలను కేంద్రంలోని మోడీ సర్కార్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు, ఇంజినీరింగ్ కార్మికులకు, ఆఫీస్ సిబ్బందికి, స్కూల్ స్వీపర్స్ కి, వాచ్మేన్ తదితర గ్రేడ్లలో పనిచేసేటువంటి కార్మికులకు ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ట్రై సైకిల్ కార్మికులకు సంబంధించి, డైలీ వేజ్ కార్మికులకు సంబంధించి శాశ్వత పని ఉన్న వీరిని ఔట్ సోర్సింగ్ విధానంలోకి మళ్ళించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తోందన్నారు. నేడు నగర పాలక సంస్థలో, పుర పాలక శాఖలో మరణించిన కార్మికుల స్థానంలో రిక్రూట్ మెంట్ చేయడం లేదన్నారు. గోదావరి పుష్కరాలు లేదా వరదలు వంటి విపత్తులు వచ్చినప్పుడు మాత్రం తాత్కాలిక కార్మికులను అదనపు డబ్బులు చెల్లించి అప్పటికప్పుడు పబ్బం కడుపుకుంటుందే తప్ప శాశ్వత పని ఈ కార్మికులు చూపించే పరిస్థితి లేదన్నారు. పర్మినెంట్ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డీఏ లు విడుదలకు పీఆర్సీ విడుదలకు ముహూర్తం నిర్ణయించే తీరిక లేనట్లు నటిస్తున్నారన్నారు. ఈ దశలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు తమ పూర్వీకులు నుండి వారసత్వంగా వచ్చిన ఉద్యమాలే ఆయుధంగా మలుచుకోవడానికి రాజమండ్రి నగరం వేదిక కానున్నదని, కనుక రాష్ట్ర వ్యాప్తంగా 16న వేలాదిగా కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ స్టేడియం నుండి 16 మధ్యాహ్నం రెండు గంటలకు ర్యాలీ నగర వీధుల మీదుగా చేపట్టి కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర గల ఓపెన్ ఆడిటోరియంలో సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆరవ మహాసభలకు విశిష్ట అతిథులుగా అఖిల భారత మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ (కేరళ)జాతీయ ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్ (తమిళనాడు), తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసురత్నం, ప్రధాన వక్తగా సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం వెంకట సుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు, కోశాధికారి కొండలరావులు హాజరు కానున్నట్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనాల దుర్గమ్మ, జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు బంగారు గిరి, గూడుపు గిరి, కాకి శారద,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లి ప్రజల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి - తుమ్మలపల్లి



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 14..** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గండేపల్లి లో ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ నాయకులు, కార్యకర్తలు కలిసి సింగరంపాలెం రోడ్డు సెంటర్లో వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆశ వర్కర్లకు బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా తుమ్మలపల్లి మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి ప్రజల సమస్యల పరిష్కారానికి, పారదర్శక రాజకీయాలకు మరియు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత మరియు ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజల మద్దతుతో మంచి పాలన సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి.. మాదిగల హత్యాకాండ నిందితులను శిక్షించాలి

- బాధితులకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి
- వచ్చే 15 రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే అమరావతిలో పెద్ద ఎత్తున ఉద్యమం
- మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి వెన్ను దన్నుగా నిలుస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మూల కారణమైన మాదిగల పట్ల కూటమి ప్రభుత్వం వివక్షత పాటిస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 నెలల్లో రాయలసీమ, ఇతర జిల్లాల్లో సుమారు 15 మంది మాదిగ సామాజిక వర్గాలకు చెందిన వారు క్రూరంగా హత్యలు, అత్యాచార సంఘటనలు జరిగినప్పటికీ నిందితులపై ప్రభుత్వం ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా నగరానికి విచ్చేసిన సందర్భంగా శనివారం ఆయన స్థానికంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయల సీమ జిల్లాల్లోని కర్నూలు, నెల్లూరు జిల్లాలో కొందరు దుండగులు ట్రాక్టర్లతో ఢీ కొట్టి కత్తులు, ఇనప రాడ్లతో దాడులు చేసి పాశవికంగా మాదిగ కుల వ్యక్తులను చంపివేసిన నిందితులపై 43 రోజుల గడిచినప్పటికీ చర్యలు లేవన్నారు. దారుణ హత్యాకాండకు గురైన వారిలో చిప్పగిరి లక్ష్మీనారాయణ, జానకి, గోవిందమ్మ, సతీష్ 13 మంది మాదిగ వర్గీయులు బలయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి ఐదు నెలల్లో కఠినంగా శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబానికొక ఉద్యోగం ఇవ్వాలని, భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి కుడి భుజంగా ఉన్న ఎంఆర్పీఎస్ నాయకుడు కృష్ణ మాదిగ ఒకటి రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి మమ అనిపించడం శోచనీయమన్నారు ఇదే డిమాండుతో గత 45 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, నెల్లూరు, కర్నూలు, కాకినాడలో మాదిగ సామాజిక, ప్రజా సంఘాలతో మాదిగల ఆత్మగౌరవ గర్జన సభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం 15 రోజుల్లో స్పందించాలని, లేని యెడల అమరావతిలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సామాజిక వర్గాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉందుర్తి సుబ్బారావు మాట్లాడుతూ, గత 20 నెలల్లో రాష్ట్రంలో సుమారు 15 మంది మాదిగ జాతి వ్యక్తులపై జరిగితే ప్రభుత్వం ఇంతవరకు స్పందించి పోవడం బట్టి వివక్షత కనబరుస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, లేని యెడల భవిష్యత్తులో రాష్ట్రంలోని 35 లక్షల మంది మాదిగల నుంచి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోడి కిషోర్, వంగల వీర్రాజు, తలారి నాని, హనుమంతరావు, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివకేశవుల ఆలయం ప్రాంగణానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 14..** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయ ప్రాంగణానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన జగ్గంపేట ఎమ్మెల్యే ,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ కేశవుల ఆలయానికి భక్తజనం తరలిరావడం జరుగుతుందని అదేవిధంగా ద్వాదశ జ్యోతిర్లింగాలకు భక్తులు తమ స్వహస్తాలతో అభిషేకం నిర్వహించడం వంటి కార్యక్రమాలతో శోభాయ మానంగా విరాజిల్లుతున్న దేవస్థానం కి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి దేవాలయం కూడా తీసుకోవడంతో ఇక్కడ భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, బస్వా చినబాబు, జ్యోతుల నాగబాబు, ముర సత్తిబాబు, కోనేటి వెంకటేశ్వరరావు, కెసి నీడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ మోతా వెంకట్రావుకు విప్లవ జోహార్లు

ఏపీ రైతు-కూలి సంఘం రాష్ట్ర నేత కర్నాకుల

**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 14..** అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్టీయూ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కామ్రేడ్ మోతా వెంకటరావు 7వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామం శివారు రంగవల్లి నగర్లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ మోత వెంకటరావు కార్మికులు, కర్షకులు, వెనుకబడిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి 2019లో మరణించడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రధానంగా గౌరీపట్నం, రాజమండ్రి, ఏలేశ్వరం, అనకాపల్లి క్వారీ, క్రషర్ కార్మికుల వేతన ఒప్పందంలో కీలకపాత్ర వహించారని,కామ్రేడ్ మోత వెంకటరావు మరణం కార్మిక సంఘానికి తీరనిలోటని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యు టవిజృంభనఊ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, సత్తిబాబు,కీర్తి, లక్ష్మి,వెంకయ్యమ్మ, సూరిబాబు, లక్ష్మణరావు, తాతబాబు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి

- గ్రాసిమ్ పరిశ్రమ మేనేజ్‌మెంట్



**అనపర్తి(మనసులో మాట) మార్చి 14:** అనపర్తి మండలం బలభద్రపురంలోని గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ లో భాగంగా, సమీప గ్రామాల్లోని మహిళలకు నిర్వహించిన 7వ బ్యాచ్ ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు వేడుక దొంతమూరు గ్రామంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, టైలరింగ్ కిట్లను పంపిణీ చేశారు. ప్లాంట్ పరిసర గ్రామాలకు చెందిన 30 మంది మహిళలకు గత ఆరు నెలలుగా టైలరింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందించారు. శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరిచిన టాపర్లకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేసి, వారి జీవనోపాధికి భరోసా కల్పించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడం ద్వారా వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుక హెచ్.ఆర్ విభాగం హెడ్ వి. విజయ్ కార్తీక్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ, మహిళలు ఇలాంటి శిక్షణ ద్వారా సొంతంగా ఉపాధి పొంది ఆర్థిక స్వాలంబన సాధించాలని కోరారు. అనంతరం సి.ఎస్.ఆర్ హెడ్ ముని భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రాసిమ్ సంస్థ ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అకాడమీ కోఆర్డినేటర్ కెజియా గురాల, సి.ఎస్.ఆర్ కమిటీ ప్రతినిధి డాక్టర్ గంధం రాధాకృష్ణ , హెచ్.ఆర్ బృందం సభ్యులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి అభినందనలు తెలిపారు.

## పెద్దపులి సంచారం తో భయాందోళన చెందుతున్న ప్రజలు

- అప్రమత్తమైన అటవీశాఖ, రెవెన్యూ పోలీస్ శాఖలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో పెద్ద పులి సంచారం ప్రజల్లో కలకలం రేపు తుంది. గత 20 రోజులుగా తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించిన పెద్దపులి ప్రస్తుతం కాకినాడ జిల్లా శంఖవరం మండలం లోనికి ప్రవేశించింది. దీని ప్రయాణం అటవీ ప్రాంతాలలో తిరుగుతూ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి, కామరాజుపేట ప్రాంతాల నుండి పోలవరం జిల్లా గంగవరం మండలం లో ప్రవేశించి ఆలా ఏలేరు ప్రాజెక్టు ప్రాంతంలో సంచరిస్తూ ఏలేశ్వరం మండలం కంబాలపాలెం మర్రి వీడు పరిమితడక ప్రాంతాలలో ప్రవేశించింది. ఆయా ప్రాంతంలో సంచరించి చేను మాకాల్లో ఆవులను గేదెలను చంపి అనంతరం రాజోవమ్మంగి మండలం బొర్నగూడెం అటవీ ప్రాంతంలో ప్రవేశించింది. అనంతరం ఆ ప్రాంతంలో నుంచి ప్రత్తిపాడు మండలం లోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఆ పెద్దపులి శంఖవరం మండలం అటవీ ప్రాంతమైన అచ్చంపేట , జి.కొత్తపల్లి,గొంది తదితర గ్రామాల మధ్య నుంచి కొండేపూడి చెరువు పరిసరాల్లో పులి మకాం వేసినట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. ఆ పరిసర ప్రాంతంలో ఉన్నా జి .కొత్తపల్లి గ్రామానికి చిన సత్తిబాబు మకాం లో ఉన్న అవు పై దాడి చంపేసింది అని అటవీ రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం అందింది. ఆ ఆవు కళేబరాన్ని పక్క పొలాల్లోకి లాక్కెళ్లిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని అధికారులు గమనించారు. ఆ పెద్దపులి చంపిన ఆవుని సుమారు 200 మీటర్లు లాక్కెళ్లిన ఆనవాళ్లు అధికారులు గుర్తించారు. ఆ ప్రాంతంలో చెరువులు, సరుగుడు తోటలు, వ్యవసాయ క్షేత్రాల వద్ద పులి సంచరించడం తో రైతుల్లో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు .అటవీ శాఖ అధికారులు, స్థానిక అధికారులు పరిస్థితిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాన్నిబంధించేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. నాగార్జునసాగర్, నల్లమల అడవుల నుంచి బోన్లను సిబ్బందిని ఈ ప్రాంతానికి అధికారులు రప్పించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాలకు వెళ్లే రహదారులు అటవీ శాఖ, పోలీస్,రెవెన్యూ శాఖ అధికారులు తాత్కాలికంగా మూసి వేశారు. ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల రాకపోకలపై నియంత్రణ కల్పించి భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేసారు. పులిని బంధించేందుకు ప్రత్యేక బృందాలతో అధికారులు కృషి చేస్తున్నారు. పులిని బంధించేందుకు ప్రత్యేక చర్యలను అధికారులు తీసుకుని డోన్ల సహాయంతో పులి సంచరించే జాడలను ఎప్పటికప్పుడు అటవీశాఖ నిర్వహిస్తుంది. పులిని సురక్షితంగా బంధించి ప్రయత్నాల్లో అధికారులు నిమగ్నమై ఉన్నారు.పులిని సురక్షితంగా బంధించే వరకు ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక ప్రజలు, రైతులు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## రానున్న రోజుల్లో నైపుణ్య విద్యదే పై చేయి

**- సమగ్ర శిక్షా ఏపీసీ సుభాషిణి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** విద్యార్థులకు నైపుణ్య విద్య తో మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ ఎస్ సుభాషిణి అన్నారు. స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో వృత్తి విద్యా కోర్సు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు నైపుణ్య విద్య (స్కిల్ ఎద్యుకేషన్ ) పై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. నైపుణ్య విద్య ఆవశ్యకత గురించి చర్చించారు. ఈ సందర్భంగా 21మంది ఒకేషనల్ టీచర్ లకు టాబ్ లు అందజేశారు. గతంలో 70మందికి టాబ్ లు అందజేశారని జీసీడీఓ ఎస్తేర్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో 99మంది ఒకేషనల్ టీచర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్చి 16 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.
- జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండు కంట్రోల్ రూమ్ 9491395377 నెంబరుకు సమస్యలు ఉంటే విద్యార్థులు ఫోను చెయ్యాలి.
- జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ



**ఏలూరు, మార్చి14(మనసులో మాట)..** స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన జిల్లా పదవ తరగతి పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై పాత్రికేయులు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 24,019 విద్యార్థులకు 133 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అపోస్ పరీక్షలకు 803 మంది విద్యార్థులకు 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9:30 గంటలు నుండి 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తెచ్చేలా పరీక్షలు నిర్వహణ అధికార్లుకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగు, పేపర్ పరీక్ష పత్రాలు లీకేజీ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఫలితాలు రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచేలా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించామని, సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని, 9491395377 నెంబరుకు ఫోను చేసి విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు కలిగినా తెలియ చెయ్యాలన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. స్టోరేజీ పాయింట్స్ 31, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు 133, డిపార్ట్మెంటు అధికారులు 133, అదనపు డిపార్ట్మెంటు అధికారులు 02, ఫ్లయింగు స్క్వాడ్లు 06, సి సెంటరు రూటు ఆఫీసర్లు 20 నియమించామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక 8 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

# ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి..

**- పదో తరగతి విద్యార్థులకు డాక్టర్ ఖండవల్లి లక్ష్మి సూచన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వాటిని వినియోగించుకుని విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర, తెలంగాణ) మహిళా చైర్ పర్సన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి సూచించారు. దివాన్ చెరువు ఎస్డీఎస్ఎం జెడ్పీపీ హైస్కూలు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఆమె పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యావశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. బాల బాలికలు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఫీజు రీఎంబెర్స్మెంట్ పథకం అమలు చేస్తున్నారని, అలాగే బుక్స్ స్టేషనరీ, కాస్మోటిక్స్, క్రీడా పరికరాలు అందించి విద్యార్థినులను ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సహిస్తున్నారని వివరించారు. విద్యార్థులు వీటిని వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ విద్యార్థుల చదువుకు ప్రతిబంధకంగా మారిందని, దానిని నివారించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 13 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించకుండా నివారించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల16 నుంచి పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు ఖండవల్లి లక్ష్మి ఆల్ ది బెస్ట్ చెప్పారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫిబ్రవరి 22న హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఆదర్శ కళా నిలయం సంస్థ "స్వర్ణ నంది" అవార్డుతో సత్కరించారని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు తనకు 11 అవార్డులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ లపై ఆకస్మిక తనిఖీలు




**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 14;** ఎల్పిజి గ్యాస్ సక్రమంగా లభించడం లేదంటూ జిల్లాలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో శనివారం రెవిన్యూ అధికారులు గ్యాస్ ఏజెన్సీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ ఆదేశాల మేరకు పెద్దాపురం తహశీల్దార్ వెంకటలక్ష్మి పట్టణ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీలను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఓటిపి ఆధారంగా మాత్రమే వినియోగదారులకు గ్యాస్ సర్ఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఏజెన్సీలపైన, గ్యాస్ డెలివరీ సిబ్బందిపై కూడా చర్యలు తప్పవని వెంకటలక్ష్మి హెచ్చరించారు. సామర్లకోటలో తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పట్టణ పరిధిలోని వివిధ గ్యాస్ ఏజెన్సీలను సందర్శించి, గ్యాస్ పంపిణీ రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బుకింగ్ ఆధారంగా గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ ఆదేశాల మేరకు గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎల్పిజి గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికి బుకింగ్ ద్వారా గ్యాస్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలో అధికారులు తనిఖీలు చేపట్టడంతో పట్టణ పరిధిలోని కొందరు వ్యాపారులు ఉలిక్కిపడ్డారు.

# కార్యకర్తలకు బలం .. ధైర్యం .. జనసేన

**- మానవతా దృక్పథం కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్**
**- జన సైనికులు, వీర మహిళలు పార్టీకి అండగా నిలవాలి**
**- రాయలంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే అంజిబాబు**
**- మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**




**భీమవరం, (మనసులో మాట) మార్చి 14 :** కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి, కార్యకర్తల కోసం బలంగా నిలబడే నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం రాయలంలో పట్టణ కార్యదర్శి పత్తి హరివర్ధన్ ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే అంజిబాబు ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. నైతిక విలువలు, గొప్ప మానవతా దృక్పథం కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ తో కలిసి పని చేయడం అదృష్టమన్నారు. నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పార్టీకి అండగా నిలవాలన్నారు. అన్ని దానాలకెల్ల రక్తదానం ఎంతో గొప్పదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ఒకరి ప్రాణాలను కాపాడివారు అవుతామన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగన్నాథపురం రాజకీయ సమీకరణలో

# కార్మిక సంఘాల ప్రభావం

**దుగ్గిన బాబ్జి జనసేన కండువా ధరించడంతో కింగ్ మేకర్ గా జనసేన పార్టీ ఎదుగుతుంది...**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** జగన్నాథపురం రాజకీయ సమీకరణాల్లో కార్మిక సంఘాల ప్రభావం ఎంతగానో ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక నాయకత్వం కీలకంగా మారుతున్న వేళ జిల్లా లారీ యూనియన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జీ పాత్ర మరోసారి చర్చనీయాంశమవుతోంది. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక జగన్నాథపురం నూకాలమ్మ తల్లీ ఆలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

సేవా కార్యక్రమాలతో జనసేన ఆవిర్భావ దినోత్సవం

జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా సమాజ సేవే రాజకీయాల లక్ష్యమనే భావనతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించారు. స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, యువత, కార్మిక వర్గాలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. జిల్లా లారీ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్న దుగ్గన బాబ్జీకి కార్మిక సంఘాల్లో ఉన్న పట్టు రాజకీయంగా కీలకంగా భావిస్తున్నారు. ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే వేలాది కార్మికులతో ఆయనకు ఉన్న అనుబంధం స్థానిక రాజకీయాల్లో ప్రభావం చూపే అంశంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. జగన్నాథపురం వంటి ప్రాంతాల్లో కార్మిక వర్గాల ఓటు ప్రభావం గణనీయంగా ఉండటంతో, ఈ వర్గాలను సమన్వయం చేయగల నాయకత్వం రాజకీయ పార్టీలకు కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో బాబ్జీ జనసేన పార్టీకి బహిరంగంగా మద్దతు ప్రకటించడం స్థానిక రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అంశంగా మారింది. భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుగ్గన బాబ్జీ, జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ వైపు వస్తున్నారని తెలిపారు. జగన్నాథపురం ప్రాంతంలో సుమారు 1200 మందికి కొత్తగా క్రియాశీలక సభ్యత్వం కల్పించామని వెల్లడించారు. సేవా కార్యక్రమాలు ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతరం కొనసాగుతాయనీ సమాజానికి అవసరమైన సేవ చేయడం మా బాధ్యత ని దుగ్గన బాబ్జీ పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకుడు వరదా దొరబాబు మాట్లాడుతూ జగన్నాథపురం రాజకీయంగా ప్రభావం చూపే ప్రాంతమని, ఇక్కడ దుగ్గన బాబ్జీ వంటి నాయకుడు జనసేనకు అండగా నిలవడం పార్టీకి బలాన్నిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకపోయినా పరోక్షంగా అనేక రాజకీయ పరిణామాల్లో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా బాబ్జీకి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. స్థానిక రాజకీయాల్లో గతంలో ఆయన పరోక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కూడా దోహదపడ్డారని రాజకీయ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. కార్మిక సంఘాలు, లారీ యూనియన్, స్థానిక ప్రభావశీల వర్గాలను సమన్వయం చేసి ఎన్నికల సమయంలో కీలకంగా పనిచేసిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందని అంటున్నారు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడై జనసేన కండువా కప్పుకున్న దుగ్గన బాబ్జీ, ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించుకోవడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం

కార్మిక సంఘాల మద్దతు, ట్రాన్స్పోర్ట్ రంగంలో ఉన్న నెట్వర్క్ స్థానిక నాయకత్వంపై ప్రభావం కలిగించే ఈ మూడు అంశాలు కలిస్తే జనసేన పార్టీకి జగన్నాథపురం ప్రాంతంలో గట్టి బలం ఏర్పడే అవకాశముందని చెబుతున్నారు. జనసేన పార్టీకి స్థానికంగా బలమైన కేడర్ నిర్మాణం అవసరమని, ఆ లోటును దుగ్గన బాబ్జీ వంటి నాయకులు భర్తీ చేయగలరని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న రోజుల్లో జగన్నాథపురం ప్రాంతంలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడేలా పనిచేస్తామని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే గతంలో పరోక్షంగా రాజకీయ విజయాల్లో పాత్ర పోషించిన దుగ్గన బాబ్జీ ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి రావడం స్థానిక రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అంశంగా మారింది. కార్మిక సంఘాల సమన్వయంతో జనసేన పార్టీ విజయానికి మార్గం సుగమం చేయగల కింగ్ మేకర్ గా ఆయన ఎదుగుతున్నారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.



## నూతన పెట్రోల్ బంక్ పంపించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

**ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 14.** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన నయారా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ముమ్మిడివరం మ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముమ్మిడివరంలో ప్రముఖ న్యాయవాది పిన్నింటి రామతీర్ధ కుమార్తెలు పి.నివేదిత శ్రీనివాస్, డాక్టర్ నిమ్మకాయల నిరుపమ రామమూర్తి ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ నయారా పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యత విషయంలో రాజీ పడకుండా, పర్యావరణ అనుకూల ఇంధనం అందించే దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే బుచ్చిబాబు నిర్వాహకులకు సూచించారు.నయారా ఆధ్వర్యంలో ముమ్మిడివరంలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, నాయకులు గుద్దటి జమ్మి, పెన్మత్స జగ్గప్ప రాజు, చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు, తాడి నరసింహరావు తో పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 14:** మండల పరిధిలోని జార్జిపేట ఎం ఎల్ కె నగర్ లోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరెస్పాండంట్ శ్యామల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గంగవరం చర్చి ఫాదర్ రాజేంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలమైన వాతావరణంలో మంచి ఆహ్లాదకరంగా విద్యను అభ్యసించడంతోపాటు అనేక రకాలైన కార్యక్రమాలతో చిన్నారులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. సేవా దృక్పథంతో నర్వహిస్తున్న ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ విజయభారతి ఉపాధ్యాయులు యాన్, జూలీ నిషా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ ను తనిఖీ చేసిన... కాకినాడ ఆర్టీవో ఎస్ మల్లిబాబు



**కాకినాడ( మనసులో మాట) మార్చి 14..** కాకినాడ స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ గ్యాస్ బాటిలింగ్ యూనిట్ ను శనివారం కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.మల్లిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ పంపిణీకి సంబంధించి ఇబ్బందులు సమర్థంగా ఎదుర్కొనేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ డివిజన్లో గల గ్యాస్ కంపెనీ లలో పంపిణీకి సంబంధించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ నందు రోజుకు 50 నుంచి 60 టన్నులు గ్యాస్ బాటిలింగ్ యూనిట్ సిలిండర్లు ఫీలింగ్ ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు సప్లై జరుగుతుందని, ఈ ప్రక్రియ లో ఏవిధమైన ఆటంకం లేకుండా వాణిజ్య మరియు గృహ అవసరాలకు గ్యాస్ ఫిల్లింగ్ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి, వివరాలు ఆరా తీశారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంట అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు. తదితర రెవెన్యూ సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

**ఏలేశ్వరం ఎంఈఓ బి అబ్బాయి**

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 14..** మార్చి 16 తేది నుండి ఏప్రిల్ 1 వ తేది వరకు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలుజరుగుచున్నవని ఏలేశ్వరం ఎం ఈ ఓ బి అబ్బాయి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏలేశ్వరం మండలంలో అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్త చేసినట్లు ఆయన చెప్పారు.ఏలేశ్వరం మండలం లో ఆరు రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, ఒక ఓపెన్ టెన్త్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

రెగ్యులర్ ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏలేశ్వరం

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఏలేశ్వరం. భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ఏలేశ్వరం . శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ఏలేశ్వరం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ సెంటర్, లింగంపర్తి . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి సెంటర్, లింగంపర్తి. ఓపెన్ 10 వ తరగతి సెంటర్

ప్రభుత్వ ఉన్నత పాఠశాల బి బ్లాక్, ఏలేశ్వరం . రెగ్యులర్ ఆరు పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 982 మంది విద్యార్థులు, ఓపెన్ టెన్త్ కేంద్రంలో 160 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తారని తెలిపారు. ఏలేశ్వరం మండలంలో మొత్తము 1142 మంది పరీక్షలకు హాజరగు చున్నారని పరీక్ష సమయం ఉదయం. 9.30 నుండి 12.45 వరకు జరుగు తుందన్నారు .

విద్యార్థులు ఓ ఎం ఆర్ షీట్స్ పూర్తి చేయాల్సి ఉన్నందున ఒక గంట ముందుగా అనగా ఉదయం 8.30 గం.లకు పరీక్ష కేంద్రానికి హాజరు కావలెనని తెలిపారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు అనుసరించి అన్ని పరీక్ష కేంద్రాలలో డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్, ఎలెక్ట్రిఫికేషన్, శానిటేషన్, వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల సదుపాయాలు కల్పించుట జరిగిందన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మండపేట నుండి పార్టీ పరిశీలకులుగా కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు

### అభినందించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**మండపేట (మనసులో మాట ) మార్చి 14..** మాజీ ముఖ్యమంత్రి, వైయస్అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు మండపేట నియోజకవర్గం నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా కర్రి పాపారాయుడు , తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా దూలం వెంకన్నబాబు నియమితులైన సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వారిని అభినందించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పిల్లా వీరబాబు నియమితులైన సందర్భంగా వీరిని మండపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. దుస్సలువాలతో సత్కరించారు. పార్టీ విజయానికి ఆయా నియోజకవర్గాల్లో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపేట రూరల్ మండల వైసిపి పార్టీ ప్రెసిడెంట్ అడబాల బాబ్జి, టౌన్ వైసిపి ప్రెసిడెంట్ పిల్లి శ్రీను, మాజీ ఏ ఏం సి చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, పార్టీ నాయకులు అద్దంకి రమణ, పోతుల దుర్గాప్రసాద్, యరమటి వెంకన్నబాబు, వాసిరెడ్డి అర్జున్, తిరుసుల శ్రీనివాస్, వనం నారాయణ, రామకృష్ణ, మందపల్లి రవి, తణుకు అశోక్, బందెల సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### హోంమంత్రి ఇలాఖాలో

## ఆడపిల్లలకు రక్షణ ఎక్కడ?

### - వర్ధినీడి సుజాత ధ్వజం



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 14..** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేటలో ఒక పాఠశాల విద్యార్థినిపై జరిగిన అమానుష ఘటనపై కాకినాడ జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత తీవ్రంగా స్పందించారు.

దల్లి సాయిచంద్ అనే యువకుడు బాలికను ప్రేమ పేరుతో వేధించి, లాడ్జికి తీసుకెళ్లి అశ్లీల వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. బాధితురాలు నాలుగు రోజుల క్రితమే ఫిర్యాదు చేసినా, హోంమంత్రి నియోజకవర్గం కావడంతో పోలీసులు ఈ విషయాన్ని తొక్కిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వంలో మహిళల భద్రతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, తన సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటన జరగడంపై హోంమంత్రి అనిత రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని సుజాత డిమాండ్ చేశారు.

### ముస్లిం సోదరులతో తన తండ్రికి ఉన్న

## అనుబంధాన్ని కొనసాగిస్తాం

### - వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** రాజమహేంద్రవరంలో ముస్లిం సోదరులతో తన తండ్రి, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావుకి ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తామని రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా ప్రకటించారు. శుక్రవారం రాత్రి స్థానిక ఆనంద్ రీజెన్సీలో జక్కంపూడి ఫౌండేషన్ తరపున వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన నేత జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఆత్మీయ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజా మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో తమ తండ్రి జక్కంపూడి రామ్మోహన్ కి ఉన్న అనుబంధాన్ని ఆయన కుమారులుగా మేము కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఏదో రాజకీయ ప్రయోజనాలను ఆశించి కాకుండా, ముస్లింలతో ఉన్న అనుబంధాన్ని కొనసాగించడానికి వీటిని కొనసాగిస్తున్నామన్నారు. ముస్లీంలంతా తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి తమ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్క ముస్లింపైన ఉండాలన్నా రు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు వివాదాలు, యుద్ధాల్లో అట్టుడుగుతున్న సమయంలో మత సామరస్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందు అందిస్తున్నామని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ముస్లింలతో అన్నదమ్ముల మాదిరిగా మెలగుతూ ఈ అనుబంధాన్ని ఇలాగే కొనసాగిస్తామని ప్రకటించారు. తన తమ్ముడు జక్కంపూడి గణేష్ ఉదయం నుంచి ముస్లిం సోదరులతో పాటు రంజాన్ ఉపవాస దీక్ష చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ యువ నేత జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ నాలుగైదు దశాబ్దాలుగా రాజమహేంద్రవరంలో ముస్లింలకు, తమ కుటుంబానికీ ఎంతో అనుబంధం ఉందన్నారు. అదే అనుబంధాన్నీ, ఆత్మీయతను కొనసాగిస్తామన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో కోటి రూపాయలతో ఈద్గా, ఇనగంటి వారి పేటలో రూ.70 లక్షలతో షాదీఖానా నిర్మాణం సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రాజా హయాంలో నిర్మాణం చేయడం సంతోషదాయకం అన్నారు. ముస్లింలకు తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. వందలాదిగా తరలివచ్చిన ముస్లింలతో కలిసి రంజాన్ ప్రార్థనల్లో రాజా సోదరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు, అల్పాహారం, భోజనాలు స్వయంగా వడ్డించారు. రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్ తో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

### ఎల్పిజి గ్యాస్ గృహ వినియోగదారులకు సరఫరాలో

## డీలర్లు కీలక పాత్ర పోషించాలి

### - కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 14:** ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాలకు మాత్రమే సరఫరా చేయాలని ఇతర రంగాలకు మళ్లింపును నిలుపుదల చేయాలని డీలర్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థాని కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశం లో గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ డీలర్లు గృహ వినియోగదారులకు సరఫరా లో కీలక భూమిక పోషించాలని ప్రస్తుతం ఉన్న న్రా+ సరఫరా పరిస్థితి గురించి మీ అందరికీ బాగా ఆకలింపు చేసుకుని ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ముందుగా దేశీయ న్రా+ కి ఖచ్చితంగా కొరత లేదని స్పష్టం చేశారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తమ యూనిట్ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలు పానిక్ బుకింగ్‌లో పాల్గొన వద్దని సూచించాలన్నారు. ఈ రకమైన పానిక్ బుకింగ్ కృత్రిమ కొరతకు దారి తీస్తుందన్నారు. గృహ అవసరాలకు కొరత లేదని మరియు పానిక్ బుకింగ్‌ను కూడా నివారించాలని సూ చించారు. ప్రభుత్వం గృహ రంగానికి న్రా+ నిరంతరాయంగా సరఫరా చేయడానికి కట్టుబడి ఉందన్నారు.జిల్లా సంక్షేమ శాఖల హెచ్ఓడీలకు ఎల్పిజి నిరంతరాయంగా సరఫరా చేయబడు తుందని కలెక్టర్ భరోసాని ఇచ్చారు. సంక్షేమ శాఖలు డిఎస్ఓతో సమన్వయం చేసుకోవాలని మిడ్-డే-మీల్ పథకాలు మరియు అంగన్వాడీ పథకాలకు న్రా+ సిలిండర్ల నిరంతర సరఫరా జరుగుతుంద న్నారు .ఐజూ మరియు ౯ాణ ×జణూ ఞూూతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఆరోగ్య సంరక్షణ రంగానికి కూడా సరఫరా లు కొనసాగుతాయన్నారు. ఐవీనూ, ఞజనూ మరియు ఆరోగ్యశ్రీ సమన్వయకర్త అన్ని ఆసుపత్రులు సంబంధిత సంస్థలకు సందేశం వెళ్లాలన్నారు. అన్ని పనులు సజావుగా జరగడానికి వీలుగా కలెక్టరేట్‌లో 9441692275 ఫోన్ నంబర్‌తో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింద న్నారు.ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు పనిచే స్తుందన్నారు. వినియోగ దారులు ఈ నంబర్‌కు కాల్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయ వచ్చునన్నారు. ఎల్పిజీ సేల్స్ అధికారులు వారంలో రెండు రోజులు జిల్లాలో పర్యటించి, న్రా+ ఏజెన్సీలను విస్తృతంగా తనిఖీ చేసి, ఉల్లంఘనను గమనించిన చోట చర్యలు తీసుకోవాలన్నారు.హోటళ్ళు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు మరియు పెద్ద క్యాటరింగ్ సంస్థలకు రోజువారీ తనిఖీలు నిర్వహించాలని, డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గమనించినట్లయితే, వాటిని స్వాధీనం చేసుకుని 6ూ కేసులు నమోదు చేయాలన్నారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వా డీలను సందర్శించి వారిలో విశ్వాసాన్ని నింపాలన్నారు .

గృహ న్రా+ సిలిండర్లను వాణిజ్య రంగానికి మళ్లించడం ఖచ్చితంగా నిషేధించబడిందన్నారు.పౌర సరఫరాలు మరియు లీగల్ మెట్రాలజీ అధికారు లతో కూడిన బృందాలు, అన్ని రకాల ఆహార తయారీ వ్యాపార సంస్థలను తీవ్రంగా తనిఖీ చేసి అవసరమైన చోట కేసులను బుక్ చేస్తాయ న్నారు.ఈ విషయంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. తనిఖీల సమయంలో ఏమైనా శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరిస్తారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేయబడుతుందని స్పష్టంగా సూచించాలన్నారు. న్రా+ డీలర్లు ఆన్‌లైన్ బుకింగ్ కస్టమర్లకు మాత్రమే న్రూ ద్వారా రక్షించబడిన డెలివరీలకు సరఫరా చేయాలని నిర్ధారించారన్నారు భయాందోళనలను నివారించడానికి పట్టణ, గ్రామీణ వినియోగదారులకు 2 బుకింగ్‌ల మధ్య 25 రోజుల పరిమితి ఉందన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ గ్యాస్ సక్రమంగా పంపిణీ కాబడేలా పోలీస్ శాఖ తనవంతు పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు అధికా రులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో అన్నదాత సంక్షేమానికి అండ...

## రైతు సంక్షేమానికి పెద్దపీట...

### ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు....



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చ్ 14..** అన్నదాత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా, సుభిక్షంగా ఉంటామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత నగదు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని పట్టని ప్రభుత్వాలు చరిత్రలో ఇంతవరకు నిలవలేదని, గత వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పక్కన పెట్టిందన్నారు. అందుకే 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమీతం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేడు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకి అవసరమైన అన్ని అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులను విడతలు వారీగా ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ.6,309 కోట్లు జమ చేయటం జరిగిందన్నారు. ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతీ రైతు అక్కౌంట్ లో రూ.6000/-లు వేస్తున్నారన్నారు. పీఎం కిసాన్ క్రింద ఏడాదికి రూ.6 వేలు అందిస్తుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000/-లు ఇచ్చి రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద ఏడాదికి ఒకే దఫాలో రూ.12,500/-లు ఇస్తామని హామి ఇచ్చి 3 దఫాల్లో కలిపి రూ.7,500/-లు మాత్రమే చెల్లించారని, కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కూడా తమ ఖాతాల్లో వేసుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి లోనైనా ప్రాజెక్టులు నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి చివరి ఎకరా వరకు నీరు అందిస్తుందన్నారు. ఇప్పటికే కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకొచ్చి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు కల్లంలో ధాన్యం అమ్మగానే 24 గంటల్లో నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పీఎంపీలకు ప్రథమ చికిత్స పై శిక్షణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ డాక్టర్ గోగినేని తరుణ్ అనుమతితో గ్రామీణ వైద్యులకు (పీఎంపీ) ప్రథమ చికిత్సపై శనివారం స్థానిక రెడ్ క్రాస్ భవనంలో శిక్షణ ఇచ్చారు. ఈ ప్రథమ చికిత్స శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ కామిరెడ్డి వెంకట రమణ, జిల్లా కోశాధికారి డాక్టర్ జీ మహాలక్ష్మి లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రథమంగా వైద్య సేవలందించే పీఎంపీలకు ప్రథమ చికిత్స శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలా ఎప్పటికప్పుడు అవగాహన పొందటం ద్వారా ప్రజలకు మరింత ఎక్కువగా సేవలందించవచ్చని తెలిపారు. ఎవరికైనా ఏదైనా అపాయం జరిగినప్పుడు నిపుణుల వైద్యం అందే వరకూ తాత్కాలికంగా చికిత్స అందించేందుకు ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు పీఎంపీ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, బోను రామకృష్ణ, ఎస్కే రహమాన్ షరీఫ్, ఆర్ సూర్యనారాయణ, ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ సత్యనారాయణ (చంటి), డీఎఫ్ఓ గోపీకృష్ణ, పద్మలతో పాటు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు.

### విద్యార్థుల జీవితాలకు

## దిశా నిర్దేశం తల్లిదండ్రులే

### - భాష్యం ప్రిన్సిపల్



**రాజోలు మార్చి 14 మనసులోమాట:** విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం తల్లిదండ్రులేనని భాష్యం ప్రిన్సిపల్ వి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం భాష్యం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐదో తరగతి, యు.కే.జి. విద్యార్థుల గ్రాడ్యుషన్ డే వేడుకలు నిర్వహించారు. ఐదో తరగతి విద్యార్థులు పట్టా అందుకుని ఆరో తరగతిలో ప్రవేశిస్తున్న విద్యార్థులు, యు.కే.జి. విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఒకటో తరగతిలో ప్రవేశిస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం తల్లిదండ్రులేనని తల్లిదండ్రులను గౌరవించలన్నారు. విద్యార్థి జీవితంలో ఒక మెట్టును ఎక్కారనే ఉత్సాహంతో బాగా చదివి, మంచి ఉత్తీర్ణత సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించే మార్గం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్ చార్జి జె. వి. శ్రీనివాస్, ఛామ్స్ ప్రిన్సిపల్ కె.ప్రియసుధ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### జనసేన వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా...

## విద్యార్థులకు భోజన ఏర్పాటు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** జనసేన పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా దిశ కమిటీ సభ్యులు నందమూరి వీర వెంకట వినోద్ ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనలతో ఎస్. అచ్చుతాపురం శివారు జనచైతన్య వంతెన వద్ద ఉన్న ప్రజా విద్యాలయం లో చిన్నారులకు భోజన వసతిని కల్పించారు. శనివారం ఈ భోజన కార్యక్రమాన్ని వినోద్ ప్రారంభించి పాఠశాలకు సౌకర్యాలు ఏర్పాటుకు తమ వంతు సహాయం అందిస్తానని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఇబ్బందులు ఉంటే వాటిని ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని విద్యాలయ సిబ్బందికి చెప్పారు. పేద చిన్నారులకు ఉచిత విద్య అందడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు భోజనం, చాక్లెట్, బిస్కెట్లు, పండ్లను వినోద్ అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాసిరెడ్డి సతీష్, అడబాల రాజేంద్రప్రసాద్, సౌజన్య, పబ్బినీడి శీను, బుల్లెట్ భగవాన్, దేవు మహేష్, ప్రధానోపాధ్యాయిని ఏ సత్య భవాని, పాఠశాల కరస్పాండెంట్ . రామకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయుని సిహెచ్ సూర్యకుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**అయినవిల్లి (మనసులో మాట) మార్చి 14 :** కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అభివృద్ధిని చేరువచే యడంలో జనసేన పార్టీ కీలక భూమిక పోషిస్తుందని ఆ పార్టీ నాయకులు మద్దా చంటిబాబు అన్నారు. శనివారం అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మద్ద చంటిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం మద్దాసంటి బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో చొరవచూపి ప్రజలు మన్ననలు పొందుతున్నారన్నారు. పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేస్తున్న అభివృద్ధి జనసేన పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలోనూ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే చేస్తున్న కృషికి నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చిరాజు ఎంపీటీసీ గుర్రాల రమాదేవి మండల వైస్ ప్రెసిడెంట్ అడపా నాగభూషణం తోలేటి ఉమ విళ్ళ గోపి జన సైనికులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎటపాక( మనసులో మాట) మార్చి 14:** ఎటపాక మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని స్థాపించిన పార్టీ జనసేనఅని పార్టీ ఈ రోజుకి ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తిచేసుకుని 13 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు జనసేన పార్టీ ముఖ్య పాత్ర పోషిస్తుంది అన్నారు. అయితే పంచాయతీరాజ్ శాఖలో మరియు తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యల వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పట్ల నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుంది అని తెలియజేశారు.అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారసు గంగాధర్, కొమ్ము వెంకట్,రాపోలు కుమార్ స్వామి , గోడేటి నాగరాజు,గుంజ రాజు,బండి రామ్ ప్రసాద్,తేనె చిన్న వెంకన్న, బొడ్డు ఆనంద్,ఎడ్ల లోకేష్,జెట్టి కృష్ణ,ఓబినేని శివ కృష్ణ , కోరుకొండ ధనరాజ్, పర్సిక వీర్రాజు,కోళ్ళు రామ్,పంతటిఆంజనేయులు, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం..

- ఎం.ఈ.ఓ. కే.తాతారావు...



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 14..** కపిలేశ్వరపురం మండలంలో ఈ నెల 16 నుండీ ప్రారంభం అయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూరయ్యాయని మండల విద్యా శాఖధికారి కే. తాతారావు శనివారం విలేకర్లకు తెలిపారు. మండలం లో మొత్తం 482 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ ఈ సందర్భంగా తెలిపారు. వీరిలో 373 మంది ప్రభుత్వ, 109 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. అంగర హైస్కూల్లో 316 మంది, కపిలేశ్వరపురంలో 142 మంది పరీక్షలు రాస్తారని, వాకతిప్ప జడ్పీ హై స్కూల్ కు చెందిన 24 మంది విద్యార్థులు కె. గంగవరం మండల కేంద్రంలో పరీక్షలకు హాజరవుతారని ఆయన వివరించారు.

## నిరాడంబరంగా మార్గాని జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** నీతి, నిజాయితీ, సున్నిత స్వభావంతో రాజకీయాల్లో తన మార్కును పదిలం చేసుకున్న ఏపీఐఐసీసీ డైరెక్టర్, శ్రీ వీర హనుమాన్ నర్సరీ అధినేత మార్గాని సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం నిరాడంబరంగా జరిగాయి. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలో మార్గాని అతిథి గృహం వద్ద అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అభిమానులు నియోజవర్గంలో పలు చోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రూరల్ మండలం లోని నామవరం మానవీయ ఆశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు అన్న, వస్త్ర దానం చేశారు. వారి మధ్య మార్గాని కేక్ కట్ చేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కడియం, కడియపులంక, దుల్ల, మురమండ, జేగురుపాడు పొట్టిలంక, వీరవరం, వేమగిరి, గుబ్బల వారి పాలెం తదితర గ్రామాల నుండి పలువురు కూటమి నాయకులు మార్గాని అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ నేతగా, సామాజిక వేత్తగా మార్గాని కడియం మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పలువురు కొనియాడారు. మార్గాని ట్రస్టు ద్వారా హరిహర క్షేత్రానికి కోట్లాది రూపాయల విలువైన భూమి ఇవ్వడం, నిరుపేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా కడియపుపు లంకలో కల్యాణ మండపం నిర్మాణం చేపట్టడం వంటి బృహత్తర కార్యక్రమాలు మార్గాని చేపట్టారన్నారు. ఎంపీపీగా మార్గాని హయాంలో కడియం మండలంలో నభూతో న భవిష్యత్తుగా అభివృద్ధి చేశారన్నారు.

# దళితులపై దాడి కేసులు విచారించకుంటే ఆమరణ దీక్ష

- కక్ష సాధింపు కేసులే విచారణ చేస్తారా?- దళితులపై దాడి కేసులు ప్రభుత్వానికి పట్టవా?

- ప్రభుత్వానికి లోక్‌సభ మాజీ సభ్యుడు జీవీ హర్షకుమార్ అల్టిమేటమ్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు కేసులకు ఇస్తున్న ప్రాధాన్యత గత ప్రభుత్వంలో దళితులపై జరిగిన కేసులపై ఎందుకు ఇవ్వడం లేదని లోక్‌సభ మాజీ సభ్యుడు జీవీ హర్షకుమార్ ప్రశ్నించారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధింపులకు గురిచేసి ఆయన మరణించేలాగా చేశారని, మాస్ పెట్టుకోలేదని వెలిచర్ల కిరణ్‌కుమార్ అనే యువకుడిని లాకప్ డెత్ చేశారని గుర్తు చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయని, వాటిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎందుకు విచారణ జరిపి దోషులను శిక్షించడం లేదని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో మీ పార్టీ కార్యాలయాలు, మీ ఇళ్ళపై జరిగిన దాడుల కేసులను విచారణ జరిపిస్తున్నారని, రాజకీయంగా కక్ష సాధించే కేసులను మాత్రం పునః ప్రారంభించి విచారణ జరిపిస్తున్నారని, దళితుల కేసుల విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని ప్రశ్నించారు. వెలిచర్ల కిరణ్ కుమార్ కేసు లాకప్ డెత్ అని జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారణ చేసి అందుకు కారకులైన సీఐ, ఎస్సై, ఇతర పోలీసులపై 302 సెక్షన్‌లు కింద కేసులు నమోదు చేసి విచారణ జరపాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. డెడ్‌బాడీ డెలివరీ కేసును పునఃవిచారణ జరిపించడంలో చూపిస్తున్న ఉత్సాహం దళితుల కేసులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. అట్రాసిటీ కేసుల్లో నష్ట పరిహారం ఇచ్చేశామంటూ ఎస్పీ స్థాయి అధికారులు వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. నష్ట పరిహారం ఇస్తే సరిపోతుందా? నిందితులకు శిక్షలు వేసి బాధితులకు న్యాయం చేయారా అని ప్రశ్నించారు. దళితులపై జరిగిన దాడి కేసులను విచారించాలని కోరుతూ తాను అమరణ దీక్షకు దిగుతానన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాలయాల వద్ద జరిగిన తొక్కిసలాటలో అనేక మంది చనిపోయారని, కల్తీ పాలు, బాణా సంచా కేంద్రంలో అగ్నిప్రమాదంలో అనేక మంది చనిపోయారని, ఈ కేసులు నమోదు చేసి విచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

**డిప్యూటీ స్పీకర్ వైఖరి సరికాదు..**

ఆకివీడులోని పెదపేటలో ఆలయ నిర్మాణం విషయంలో స్థానికుల మనోభావాలకు వ్యతిరేకంగా ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు వ్యహరించిన తీరు సరికాదని హర్షకుమార్ అన్నారు. ఆ గ్రామంలో అధికంగా క్రైస్తవులు ఉండటం చేత అక్కడ రామాలయం కాకుండా స్థానిక ప్రజలకు ఉపయోగార్థం కమ్యూనిటీ హాలును నిర్మించాలని స్థానికులు కోరగా ఆలయాన్నే నిర్మిస్తామంటూ అక్కడ ఇరువర్గాల మధ్య గొడవకు కారణం కావడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. గత ప్రభుత్వాన్ని ఎస్సీలే గెలిపించారన్న కక్షతో సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.

**ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ అడ్డుకోవద్దు..**

ఈ నెల 24న స్థానిక లూథరగిరిలో ఏర్పాటు చేస్తున్న ప్రవీణ్ పగడాల సంస్మరణ సభను ప్రభుత్వం అడ్డుకోరాదని హర్షకుమార్ కోరారు. గత ఏడాది ప్రవీణ్ పగడాల మరణించిన చోట కొవ్వొత్తులు వెలిగించి, ప్రార్థనలు చేసే కార్యక్రమానికి వేలాదిగా క్రైస్తవ జనులు వచ్చారని, పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ అడ్డుకోలేకపోయారని గుర్తు చేశారు. శాంతియుతంగా నిర్వహించుకునే సంస్మరణ సభకు అడ్డంకులు పెట్టొద్దని కోరారు. ఇప్పటికే సంస్మరణ సభకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పమని, వాటిని సరిదిద్దుకుంటామని తెలియజేశామని, ఇప్పటి వరకు తమకు ఎటువంటి సమాధానం రాలేదన్నారు. ప్రవీణ్ పగడాల పోస్టు మార్టం రిపోర్టు గమనిస్తే ఆయన మద్యం సేవించలేదని, ఒంటిపై గాయాలు ఉన్నాయని వెల్లడి అవుతున్నాయన్నారు. ఇది ముమ్మాటికీ హత్యేనని, అయితే ఒక పాస్టర్ తాగుతూ వచ్చి రోడ్డు ప్రమాదానికి గురైనట్లుగా చిత్రీకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఈ కేసులో కౌంటర్ అఫిడవిట్ ఎందుకు సమర్పించలేకపోయారని ప్రశ్నించారు. ప్రవీణ్ పగడాల హత్య కేసులో మీ హస్తం ఉందా, కేంద్రం హస్తం ఉందా, ఆరఎస్ఎస్ వంటి సంస్థ హస్తం ఉందా అని నిలదీశారు.

**పునర్వికా లాంటి వారిని ప్రభుత్వమే ఆదుకోవాలి..**

అంతు చిక్కని వ్యాధుల బారిన పడి, కోట్ల రూపాయల వైద్య ఖర్చులయ్యే పునర్వికా వంటి వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని హర్షకుమార్ కోరారు. పునర్విక విషయంలో క్రౌడ్ ఫండ్ కార్యక్రమంలో రూ.10కోట్లు సమీకరించిన తర్వాత ప్రభుత్వం స్పందించిందని, ప్రతి సారి క్రౌండ్ ఫండ్ అనేది సాధ్యం కాదన్నారు. ఇలాంటి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వమే ముందుకు రావాలన్నారు. దీనిపై ప్రభుత్వమే ఒక పాలసీ తీసుకువచ్చే విధంగా ఎస్ఎంఎ స్క్రీనింగ్ పేరుతో ఉద్యమ కార్యక్రమాన్ని సోషల్ జస్టిస్ సంస్థకు చెందిన ప్రదీప్ చేపట్టారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రదీప్ మాట్లాడుతూ పునర్విక వంటి కేసుల్లో ప్రభుత్వమే స్పందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నుండి ఒత్తిడి తెచ్చే విధంగా ఎస్ఎంఎ స్క్రీనింగ్ నినాదంతో పోరాటం చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో జీవీ శ్రీరాజ్, జీవీ సుందర్, పెదపేట గ్రామానికి చెందిన ఎండీ ఇస్మయిల్, మత్త రాజ్‌కుమార్, రాజేష్‌కన్నా, డేవిడ్ మనోహార్, పీతల రాజు, గోపి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జాతీయ లోక్ అదాలత్‌లో మోటార్ ప్రమాద పరిహార కేసులు, సివిల్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, లేబర్ కోర్టు కేసులు, వినియోగ దారుల కోర్టు కేసులు రాజీ ద్వారా పరిష్కారం

- చెక్కుల అందజేత, పంపిణీ, అవార్డులు జారీ - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** కక్షిదారులు సామరస్యం, సంధి చేసుకునే నైజం కలిగి లోక్ అదాలత్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలని తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) ఛైర్మన్ గంధం సునీత సూచించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు మోటార్ ప్రమాద పరిహార కేసులు, సివిల్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, లేబర్ కోర్టు కేసులు, వినియోగదారుల కోర్టు కేసులు తదితర కేసులు మధ్యవర్తిత్వం ద్వారా విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. రాజీ కుదిరిన అనంతరం బాధితులకు మంజూరైన పరిహారానికి సంబంధించిన చెక్కులు, అవార్డ్ పత్రాలను న్యాయమూర్తుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను లోక్ అదాలత్ ద్వారా సామరస్య పూర్వకంగా, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా పరస్పర అవగాహనతో రాజీకి రావడం ద్వారా సమయం, ఖర్చు రెండూ, కోర్టుల విలువైన సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా రాజీ సాధ్యమయ్యే కేసులను గుర్తించి ఈ లోక్ అదాలత్ లో ఇరుపక్షాలను చర్చించి సమ్మతి లభించిన కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 47 బెంచ్‌లు ఏర్పాటు చేసి, కక్షిదారులకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన కేసులలో లబ్ధిదారులకు పరిహారాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

**పరిష్కారమైన కొన్ని కేసులు..**

పీడీజే కోర్టు పరిధిలోని ఎంవీఓపీ నెం. 275/2025 కేసులో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున బాధితులకు రూ.75 లక్షల పరిహారం మంజూరు చేయబడింది. అలాగే పీడీజే కోర్టులోని ఎంవీఓపీ నెం. 211/2022 కేసులో ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బాధితులకు రూ.39 లక్షల పరిహారం మంజూరైంది. అదే విధంగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు పరిధిలోని ఎంవీఓపీ నెం. 296/2025 కేసు చోళమండలం ఎంఎస్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీతో రాజీ కుదిరి రూ.55 లక్షల పరిహారం మంజూరు చేయడం ద్వారా పరిష్కారమైంది. పలు కేసుల పరిష్కారంలో సంబంధిత పిటిషనర్ కౌన్సెల్స్, ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సెల్స్ పరస్పర సహకారంతో మధ్యవర్తిత్వం విజయవంతమై బాధితులకు తక్షణ న్యాయం లభించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు వేగంగా పరిష్కారమవడం వల్ల బాధితులకు న్యాయం త్వరితగతిన అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు సూచించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం మాధురి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి, రాజమహేంద్రవరం జిల్లా కోర్టు పరిధిలో విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభనాద్రి శాస్త్రి, పలువురు న్యాయవాదులు, కక్షిదారులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న జనసేన

- మండపేటలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 14..** సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి జన సేన పార్టీ అవిశ్రాంతం పనిచేస్తుందని మండపేట టౌన్ జన సేన అధ్యక్షులు నామాల చంద్రరావు అన్నారు.

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండపేట పట్టణంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండపేట జన సేన ఇన్ ఛార్జ్ రాష్ట్ర నీటి సరఫరా అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ ఆదేశాలతో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యకర్తలకు స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామాల చంద్రరావు, జన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మన సతీష్ లు మాట్లాడుతూ

జనసేన పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి ప్రజల సమస్యల పరిష్కారానికి, పారదర్శక రాజకీయాలకు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజల మద్దతుతో మంచి పాలన సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు,

మండపేట టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, జన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు బొమ్మన సతీష్, పైడిమల్ల సతీష్, పొలమూరి విజయ, బండారు సతీష్, గండి రాజు, గెడ్డపు కిరణ్, జొన్నపల్లి వెంకటరమణ, నిమ్మ రమేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్లు పంపిణీ

**భీమవరం, (మనసులో మాట) మార్చి 14 :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దిరుసుమర్రు పాతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడైన నాగవర్థిరాజు భీమవరం మండల సమరసత సేవ ఫౌండేషన్ అధ్యక్షులు నక్కా రామోజీ కలిసి పరీక్ష ఫ్యాడ్లు అందజేసినారు. ఈ దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సుమారు 12 ఏళ్లుగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా పేద విద్యార్థులకు పుస్తకాలు ప్రతి సంవత్సరం ఫ్యాడ్లు అందజేస్తూ వస్తుందని, ఈనాటి విద్యార్థి విద్యార్థులకు స్వదేశీ భావజాలం చాలా అవసరం అని, అలా లేకపోతే దేశ విద్రోహ శక్తులతో కలిసి దేశద్రోహులుగా మారే అవకాశం ఉందని అందువలన స్వదేశీ భావజాలం కలిగి దేశం పట్ల ప్రేమ అభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. ఈనాటి విద్యార్థులు దేశ భవిష్యత్తును నిర్మించే పనిలో భాగస్వాములు కావాలని అందుకు చదివే ఉత్తమ మార్గం అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ ప్రిన్సిపాల్ ఓంకార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగ్గంపేట లో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దివ్యాంగులుకు బియ్యం బస్తాలు పంపిణీ చేసిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 14..** జగ్గంపేటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు స్వీట్స్ పంచి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగ్గంపేట మండలంలోని ఉన్న దివ్యంగులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల హెడ్‌క్వార్టర్స్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలునిర్వహించామని తెలిపారు. అలాగే పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు వికలాంగులకు, ఆశా కార్యకర్తలు లకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ బాణాసంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేలంగిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తణుకు (మనసులో మాట)మార్చి 14..** జనసేన పార్టీ 13వ.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తణుకు నియోజకవర్గ ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడీపీటీసీ, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు పాల్గొనీ మాట్లాడారు. ప్రజాసేవ లక్ష్యంగా స్థాపించబడిన జనసేన పార్టీ సిద్ధాంతాలను స్మరించుకొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం మరియు ప్రజాసంఖ్యము కోసం అందరం ఐక్యతగా ముందుకు సాగాలని కోరారు.జనసేన, టిడిపి,బిజెపి ఐక్యతతో ముందుకు కొనసాగి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పుడు అన్నదమ్ముల కలిసిమెలసి ఉండాలని చుక్కా సాయిబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ విశాలాక్షి,మండల జనసేన అధ్యక్షులు ఆకేటి కాశి,గ్రామ పార్టీ అధ్యక్షులు పసుపులేటి, సెక్రటరీలు మంగిన శ్రీనివాసు పసుపులేటి గణేష్, టీడీపీ సెక్రటరీ జట్టు బోయిన వెంకటేశ్వరరావు బిజెపి ఆకుల సుబ్బారావు, టిడిపి .జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని, దుస్తులు పంపిణి చేశారు.

## ఇంజరంలో డెంగీ నివారణ చర్యలు



**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 14:** మండల పరిధిలోని ఇంజరం గ్రామపంచాయతీలో డెంగీ పాజిటివ్ కేస్ రావడంతో వైద్య ఆరోగ్య సిబ్బంది నివారణ చర్యలు చేపట్టారు. గాడిమొగ పీహెచ్సీ వైద్యులు ఈశ్వర్ నేతృత్వంలోని బృందం ఇంటింటికి వెళ్లి జ్వరాలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు పైరిత్రాన్ పిచికారి చేయించారు. కాకినాడ జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి ప్రకాష్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



# శ్రీవారి కాంస్య కవచ ధ్వజస్తంభ ఆవిష్కరణ మహోత్సవం

**- దివ్యక్షేత్రానికి పోటెత్తిన భక్తులు**

**- పదివేల మందికి అన్న సమారాధన**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** కాకినాడ సాంబమూర్తి నగర్‌లో వెలసిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీశ్రీశ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయింది. స్వామివారి ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ కాంస్య కవచ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య దర్శనం పొందడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

పూర్తి రాతి నిర్మాణంతో నిర్మితమైన ఈ దివ్యక్షేత్రంలో జరిగిన ధ్వజస్తంభ కాంస్య కవచ ఆవిష్కరణ వేడుక క్షేత్ర వ్యవస్థాపక ధర్మకర్తలు, మాజీ శాసనసభ్యుడు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ కవచ ఆవిష్కరణతో పాటు ఆలయ మహాబలి పీఠాన్ని కూడా ద్వారంపూడి దంపతులు ప్రతిష్ఠాపన చేశారు.

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ఏకాదశి సందర్భంగా శనివారం ఉదయం 9.05 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్రయుక్త మేష లగ్నంలో ధ్వజస్తంభ కాంస్య కవచాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు , పుష్పాలంకరణలు, వైభవ సేవలు నిర్వహించారు.

క్షేత్ర నిర్మాణ పర్యవేక్షకులు, త్రిపురసుందరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జొన్నాడ చినబాబు పర్యవేక్షణలో భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆయన కుమార్తె జొన్నాడ సూర్యతేజశ్రీ (యూఎస్ఏ) సహకారంతో ఆలయాన్ని, స్వామి, అమ్మవార్లను అద్భుతంగా సంపూర్ణ పుష్పాలంకరణతో అలంకరించారు. దాతల సహకారంతో దాదాపు పదివేల మందికి విందు భోజనాన్ని తలపించేలా శ్రీవారి అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనం పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇదిలా ఉండగా ఈ దివ్యక్షేత్రంలోప్రతి నెల శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకఅభిషేకాలు, పుష్పాలంకరణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు కోరిన పర్వదినాల్లో కూడా దేవస్థానంలో ప్రసాద వితరణ జరుగుతుందని వెల్లడించారు.

ఈ మహోత్సవానికి కాకినాడ నగరంతో పాటు జిల్లాలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు తరలివచ్చారు. శ్రీవారి కృపాకటాక్షం కోసం భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో సందడి సందడిగా మారింది.

# అవార్డు గ్రహీత సుశీల కు ఎమ్మెల్యే వేగుళ్ళ సత్కారం



**కపిలేశ్వరపురం మనసులో మాట ) మార్చి 14**

తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామానికి చెందిన తాళ్ళ సుశీల జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలుగు రాష్ట్రాల తరపున “పాన్ ఇండియా ఉత్తమ ఎంపీహెచ్‌వో గా అవార్డు అందుకోవడం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. తాళ్ళ సుశీల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల నుండి పాన్ ఇండియా ఉత్తమ ఎంపీహెచ్వో గా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సుశీల ను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అభినందిస్తూ దుస్సాలువా తో సత్కరించారు. మరింత పనిచేసి మంచి పేరు తీసుకు రావాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

### సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా

# నా ఎదుగుదలకు యువమోర్చానే పునాది

**- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 14 :** బిజెపి అనుబంధ మోర్చాలలో యువమోర్చా పాత్ర అత్యంత కీలకమని, తన 36 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా పనిచేయడమే తనకు అత్యంత సంతృప్తినిచ్చిందని కేంద్ర ఉక్కు భారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం భీమవరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నూతనంగా ప్రకటించిన యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బిజెపిలో కులం, ధనం లేదా వారసత్వం చూసి పదవులు ఇవ్వరని, కేవలం కార్యకర్త పనితీరు ఆధారంగానే గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి తాను కేంద్ర మంత్రిగా ఎదగడానికి యువమోర్చా వేసిన పునాదే కారణమని ఆయన గుర్తు చేసుకున్నారు..పార్టీ పదవులు కేవలం అలంకారప్రాయం కాదని, వాటిని ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. లక్ష్యం లేకుండా రాజకీయాల్లో కొనసాగితే ప్రయోజనం ఉండదని, యువత, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో యువమోర్చా సభ్యులు నిరంతరం కృషి చేయాలని శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ప్రజలతో కార్యకర్తలతో మమేకమై పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అందుకు నిదర్శనంగానే నరసాపురం పార్లమెంట్ పరిధిలో కష్టపడి పనిచేసిన 180 మంది కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కాయని ఆయన వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన బిజెపిలో జిల్లా స్థాయిలో పనిచేసే అవకాశం రావడం అదృష్టమని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ భవిష్యత్ నాయకులుగా ఎదగాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సూచించారు.

# ప్రజా సంక్షేమమే జనసేన లక్ష్యం

**- ద్వారపూడిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...**

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...**



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 14..** ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యం అని మండపేట మండలం జన సేన పార్టీ అధ్యక్షుడు కుంచె దుర్గా ప్రసాద్ అన్నారు. మండపేట మండలం ద్వారపూడి గ్రామంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండపేట మండలం పరిధిలోని జనసేన నాయకులు, కార్యకర్తలు ఒకే చోట చేరి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆదేశాలు మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ద్వారపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు వారి బంధువులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుంచె దుర్గా ప్రసాద్,
జిల్లా జన సేన ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, ద్వారపూడి గ్రామ జన సేన అధ్యక్షులు చింత దొరబాబు, కేశవరం సొసైటీ ప్రెసిడెంట్ ఉండమట్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన జరిగిన నాటి నుండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు .పారదర్శక రాజకీయాలు చేస్తుంద న్నారు. సామాజిక న్యాయం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. అధినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి జనసైనికుడి బాధ్యత అని, రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల మద్దతుతో రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గాప్రసాద్, జిల్లా జన సేన ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, ద్వారపూడి గ్రామ జన సేన అధ్యక్షులు చింత దొరబాబు, కేశవరం సొసైటీ ప్రెసిడెంట్ ఉండమట్ల శ్రీనివాస్, వెలగతోడు సొసైటీ ప్రెసిడెంట్ బొబ్బిలి నాగేశ్వరావు, ఉండమట్ల వీరేంద్ర, ఈరోతు శేఖర్, గజ్జి వెంకటరమణ, చిక్కాల రాజా, కోట లక్ష్మణరావు, బత్తిన రాజేష్, సత్తి దుర్గాప్రసాద్, తామల్ల రాజు, బోయిడి రమణ, పుట్టపూడి కిరణ్, చిన్నెడ్డి శ్రీను, మండా వీరభద్రరావు, లక్ష్మీ వీరభద్రరావు, ఎన్ఎస్ఆర్ ఎస్ నాయుడు, పులి సత్తిబాబు, రాంబాల చక్రయ, బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తానా సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**- హాజరైన ఆప్కాబ్, డిసిసిబి చైర్మన్ వీరాంజనేయులు**




**తణుకు( మనసులో మాట )మార్చి 14**

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి అని తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. తానా సంస్థ ఆధ్వర్యంలో శనివారం తణుకు వీకే ఫంక్షన్ హాలులో సుమారు రూ.25 లక్షల విలువైన టార్పాలిన్లు, స్ప్రేయర్లు వెయ్యి మంది రైతులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. అమెరికాలో తెలుగువారితోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ సాయం చేసేందుకు ముందుకు వచ్చే తన సభ్యులు చేస్తున్న కృషి మర్చిపోలేమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా తానా చేస్తున్న కృషి అభినందించారు. ప్రస్తుతం తణుకు నియోజకవర్గం రైతులు ఉపయోగపడాలనే ఉద్దేశంతో సుమారు రూ. 25 లక్షలు విలువైన టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించడానికి ముందుకు వచ్చారని చెప్పారు. 2014 నుంచి 19 వరకు అధికారంలో ఉన్న 2019 నుంచి 24 వరకు అధికారంలో లేకపోయినా రైతులను ఆదుకునేందుకు ఎన్నో శాల కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి రైతుకు తానా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు పొందేందుకు ప్రణాళికలు చేపట్టారని అన్నారు. పార్టీలకు అప్పగితంగా సన్నకారు రైతులను మాత్రమే ఎంపిక చేసి వారికి ఉపయోగపడే విధంగా టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి తానా సంస్థ ఎంతో సహకారం అందిస్తోందని చెప్పారు. ఆప్కాబ్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలోనే రైతులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ వారికి సహకారం అందించేలా తానా సంస్థ ద్వారా టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించడం అభినందనీయమని కొనియాడారు. తానా సంస్థ కోశాధికారి కూసుకుర్తి రాజా మాట్లాడుతూ భవిష్యత్తులో తణుకు నియోజకవర్గంలోని రైతులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో మరింత మంది రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం తానా కార్యదర్శి కుసుకుర్తి రాజా, గన్ని వీరాంజనేయులు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన ఆప్కాబ్, డిసిసిబి చైర్మన్ వీరాంజనేయులు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి అని తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. తానా సంస్థ ఆధ్వర్యంలో శనివారం తణుకు వీకే ఫంక్షన్ హాలులో సుమారు రూ.25 లక్షల విలువైన టార్పాలిన్లు, స్ప్రేయర్లు వెయ్యి మంది రైతులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. అమెరికాలో తెలుగువారితోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ సాయం చేసేందుకు ముందుకు వచ్చే తన సభ్యులు చేస్తున్న కృషి మర్చిపోలేమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా తానా చేస్తున్న కృషి అభినందించారు. ప్రస్తుతం తణుకు నియోజకవర్గం రైతులు ఉపయోగపడాలనే ఉద్దేశంతో సుమారు రూ. 25 లక్షలు విలువైన టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించడానికి ముందుకు వచ్చారని చెప్పారు. 2014 నుంచి 19 వరకు అధికారంలో ఉన్న 2019 నుంచి 24 వరకు అధికారంలో లేకపోయినా రైతులను ఆదుకునేందుకు ఎన్నో శాల కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి రైతుకు తానా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు పొందేందుకు ప్రణాళికలు చేపట్టారని అన్నారు. పార్టీలకు అప్పగితంగా సన్నకారు రైతులను మాత్రమే ఎంపిక చేసి వారికి ఉపయోగపడే విధంగా టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి తానా సంస్థ ఎంతో సహకారం అందిస్తోందని చెప్పారు. ఆప్కాబ్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలోనే రైతులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ వారికి సహకారం అందించేలా తానా సంస్థ ద్వారా టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించడం అభినందనీయమని కొనియాడారు. తానా సంస్థ కోశాధికారి కూసుకుర్తి రాజా మాట్లాడుతూ భవిష్యత్తులో తణుకు నియోజకవర్గంలోని రైతులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో మరింత మంది రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం తానా కార్యదర్శి కుసుకుర్తి రాజా, గన్ని వీరాంజనేయులు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాలా కృషి - ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట మనసులో మాట మార్చి 14 ..** కన్యాకుమారి నుంచి కాశీ వరకూ ఎక్కడ పుణ్యక్షేత్రాలున్నా అక్కడ ఆర్యవైశ్యులు తమ సేవా కార్యక్రమాలతో ముందుంటారన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లిలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 25కోట్లతో కళ్యాణ మండపం, 700మంది కెపాసిటీతో డార్మెటరీ, అన్నదానం హాల్, 90 గదుల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆకుల రామకృష్ణ, భాజపా నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి, పాలూరి సత్యానందం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తిరుమల తరహాలో వాడపల్లి పుణ్యక్షేత్రం దినదినప్రవర్ధమానమై విలసిల్లుతుం దని, మరో తిరుమలగా భాసిల్లుతూ అభివృద్ధి పథంలో నడుస్తుందని, నేడు ఇక్కడ ఆర్యవైశ్య ప్రముఖులు కార్యక్రమానికి అంకురార్పణ చేశారని ప్రశంసించారు. ఆర్యవైశ్య కల్యాణమం డపం, డార్మిటరీలు,గదులు నిర్మాణంతో మరిన్ని సౌకర్యాలు ఏర్పడి వాడపల్లి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దానికి సంకేతమే ఈ శంకుస్థాపన కార్యక్రమమని అభివర్ణించారు. కార్యక్రమంలో భాగస్వామి కావడంతో తన జన్మ ధన్యమైందని వ్యాఖ్యానించారు. డార్మిటరీ, గదులు కట్టాలని శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం తదితర ఆర్యవైశ్య ప్రముఖులను కోరడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వం తరపున సైతం డార్మిటరీ, గదుల నిర్మాణానికి శంకుస్థాపన జరగనుందన్నారు. ముందుగా ఆర్యవైశ్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం శు భసూచకమన్నారు. త్వరితగతిన పనులు జరిగి వచ్చే పుష్కరాల కల్లా ఆర్యవైశ్య కల్యాణమండపం, గదులు నిర్మాణం పూర్తికావాలని ఆకాంక్షించారు. వాడపల్లి అభివృద్ధికి ప్రభుత్వం తరపున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ స్కీంలో వాడపల్లి అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# 19న పిఠాపురంలో ఉగాది మహాసభ

**పిఠాపురం (మనసులో మాట) మార్చి 14 :** పిఠాపురం: స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఈ నెల 19న (గురువారం) ఉగాది మహాసభ వైభవంగా జరగనుందని పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అధ్యక్షతన జరిగే ఈ సభలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆస్థాన కళాకారులచే సంగీత విభావరి, తాత్విక బాల వికాస్ సభ్యుల ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయన్నారు. ప్రముఖ అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు నూతన సంవత్సర పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు . సుమారు 5 వేల మంది భక్తులు హాజరయ్యే ఈ సభలో అందరికీ ఉగాది పచ్చడి పంపిణీతో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలియజేశారు . ఉమర్ అలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆసక్తి గల వారికి స్వామి వారు ‘మహా మంత్రోపదేశం‘ చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులందరూ ఈ సభలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# రైతుల కోసం పీఎండీఎస్ కిట్ల తయారీ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** రాజమండ్రి డివిజన్ పరిధిలోని రాజానగరం మండలం నరేంద్రపురం యూనిట్‌లో శనివారం రైతుల కోసం ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) కిట్ల తయారీ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంపిణీ చేయడానికి ఒక్కో కిట్‌లో 15 కిలోల చొప్పున మొత్తం 26 రకాల విత్తనాలతో 250 కిట్లు సిద్ధం చేశారు. ఈ కిట్లు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ఉపయోగపడేలా రూపొందించామని ప్రకృతి వ్యవసాయ అధికారి నీతు గ్రేస్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ఒక ముఖ్యమైన పద్ధతి అన్నారు. వర్షా కాలం ప్రారంభానికి ముందే పొలాల్లో విత్తనాలు విత్తడం ద్వారా మొదటి వర్షం పడగానే విత్తనాలు త్వరగా మొలకెత్తి పంట వేగంగా స్థిరపడుతుందని అధికారులు వివరించారు. ఈ విధానం ద్వారా నేలలోని సహజ తేమను సమర్థంగా వినియోగించుకోవచ్చు అని తెలియజేశారు. అదే విధంగా నీటి అవసరం తగ్గడంతో పాటు పంట వృద్ధి మెరుగ్గా ఉండి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కలుపు మొక్కల పెరుగుదల కూడా కొంతవరకు తగ్గుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అమలు చేస్తే నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతుల ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని అధికారులు సూచించారు. రైతులు ఈ విధానాన్ని అనుసరించి ప్రయోజనం పొందాలని కోరారు.

# తన భర్త తమ్మయ్య బాబు ఆశయాలతో ముందుకు వెళ్తా

**జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం లో వరుపుల దుర్గ వేణి**



**ఏలేశ్వరం (మనసులో మాట ) మార్చి 14..** జనసేన పార్టీ జాతీయ అధ్యక్షుడు జనసేన ని పవన్ కళ్యాణ్ ఆదేశాలతో వరుపుల తమ్మయ్య బాబు ఆశయ సాధనకు అనునిత్యం కృషి చేస్తానంటూ వరుపుల దుర్గ వేణి తమ్మయ్య బాబు అన్నారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ కార్యక్రమంలో ఆమె పాల్గొని, ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో తన భర్త లేని లోటును తీరుస్తానంటూ జన సైనికులకు భరోసా ఆమె ఇచ్చారు. తొలుత లింగంపర్తి సెంటర్లో తమ్మయ్య బాబు విగ్రహం వద్దకు భారీ ఊరేగింపుగా ఆమె వచ్చి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వరుపుల దుర్గా వేణి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించిన దగ్గర నుండే కాకుండా ఆయన సినిమా రంగం కి వచ్చినప్పటి నుండి తన భర్త తమ్మయ్య బాబు పవన్ కళ్యాణ్ అభిమాని అని ఆమె అన్నారు. ఇదేకోవాలో జనసేన పార్టీ లో సామాన్య కార్యకర్త గా చేరి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జిగా 2వేల19లో జరిగిన ఎన్నికలలో జనసైనికుల మద్దతుతో పోటీలో పాల్గొన్నారన్నారన్నారు ఆయన మరణానంతరం ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసైనికులు, కార్యకర్తలు, తమ్మయ్య బాబు అభిమానులు వేలాదిమంది తమ్మయ్య బాబు లేని లోటు భర్తీ చేయాలంటూ తనను ఎన్ని మార్లు కలిసిన పవన్ కళ్యాణ్ ఆశీస్సుల కోసం ఎదురుచూస్తున్నానన్నారు. అలాగే జన సైనికులకు, కార్యకర్తలకు ఏ ఇబ్బందులు ఉన్నా నేనున్నానంటూ భరోసానిచ్చారు. ఒకానొక టైంలో తమ్మయ్య బాబును గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మేకల కృష్ణ, జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్, జె అన్నవరం ఉప సర్పంచ్ కాలారి శ్రీను, భద్రవరం సర్పంచ్ కూనప రెడ్డి సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ తమ్మయ్య బాబు తన కార్యకర్తను కాపాడుకోవడానికి వెళ్లి, అనుకొని సంఘటనతో కొంతమంది కావాలని టార్గెట్ చేసి భూతద్దంలో ఆయన్ని చూపించడంతో పార్టీ సస్పెండ్ చేశారని అనంతరం అనేకమార్లు పవన్ కళ్యాణ్ కలిసేందుకు వెళ్లినప్పుడున్న ఆయనకున్న బిజీ షెడ్యూల్ తో కలవలేకపోయామని అన్నారు. అనేకమార్లు తన అనుచరుల,పార్టీ పెద్దల వద్ద బాధపడినట్లు ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేస్తారని త్వరలో యధావిధిగా తను కొనసాగే అవకాశం ఉందని పలువురితో తమ్మయ్య బాబు తెలిపినట్లు వారన్నారు. అన్ని సర్దుకుంటాయి అనే లోపు ఈ దుర్ఘటన జరిగిందన్నారు. అలాగే జనసైనికుల కోరిక మేరకు జనసేనని ఇచ్చిన హామీను త్వరగా నెరవేరుస్తారంటూ కన్నీటి పర్యంతమైన జనసేన వీర మహిళ లింగంపర్తి ఎంపీటీసీ వరుపుల సత్యవేణి ఓదార్చారు. మార్చ్ 17 వరకు జనసేన పార్టీ సభ్యత్వ నమోదులు పొడిగించడంతో నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగి టార్గెట్ ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తానని జన సైనికులు, కార్యకర్తలు తన భర్త అభిమానులకు దుర్గ వేణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసైనికులు పలు గ్రామాల నుండి వచ్చిన నాయకులు గడ్డం నూకాపతి, పసల ఇంద్రయ్య, పసల శివ, కట్ట పండు, కరణం రాజారావు, బీసెట్టి వాసు, పలివెల కృష్ణ, కృష్ణార్జునులు, బొల్లి నూకరాజు, ఎస్ గణేషు, గొర్రెల రాజబాబు, తమ్మయ్య దొర, నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళ పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# కార్యకర్తల కష్టంతోనే జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదిగింది

- రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీది చెరగని ముద్ర
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకం, పార్టీ కార్యకర్తల రెక్కల కష్టంతోనే నేడు జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కాకినాడ జిల్లాలో పలు నియోజవర్గాల్లో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కేంద్రం కాకినాడలో నగర పార్టీ అధ్యక్షులు, స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను పరిష్కరించారు, అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పిఠాపురం పట్టణాన్ని చేరుకుని ఉప్పాడ బస్టాండ్, నంది సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు, అలాగే పిఠాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ ని కట్ చేసి, కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. తర్వాత పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీగా గొల్లప్రోలు పట్టణాన్ని చేరుకుని మొగలి సూరీడు చెరువు వద్ద ఏర్పాటు చేసిన 30 అడుగుల భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు, అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాల వెనక ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు, ఆ తర్వాత ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గొల్లప్రోలు మండలం, చేబ్రోలు లో పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అలాగే ప్రత్తిపాడు నియోజవర్గం కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో బలమైన మార్పు కోసం అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ దశాబ్ద కాలంలో అనేక కష్టాలు, సవాళ్లు దీటుగా ఎదుర్కొని నేడు రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. జీరో నుండి మొదలైన పార్టీ నేడు 100 శాతం స్ట్రైక్ రేట్ తో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడం వెనక కార్యకర్తలలు, వీర మహిళలు కష్టం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనలో జనసేన పార్టీ భాగస్వామ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసి జనసేన పార్టీని బలమైన శక్తిగా మార్చేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలో సాగుతున్న పార్టీ సభ్యత నమోదులో సాధక్ లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించి కాకినాడ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## భారీ త్రాచుపాము సురక్షితం



**ముమ్మిడివరం ( మనసులో మాట) మార్చి 14..** కాట్రేనికోన మండలంలోని చెయ్యేరు అగ్రహారంలో శనివారం మంతెన రామరాజు అనే వ్యక్తి నివాసంలోకి ఒక భారీ తాచుపాము ప్రవేశించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న భీమనపల్లికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ వెంటనే అక్కడికి చేరుకుని, పామును చాకచక్యంగా బంధించారు. అనంతరం ఆ పామును సురక్షిత ప్రాంతంలో విడిచిపెట్టడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# గడి బాపనమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం

- బాపనమ్మ తల్లికి రంపచోడవరం ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పణ
- కోలాటం బృందంతో కోలాటం ఆడిన ఎమ్మెల్యే - వైద్యశిబిరం ప్రారంభం





**రంపచోడవరం / ఎటపాక ( మనసులో మాట) మార్చి 14..** పోలవరం జిల్లా రంప చోడవరం మండలం సీతపల్లి గ్రామంలో వేంచేసిన మాతృశ్రీ గడి బాపనమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలను శనివారం ఆలయ సంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం శాసన సభ్యురాలు మరియు రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. ఆమెకు ఆలయ కమిటి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె బాపనమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వెలిసిన గడి బాపనమ్మ తల్లి యొక్క విశిష్టత రాష్ట్రాలకు విస్తరించినదన్నారు. ఇలాంటి పండుగలే దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలుగా ఉంటాయన్నారు . దీనిలో భాగంగా సీతపల్లి శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 18 వ తేది వరకు ఉత్సవాలు జరుగుతాయని అన్నారు.

అత్యంత పురాతన ప్రాచుర్యం పొందిన ఈ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారని అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతుగా ఇప్పటికే రూ:1,00,000/- లు విరాళంగా అందజేశారు. అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సిబ్బందికి హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అత్యంత పారదర్శకంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. భక్తులతో కోలాటం ఆడి సందడి చేశారు. జాతర మహోత్సవాలను ప్రారంభించిన ఆమె శనివారం ఆలయ ప్రాంగణంలో భక్తబృందంతో కోలాటం ఆడి సందడి చేశారు. ఆలయ ప్రాంగణంలో

భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీతపల్లి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర మహోత్సవాల నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరం శనివారం ఆమె ప్రారంభించారు. అలాగే భాను సప్లయి కంపెనిలో అధినేత బత్తిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం సీతపల్లి దేవస్థానం బాపనమ్మ ఆలయంలో భక్తులకు, కోలాటం బృందానికి చీరలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి ధర్మకర్తల మండలి చైర్మన్ కుంజం బాపన్న దొర, ధర్మకర్తల మండల సభ్యులు సిద్ధా వెంకన్న దొర, కారు లక్ష్మి, బొడ్డేటి భవాని , సత్య సుందర రావు , పెంటమ్మ , భాను సప్లై కంపెనీ అధినేత బత్తిన శ్రీనివాసరావు , టిడిపిఅరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు , గడి బాపనమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ పండా చెల్లన్న దొర,టిడిపి మండల కార్యదర్శి కోసు నాగన్న దొర, బొడ్డేటి వీరబాబు మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.సత్య రమేష్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం విషయంలో జాప్యం తగదు

- నాణ్యత ప్రమాణాలను ఉపేక్షిస్తే చర్యలు తప్పవు
- తరచూ పర్యవేక్షిస్తూ తేడాలుంటే సరిచేయమని చెప్పాం
- 43వార్డులో ఆర్వో ప్లాంట్స్ సమీక్షలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో తేడాలుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్థానిక 43వ డివిజన్ కంటిపూడి స్టీల్స్ వద్ద ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా గ్యాస్ సిలెండర్ల విషయాన్ని సమీక్ష చేశామన్నారు. అలాగే వేసవి కారణంగా తాగునీటి విషయంలో కూడా ముందు జాగ్రత్తగా సమీక్ష చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తాగునీటి వలన టైఫాయిడ్ వ్యాపించడం చూశామని, అందుకే అలాంటి ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించామని ఆయన తెలిపారు. తరచూ తాగునీటికి సంబంధించిన ఆర్వో ప్లాంట్స్ తనిఖీ చేస్తూ, ఎక్కడైనా తేడాలుంటే సరిచేయాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. స్థానిక 43 వార్డులో ఉన్న రెండు ఆర్వో ప్లాంట్స్ పై సమీక్ష చేశామన్నారు. ఇక్కడ సర్టిఫికేషన్ సక్రమంగానే ఉందని, అయితే మెగ్నీషియం స్థాయి ఎలా ఉంది, బ్యాక్టీరియా ఏమైనా ఉందా వంటివి టెస్ట్ చేయాలన్నారు. దీని వలన నీటి నాణ్యత పెరుగుతుందని, కల్తీల వంటి ఘటనలకు తావుండదని, ఒక వేళ ఏమైనా ఉంటే సరిచేసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇది రెగ్యులర్ గా జరగాల్సిన ప్రక్రియ అన్నారు. అందుకే టెస్ట్ లు కూడా చేయమని చెప్పినట్లు ఆయన తెలిపారు. తరచూ టెస్ట్ లు చేయడంలో అధికారుల్లో గానీ, వ్యాపార వేత్తల్లో గానీ నిర్లక్ష్యం కన్పిస్తే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు ఆయన వెంట ఉన్నారు.

### జనసేన కాకినాడ సిటీ అధ్యక్షులు తోట సుధీర్ ఆధ్వర్యంలో 13వ ఆవిర్భావ దినోత్సవం...

# సేవా స్ఫూర్తితో రక్తదాన శిబిరం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడలో సేవా కార్యక్రమాలతో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ నగరం లోని జనసేన పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జన సేన పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి( బాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రోటరీ క్లబ్ సహకారం తో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. సమాజ సేవకు అంకితభావంతో యువత ముందుకు రావడం సంతోషకరమని నాయకులు తెలిపారు.

ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడని అన్నారు. ఆయన స్థాపించిన జనసేన పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ సేవా సిద్ధాంతానికి నిదర్శనమని చెప్పారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ జాతీయ స్థాయిలో కూడా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, బలహీన వర్గాలకు తోడ్పాటు అందించడం పార్టీ లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయి వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని అన్నారు.

కాకినాడ నగర అధ్యక్షుడు తోట సుధీర్ మాట్లాడుతూ జనసేన పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం కావడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఉద్యమ స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కాకినాడ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. పవన్ కళ్యాణ్ చూపిన సేవా మార్గంలో పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం మరింతగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో బలమైన అనుబంధాన్ని పెంపొందించుకోవడమే జనసేన పార్టీ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

# కోరింగా అభయారణ్యాన్ని సందర్శించిన కేరళ శాస్త్రవేత్తల బృందం



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 14:** కేరళ రాష్ట్రానికి చెందిన వరల్డ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తల బృందం శనివారం కోరింగ అభయారణ్యాన్ని సందర్శించింది. కోరింగ ఫారెస్ట్ కాంప్లెక్స్లో ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీబీఈటీ నిర్వహణ, మడ అడవుల భాగస్వామ్యంతో ఈడీసీల అభివృద్ధి తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం ప్రతినిధి డా.సనల్ సి విశ్వనాథ్ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని తమ రాష్ట్రంలో అమలు చేస్తామన్నారు. కోరింగ అభయారణ్యం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఏవి రమణమూర్తి, ఎఫ్బీఓ సీహెచ్ ధనలక్ష్మి సిబ్బంది ఈ కార్యక్రమంలో ఎల్బీఓలు గోపి నాగేంద్రకుమార్, ధనుంజయ సిబ్బంది పాల్గొన్నారు. . అదేవిధంగా ఏపీ ఫారెస్ట్ అకాడమీ రాజమండ్రి ఫారెస్ట్ ట్రైనీస్ 41 మంది కూడా అభయారణాన్ని సందర్శించి ఆసక్తిగా తిలకించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్



### కాకినాడ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్

# ప్రశాంత వాతావరణంలో జరిగాయి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వి. కేశవరావు వెల్లడి

**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** కాకినాడ జిల్లాలో ఈ రోజు నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్2026 (డే17) పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అంతరాయాలు లేకుండా సక్రమంగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవ రావు తెలిపారు. శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం సివిక్స్× (సివిక్స్ ×) పరీక్ష నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 4,368 మంది విద్యార్థులు కేటాయించబడగా, అందులో 3,912 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్ష రాశారు. 456 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగినట్లు పేర్కొన్నారు. అలాగే మాల్‌ప్రాక్టీస్‌కు సంబంధించిన ఎటువంటి ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు డా. జె. రాంబాబు (డి ఈ సి 1), వి. శ్రీనివాస్ (డి ఈ సి 2), డి.వి.కె. వర్మ (డి ఈ సి 3) జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించినట్లు తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రశాంతంగా మరియు క్రమబద్ధంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు.

# పిఠాపురం లోక్ అదాలత్‌లో 847 కేసుల పరిష్కారం

- రూపాయలు 2.99 కోట్ల సెటిల్‌మెంట్
- ప్రమాద బాధితుడికి రూ. 75 లక్షల బీమా మంజూరు
- మధ్యవర్తిత్వంతోనే సత్వర న్యాయం



**పిఠాపురం, (మనసులో మాట )మార్చి 14:** పిఠాపురం కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. 12 వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 847 కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి. దీని ద్వారా సుమారు రూ. 2,98,89,938 మేర ఆర్థిక లావాదేవీలు సెటిల్ అయినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

**75 లక్షల భారీ పరిహారం..**

ఈ అదాలత్‌లో ఒక కీలక రోడ్డు ప్రమాద బీమా కేసు పరిష్కారమైంది. గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరానికి చెందిన పాలపర్తి సుబ్బారావు, 2020లో జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోవడమే కాకుండా, తను కూడా తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమయ్యారు. జడ్జి శ్రీహరి చొరవతో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చి, గో డిజిటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి బాధితుడికి రూ. 75 లక్షల బీమా మొత్తాన్ని మంజూరు చేయించారు. బాధితుని తరపున న్యాయవాది కొశిరెడ్డి పేర్రాజు వాదించారు.

అంతకుముందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో జడ్జి ఎం. శ్రీహరి మాట్లాడుతూ.. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతో అవసరమని, దీనివల్ల కాలం, శ్రమ ఆదా అవుతాయని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ఇచ్చే తీర్పే తుది తీర్పు అని ఆయన స్పష్టం చేశారు.

**కేసుల వివరాలు:**

పరిష్కారమైన 847 కేసుల్లో ఎం.వి.ఓ.పి (21), సివిల్ (39), క్రిమినల్ (40), ఎన్.ఐ. యాక్ట్ (8), ఎక్సైజ్ (13), ఇతర అడ్మిషన్ కేసులు (726) ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి, ఏపీపీ బత్తిన లక్ష్మణ దొర, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన



**కపిలేశ్వరపురం( మనసులో మాట ) మార్చి 14..** ఈ నెల 16 సోమవారం నుండి ప్రారంభం అయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా విధానంపై తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్ ఓఎమ్మార్ షీట్ , సమాధానాల బుక్ లెట్ లు పూర్తి చెయ్యాల్సిన విధానాన్ని సోదాహరణంగా వివరించారు. పరీక్షా సమయంలో క్రమశిక్షణను పాటిస్తూ పరీక్షా వాతావరణానికి భంగం కలగకుండా, పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని శ్రీనివాస్ హితవుపలికారు. అనంతరం ఆయన విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు, పరీక్షల అట్ట, పెన్ను, పెన్సిల్, స్కేలు వంటి పరీక్షా సామగ్రిని అందజేశారు.ఐసీడిఎస్ సీడీపీఓ పూర్ణిమ ఆర్థిక సౌజన్యంతో పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంకా ఎన్నాళ్ళీ పల్లకీ మోత?!

- మనం పల్లకీ ఎక్కేదెప్పుడు??
- రాజకీయలకు అతీతంగా మాలలు ఐక్యం కావాలి
- సర్పంచ్ స్థాయి నుండి రాజకీయంగా ఎదగాలి
- రాజకీయాల్లో స్వయం నిర్ణాయక శక్తి కావాలి
- పెత్తందారులు చేతుల్లో కీలుబొమ్మలు కారాదు
- నేను సర్పంచ్‌గా కూడా పోటీ చేయను
- ఎయిమ్ వ్యవస్థాపకులు సునీల్‌కుమార్

దళితులకు ఈ ప్రభుత్వాలు చేసిందేమీ లేదు: హర్షకుమార్

ఉద్య'మాల'వాయిస్ సభలో పలు తీర్మానాలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 14:** తరాలు మారుతున్నా మన తలరాతలు మారకపోతే ఎలా?..ఇంకా ఎన్నాళ్ళు ఈ పల్లకీ మోత?..మనం పల్లకీ ఎక్కాలి..ఆ సమయం రావాలంటే మనలో ఐక్యత రావాలి, రాజకీయ చైతన్యం రావాలని అంబేడ్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకుడు సీనియర్ ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ స్ఫూర్తి వంతమైన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. రాజకీయాలకు అతీతంగా మాల సామాజిక వర్గం అంతా ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక చెరుకూరి కల్యాణ మండపంలో శనివారం అంబేడ్కర్ ఆశయాల సాధనకై 'ఆస్క్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్య'మాల'వాయిస్ చర్చా గోష్టిలో పీవీ సునీల్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి అంబేడ్కర్ సేవా కేంద్రం (ఆస్క్) చైర్మన్ లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ దళితులు ఏదో ఒక పార్టీకి కొమ్ము కాయకుండా స్వయం శక్తిగా ఎదగాలన్నారు. పెత్తందారీ పార్టీల చేతుల్లో కీలు బొమ్మలు కారాదన్నారు. రాజకీయాల్లో డబ్బు, అధికారానికి ప్రాధాన్యత ఉంటుందని, కాబట్టి దళితులు ఆర్థికంగా ఎదిగే ప్రయత్నం చేయాలన్నారు. కనీసం వార్డు స్థాయిలో నాయకత్వం వహించ గలిగే స్థాయికి ఎదిగినపుడే మనం ఆపై పదవులకు ఎదగడానకి అవకాశం దక్కుతుందన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు స్వయం నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలన్నారు. అప్పుడే రాజ్యాధికారం దిశగా అడుగులు పడతాయన్నారు. రాజ్యాధికారం వైపునకు అంచెలంచెలుగా ఎదగాలన్నారు. మీరంతా నాయకత్వం వహిస్తే తాను మీ వెనుక ఉండి కార్యకర్తగా పనిచేస్తానన్నారు. తాను కనీసం సర్పంచ్‌గా కూడా పోటీ చేయనని, బీ ఫారాలు కొరకు ఎవరి వద్దా పాకులాడనన్నారు. మాలలు వర్గీకరణ సమయంలో ఒక సారి, రాష్ట్ర విభజన తర్వాత ఒక సారి బలహీన పడ్డారన్నారు. అందరినీ కలుపుకొని వెళ్ళటం ద్వారా రాజ్యాధికారాన్ని సాధించగలమన్నారు. కాపులు, బీసీలు సీఎంలు కావాలన్నా మాలలు సహాయ పడాల్సిందేనన్నారు. అంబేద్కర్ వాది అయితే మాదిగను సీఎం చేయడానికైనా తాను సిద్ధమన్నారు. మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ మాట్లాడుతూ దళతులకు ఈ ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. ఇందిరమ్మ సమయంలో దళిత వర్గాలకు ఇళ్ళ స్థలాలు అందాయన్నారు. ప్రభుత్వాలు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా దళిత వర్గాలకు లబ్ధి చేకూరలేదన్నారు. దళిత విద్యార్థులకు పీజీ వరకు ఉన్న స్కాలర్ షిప్‌లను డిగ్రీ వరకే ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను పరిమితం చేశారన్నారు. గత ప్రభుత్వంలో దళితులపై జరిగిన దాడులపై.. ఈ ప్రభుత్వంలో ఎందుకు విచారణ జరిపించరని ప్రశ్నించారు. ఉద్య'మాల'వాయిస్ దళిత వర్గాలను చైతన్యవంతం చేసి ముందుకు నడిపించాలన్నారు. ఆస్క్ వ్యవస్థాపకుడు గుబ్బల రాంబాబు, కన్వీనర్ మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చర్చా గోష్టిలో దళిత ఉద్యమ నాయకులు మల్లెల వెంకట్రావు, దాసి వెంకట్రావు, కొల్లాబత్తుల దిలీప్, రాజేంద్ర, ఈతకోట బాలస్వామి, పిల్లి శివకుమార్, లింగం శివ, మంగరాజు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉద్య'మాల'వాయిస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేయాలని, రాజకీయాలకు అతీతంగా మాల జనాభాను ఐక్యం చేయాలని, మాలలు అధికంగా ఉన్న చోట పంచాయితీలను కైవసం చేసుకోవాలని, అంబేద్కర్ ఆలోచనా విధానాలను నేటి తరం వారికి అందించే కార్యక్రమాలు రూపొందించాలని, అంబేద్కర్ సేవా కేంద్రం (ఆస్క్) సూచనలు, సలహాలతో ఎస్సీఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాహం, విజ్ఞాన సదస్సులు, కుల వివక్షతపై అవగాహనా సదస్సులు నిర్వహించాలని, హాస్టల్ మిస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని, పెరిగిన ఎస్సీఎస్టీ జనాభా మేరకు నియోజకవర్గాల పునర్విభజన చేసి, ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచాలని, జనాభా ప్రాతిపదికన ఎస్సీఎస్టీలకు రాజకీయ ప్రాతినిథ్యం, నామినేటెడ్ పదవులు కల్పించాలని డిమాండు చేశారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని, నూతన విద్యా హక్కు చట్టం మేరకు పెంచిన ఫీజులు తగ్గించాలని, మాల ఉద్యోగులపై జరుగుతున్న దాడులపై సమావేశం నిరసన వ్యక్తం చేసింది. మాలలపై అంతర్లీనంగా ఉన్న రాజకీయ వివక్షతపై సమావేశం నిరసన వ్యక్తం చేస్తూ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో జీవీ శ్రీరాజ్, కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబూ రాజేంద్రప్రసాద్, సోమాబత్తుల విజయకుమార్, రేగుళ్ళ బాల శ్రీధర్, ఎలిపే శ్రీనివాస్, కస్సే రాజేష్, పెద్దఎత్తున దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఇంక్యుబేషన్ సెంటర్లో తాబేలు పిల్లలు ఉత్పత్తి

**అమలాపురం (మనసులోమాట) మార్చి 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం నేలరేవు, గచ్చకాయ లపోర, వాసాల తిప్ప, ఎస్ యానం శాక్రిమెంట్ ఆయిల్ సముద్ర తీర ప్రాం తంలో సుమారుగా 50,వేల గుడ్లు సేకరించి ఇంక్యుబేషన్ సెంటర్లో 45 రోజులు భద్ర పరచగా తొలి దశలో 300 తాబేలు పిల్లలు జన్మించాయని వాటిని శనివారం ఉదయాన్నే గచ్చకా యలపోర వద్ద సముద్రంలో విడిచిపెట్టి నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రపు తాబేళ్ల సంరక్షణలో ఇంక్యు బేషన్ సెంటర్ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. తీర ప్రాంతాల్లో దొరికిన గుడ్లను సురక్షితంగా పిల్లలుగా మార్చే ప్రక్రియహ్యాచరీ మేనేజ్‌మెంట్' అటవీ శాఖ విభాగం చేపట్టిం దన్నారు.ఈ ప్రక్రియలో ప్రధానంగా ఐదు దశలు ఉంటాయనీ, మొదటిగా గుడ్ల సేకరణ రవాణా తాబేళ్లు ఇసుకలో గుడ్లు పెట్టి వెళ్ళి పోయిన తర్వాత, కుక్కలు లేదా ఇతర జంతువుల నుండి వాటిని రక్షించడానికి అటవీ శాఖవారు వాటిని సేకరించడం జరిగిందన్నారు . గుడ్లను సేకరించేటప్పుడు వాటిని తిప్పకూడదు గుడ్డు లోపల ఉండే పిండం దెబ్బతినకుండా, అది ఏ స్థితిలో ఉందో అదే స్థితిలో గంపలు సంచులలో ఉంచి సెంటర్‌కు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ వి ప్రసాద్ రావు మాట్లాడుతూ కృత్రిమ గూళ్ళ నిర్మాణం ఇంక్యుబేషన్ సెంటర్‌లో సహజ సిద్ధమైన గూడును పోలి ఉం డేలా ఇసుకలో గుంతలు తవ్వడం జరుగుతుందన్నారు. సాధారణంగా 1.5 నుండి 2 అడుగుల లోతులో, పైభాగం ఇరుకుగా, అడుగు భాగం వెడల్పుగా కుండ ఆకారంలోఉండేలా గూడును సిద్ధం చేయడం జరుగుతుం దన్నారు.సేకరించిన గుడ్లను జాగ్రత్తగా ఈ గూడులో ఉంచి, పైన ఇసుకతో కప్పేస్తారన్నారు. ప్రతి గూడుకు ఒక నంబర్, గుడ్లు పెట్టిన తేదీని గుర్తుగా పెడతారన్నారు. ఇసుక ఉష్ణోగ్రత సుమారు 29 డిగ్రీలు కంటే ఎక్కువగా ఉంటే ఆడ తాబేళ్ళు, తక్కువగా ఉంటే మగ తాబేళ్లు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. పొదిగే రకాన్ని బట్టి తాబేలు గుడ్లు పిల్లలుగా మారడానికి సాధారణంగా 45 నుండి 60 రోజులు పడుతుందన్నారు. ఈ సమయంలో గూళ్ల చుట్టూ నెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా పిల్లలు బయటకు వచ్చినప్పుడు వేరే చోటికి వెళ్లకుండా సురక్షితంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి విడుదల చేయడం గుడ్ల నుండి పిల్లలు బయటకు వచ్చిన తర్వాత, వాటిని వెంటనే సముద్రంలోకి వదలడం ఉత్తమమని రాత్రి వేళల్లో లేదా తెల్లవారుజామున వీటిని విడుదల చేస్తారన్నారు. అదేవిధంగా తెల్లవారుజామున గచ్చకాయలపోర నందు తాబేలు పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు .దీనివల్ల పక్షులు లేదా ఎండ వేడి నుండి వాటిని రక్షించవచ్చు నన్నారు. పిల్లలను నేరుగా నీటిలో వేయకుండా, తీరానికి కొంచెం దూరంలో ఇసుకపై వదులుతారన్నారు. దీనివల్ల అవి సముద్రం వైపు పాకుతూ వెళ్తాయన్నారు. అవి పెద్ద య్యాక మళ్ళీ అదే తీరానికి వచ్చి గుడ్లు పెట్టడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవి కిరణ్ అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు అకాల మరణం

- వైద్య విద్యార్థులకు జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు పార్థివ దేహం దానం
- ప్రెస్ క్లబ్ రూపకర్త మరణంతో శోకసముద్రంలో ది.గోకవరంప్రెస్ క్లబ్





**గోకవరం (మనసులో మాట), మార్చి 14 :** గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతుపండు అకాల మరణం పొందారు. కుటుంబ సభ్యులతో పాటు, గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు శోక సముద్రంలో మునిగారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. పదిమందికి ఉపయోగపడాలనే తపన, సామాజిక స్పృహ కలిగిన పండు తాను మరణించినా తన ఆలోచనలను సజీవంగా ఉండేటట్టు చారిత్రకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తన మరణానంతరం వైద్య విద్యార్థుల పరిశోధన కోసం జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ కి అప్పగించాలని గతంలో కోరారు. ఆయన చివరి కోరిక మేరకు పండు భౌతిక కాయాన్ని రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్ వారు తరలించారు. తన ఆశయాన్ని పలువురు ప్రశంసించారు. 20 సంవత్సరాల సుదీర్ఘంగా పత్రికా రంగంలో సేవలు అందించిన పండు గోకవరంలో ప్రెస్ క్లబ్ స్థాపనకు ఎనలేని కృషి చేశారు. కొంతమంది సభ్యులను కలుపుకొని ప్రెస్ క్లబ్ రూపకల్పనతో పాటు, తన ఆలోచనలను ప్రగతి పదంలో నడిపించారు. ఆయన అకాల మరణంతో పండు కుటుంబ సభ్యులకే కాకుండా, గోకవరం ప్రెస్ క్లబ్ పెద్ద దిక్కును కోల్పోవడం జరిగింది. పండు పార్థివ దేహాన్ని చూసేందుకు వందలాదిగా ఆయన స్వగృహానికి జనం వచ్చారు. జగ్గంపేట మాజీ శాసనసభ్యుడు జ్యోతుల చంటిబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు దాసరి తమ్మన దొర, మాజీ జెడ్పిటిసి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు తదితరులు పండు భౌతిక కాయానికి నివాళులర్పించారు. పండు అకాలమరణం ప్రెస్ క్లబ్ కు తీరని లోటని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్రి శివ రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు

గ్యాస్ నిల్వలుతగ్గిదని , ధరలు పెరుగు తున్నాయన్న

## అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

- జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు... సివిల్ సప్లైస్ అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్
- వంట గ్యాస్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని డి.ఎస్. వో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 8886903611



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** కాకినాడ జిల్లాలో 45 గ్యాస్ ఏజెన్సీ ల పర్యవేక్షణకు అధికారుల నియామకం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ శనివారం తెలిపారు. తూర్పు మధ్య దేశాల్లో యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గుతాయనే ప్రచారం జరుగుతోందని వచ్చిన సమాచారం కారణంగా , కాకినాడ జిల్లాలో జిల్లా సంయుక్త కలక్టరు అధ్వర్యంలో రెవిన్యూ , పౌర సరఫరా అధికారులు , ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ ఏజన్సీ డీలర్లుతో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వినియోగదారులకు అవసరమైన వంట గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉంచు విధంగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది . ఈ సందర్భంగా శనివారం జాయింటు కలక్టరు క్యాంప్ కార్యాలయం లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హెచ్ పి సి ఎల్,బి పి సి ఎల్, ఐ వో సి ఎల్ మరియు భాగ్యనగర్ గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు , సివిల్ సప్లయ్ అధికారుల వారితో అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజన్సీలకు వచ్చిన బుకింగ్ లకు అనుగుణంగా రీఫిల్స్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి , కాకినాడ వారు గ్యాస్ ప్లాంటును సందర్శించి ఉత్పత్తి వివరాలు పర్యవేక్షించారని మరియు మండల స్థాయిలో తహశీల్దార్ , ఉప తహశీల్దార్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారు వారికి కేటాయించిన గ్యాస్ ఏజన్సీలను సందర్శించి స్టాకు , డెలివరి , పెండింగు వివరాలు పరిశీలించరన్నారు.

రెవిన్యూ , సివిల్ సప్లై అధికారులు అందరు గ్యాస్ సరఫరా అంశము పైన పర్యవేక్షణ చేశారన్నారు. క్షేత్ర స్థాయి నుండి వచ్చిన సమాచారం మేరకు వినియోగదారులు గ్యాస్ రిఫిల్ పూర్తిగా ఖాళి అవ్వకుండానే , ఆందోళన చెంది ముందుగా కొత్త రిఫిల్ బుక్ చేస్తున్నారని , కొత్త రీఫిల్ వచ్చిన 21 రోజుల వరకు మరియొక బుకింగ్ అవ్వదు,కావున , ఉన్న గ్యాస్ వినియోగించుకున్న తదుపరి మాత్రమే బుక్ చేసుకోవాలని , ఆ విధంగా ముందుగ బుక్ చేసుకుని నష్ట పోవద్దని తెలియచేసారు.

కాకినాడ జిల్లాలో వినియోగదారులు వారికి ఎటువంటి ఇబ్బందికి గురికాకుండా ఉండు నిమిత్తం నిరంతరం గ్యాసు నిమిత్తం తగు సమాచారం అందించుటకు జిల్లా కలక్టరు కాంపౌండ్ నందలి జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయం , కాకినాడ నందు ఫోన్ నెం . 8886903611 తో కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .

ఈ సమావేశం లో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి ఆర్.ఎస్.ఎస్.రాజు,ఇతర అధికారులు,ఎల్ పి జి సరఫరా సేల్స్ అధికారులు,గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాజవరం వరదాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న కంబాల

## అన్నసమారాధనికి కంబాల లక్ష విరాళం



**గోకవరం (మనసులో మాట), మార్చి 14 :** కోరుకొండ మండలం రాజవరం గ్రామంలోని శనివారం జరిగిన శ్రీ వరదాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం, అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువుల పై జరుగుతున్న దాడులను అరికట్టడా నికి అందరూ కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, ఆనం చెల్లరావు, నాగ రమేష్, తాటి కొండ సురేష్, తుమ్మల బుజ్జి, పదిలం చక్రరావు, మండే గౌతమ్, వీరబాబు, రాఘవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాక్షేత్రంలో జనసేన ప్రభంజనం

పవన్ కల్యాణ్ ఆశయాలే మాకు మార్గదర్శకం...

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ (మనసులో మాట) మార్చి 14..** విలువల తో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం పవన్ కల్యాణ్ అని, ఆయన మార్గ దర్శకత్వంలో కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ ఉద్ఘాటించారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాకినాడ రూరల్‌లో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎమ్మెల్యే నానాజీ మీడియాతో మాట్లాడారు.

గత ప్రభుత్వ వైఫల్యాలపై నానాజీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వారు రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టేశారని విమర్శించారు. సాగునీటి రంగం నుంచి పౌర సరఫరాల వరకు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి విషయం లోఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలకు బహిరంగ సవాల్ విసిరారు. స్వల్ప కాలంలోనే సుమారు 200 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన. దాదాపు 400 కోట్ల రూపాయలతో ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చడం.నేను చెప్పిన ఈ పనులు జరగలేదని ఎవరైనా నిరూపిస్తే, వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే అర్హతే నాకు ఉండదన్నారు.ప్రజల కోసం నిరంతరం శ్రమించడమే మా డీఎన్ఏలో ఉందని నానాజీ స్పష్టం చేశారు.

**కూటమి పాలన భవిష్యత్ లక్ష్యం**

రాష్ట్రం మళ్లీ పూర్వవైభవం సంతరించుకోవాలంటే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మరో 10 నుండి 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా రెప రెప లాడాలని, ప్రతి గ్రామంలోనూ పార్టీ సభ్యత్వాన్ని భారీగా పెంచాలని కార్యకర్తలకుఆయన పిలుపు నిచ్చారు.నియోజకవర్గం లోని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా జనసైనికులు విజయం సాధించి, గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేయాలనిఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన జనసేన పార్టీ

# 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



### - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం మార్చి 14 (మనసులో మాట)..** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనసేన పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, ఆర్టీసీబస్ స్టాండ్ మీదుగా సాయి బాబా సర్కిల్, అక్కడి నుండి కళాజ్యోతి సర్కిల్, గాంధీనగర్, కదిరి గేట్, తేరు బజార్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అనంతరం



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యమని తెలిపారు.

పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి కార్యకర్త గ్రామ, గ్రామాల్లో, వార్డులలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత, రైతులు, కార్మికులు మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని కోరారు.



## జాతీయ లోక్ అదాలత్ నందు

# 869 కేసులు పరిష్కారం

### మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ

పలమనేరు మార్చి 14 (మనసులో మాట):దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ అనేది కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ అనేది ఇరువర్గాల కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టు నిర్ణయించిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇద్దరు పార్టీలు సమానంగా గెలుపొందినట్లు అవార్డును పొందవచ్చు అని తెలిపారు. ఈ యొక్క అవార్డు కాపీలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానం అని తెలిపారు. కావున ఇరువర్గ పార్టీలు రాజమార్గమే రాజీమార్గంగా ఎన్నుకొని కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 869 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 08, క్రిమినల్ కేసులు 834, బ్యాంక్ రికవరీ కేసులు 27. ఈ మొత్తం కేసుల రికవరీ మొత్తం రూపాయలు1 కోటి 05 లక్షల 66 వేల 702 రూపాయలు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి యం. మాధవి , సెకండ్ క్లాస్ మిజిస్ట్రేట్ సునీల్ రెడ్డి,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాదులు రెడ్డెప్ప శెట్టి సయ్యద్ ఇస్మాయిల్, నారాయణ రెడ్డి ఆంజనేయులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జగదీశ్ , బ్యాంకు,పోలీస్ ఆఫీసర్లు, కోర్టు సిబ్బంది. పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా

# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలి

- కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ , వ్యక్తులు గానీ ఉండరాదు

**కర్నూలు జిల్లా,మార్చి14 (మనసులో మాట):** ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు.

విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని, కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు , పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు.

మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, లేదా వారికి ఎవరైనా సహకరించినా, వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే 112 /100 కు గాని సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ తెలియచేశారు.

## బీజేపీ సాధారణ రాజకీయ పార్టీ కాదు

# దేశ సేవను లక్ష్యం

### ధర్మవరం బీజేపీ ప్రశిక్షణలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం మార్చి 14 (మనసులో మాట)..** పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ నందు మరియు ఆర్.ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ధర్మవరం పట్టణ మరియు రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -2026 కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేకమైన సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ మంత్రి అయినాడ కార్యకర్తలా ముందుండి పాల్గొన్న మంత్రి అన్నట్లు, శ్రీ సత్యకుమార్ యాదవ్ శిక్షణ తరగతుల సెషన్‌లో సాధారణ కార్యకర్తలతో కలిసి కూర్చుని పూర్తిగా పాల్గొన్నారు. ఇది భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ, పార్టీ పట్ల అంకితభావం, కార్యకర్తలకు ఇచ్చే గౌరవం ఎంత ఉన్నత స్థాయిలో ఉంటుందో తెలియజేసే ఉదాహరణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... బీజేపీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశ సేవను లక్ష్యంగా పెట్టుకుని ఏర్పడిన ఒక జాతీయ ఉద్యమమని పేర్కొన్నారు. పార్టీ చరిత్రను, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త లోతుగా తెలుసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం కూడా అదే అని ఆయన వివరించారు. బీజేపీ ఒక్కరోజులో ఏర్పడిన పార్టీ కాదని, దీని చరిత్ర చాలా గొప్పదని తెలిపారు. 1951లో మహానేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు భారతీయ జనసంఘ్ అనే పార్టీని స్థాపించి జాతీయత, భారతీయ సంస్కృతి ఆధారంగా రాజకీయాలను ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. ఆ ఉద్యమాన్ని బలోపేతం చేసిన ప్రముఖ తత్వవేత్త దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం(ఇంటెగ్రల్ హ్యూమానిజం) సిద్ధాంతం బీజేపీ ఆలోచనలకు పునాది అని ఆయన తెలిపారు. 1975లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశంలో విధించిన భారత అత్యవసర పరిస్థితి(ఇండియన్ ఎమర్జెన్సీ) (19751977) సమయంలో ప్రజాస్వామ్య హక్కులు ప్రమాదంలో పడినప్పుడు, ప్రతిపక్ష పార్టీలు కలిసి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేశాయని మంత్రి గుర్తుచేశారు.

ఆయనతో పాటు లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి నేతలు పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేశారని చెప్పారు. ప్రారంభంలో చిన్న పార్టీగా ఉన్న బీజేపీ, కార్యకర్తల కష్టపడి పనిచేసే తత్వం వల్ల క్రమంగా బలపడిందని మంత్రి పేర్కొన్నారు.

దేశంలోని పేద కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన దేశవ్యాప్తంగా 50 కోట్లకు పైగా ప్రజల బ్యాంకు ఖాతాలు తెరవడం ఆర్థిక వ్యవస్థలో సహకరించారని తెలిపారు. పేద మహిళలకు ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లు ప్రారంభించిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా 9 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయని చెప్పారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా సుమారు 50 కోట్ల మంది ఆరోగ్య భద్రత పొందారు. పేదలకు గృహ వసతి కల్పించేందుకు ప్రారంభించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా 4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు.పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త దేశ సేవ అనే లక్ష్యంతో పనిచేస్తే భారతదేశాన్ని ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి బాధ్యులు, యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ మోర్చాలకు చెందిన అధ్యక్షులు, నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# హోటళ్లపై తాసిల్దార్ ఆకస్మిక తనిఖీలు



పలమనేరు మార్చి 14 ( మనసులో మాట) : పలమనేరు పట్టణంలోని పలు హోటల్లు, బేకరీలు, టీ షాపులలో తాసిల్దార్ ఇన్బనాథన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇంటి నివాసాలకు వాడే సిలిండర్లను హోటల్లో, బేకరీలు, టీ స్టాల్లలో వంటకు ఉపయోగించే సిలిండర్లు వాడుతున్నారనే సమాచారం తాసిల్దార్ కార్యాలయానికి రావడంతో శనివారం సాయంకాలం తాసిల్దార్ ఇన్బనాదం దాడులు నిర్వహించారు. ఇందులో నాలుగు సిలిండర్ లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. హోటళ్లలో, బేకరీలలో, టి స్టాల్లలో ఎవరైనా నివాసాలకు ఉపయోగించే సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## దివ్యంగులు తమ స్కిల్స్ ను పెంపొందించుకొని

# వ్యాపార రంగంలో అవకాశాలు అందుకోవాలి

**ఉమ్మడి అనంతపురం, మార్చి 14 (మనసులో మాట)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురం స్పోక్, గుర్తింపు ఫౌండేషన్ మరియు అటల్ ఇంక్యుబేటర్ సెంటర్ ఎస్.కే.యూ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఐదు రోజుల పాటు జరిగిన వ్యాపార శిక్షణ అభివృద్ధి కార్యక్రమం ముగింపు సభలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ జీ.నారాయణ స్వామి గౌరవ అతిథిగా, ఆర్.డి.టి డైరెక్టర్ రఫీక్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్ సి.ఈ.ఓ. డా.ఆర్ హఫీజ్ భాషా, ఏఐసిఎస్కేయూ సీఈవో డా.చంద్ర మౌళి, గుర్తింపు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొప్పుల వసుంధర, డైరెక్టర్ నరేంద్ దేవులపల్లి, ఇగ్నైట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీమతి నఫీసా పర్వీన్, రతన్ టాటా ×+చీ×ఙు టీమ్ ఎం.సమీరా భాను, పి. పరమేష్ నాయక్ , స్పాన్సర్లు కెనరా బ్యాంక్ మేనేజర్ కార్తికేయ అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... దివ్యంగులు తమ స్కిల్స్ ను పెంపొందించుకొని వ్యాపార రంగం లో అవకాశాలు అందుకోవాలని కోరారు. అందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గుర్తింపు ఫౌండేషన్ కి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగులకు 6000 నుంచి 15000 వరకు వివిధ రకాల పెన్షన్లు అందజేస్తుందని, వికలాంగుల భవనానికి ఎంపీ నిధులు సహాయం చేస్తామని, ఆర్టీసీ రైల్వేలో ప్రత్యేక రిజర్వేషన్ సదుపా కల్పించాలని, ఇన్నోవేషన్ ద్వారా కూడా విభిన్న ప్రతిభావంతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ తెలియజేశారు. నారాయణ స్వామి మాట్లాడుతూ ఐదు రోజుల ట్రైనింగ్ తర్వాత దివ్యాంగులు అద్భుతమైన వ్యాపార ఆలోచన తో ముందుకు రావడం వ్యాపార రంగంలో దివ్యాంగుల ఉన్నతికి సూచిక గా పేర్కొన్నారు. డా. హఫీజ్ భాషా మాట్లాడుతూ, ఉదయం నుంచి దాదాపు 40 మంది తమ ఆలోచనలు పంచుకున్నారని ,వాటిలో ఎంపిక కాబడిన ఆలోచనలకు తదుపరి శిక్షణ, ఆర్ టి ఐ హెచ్ నుంచి సహకారం ప్రభుత్వం తరపున అందుతాయని తెలిపారు. గుర్తింపు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొప్పుల వసుంధర మాట్లాడుతూ 200 మంది మాకు శిక్షణ కోసం సంప్రదించారని, 80 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 50మందికి ఐదు రోజుల పాటు వ్యాపార అభివృద్ధి కి సంబంధించి వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వగా 40 మంది, దివ్యాంగుల రైలు ప్రయాణ కోసం ఒక ప్రత్యేక అప్, సైకిల్ తొక్కుతూ జ్యూస్ తయారీ, సోలార్ ప్యానెల్ సర్వీస్, మిల్లెట్ స్నాక్స్, 3డీ మినీపేచర్ బొమ్మల తయారీ వంటి విన్నూతమైన తమ వ్యాపార ఆలోచనలు పంచుకొన్నారని , వీరికి గుర్తింపు ఫౌండేషన్ ఇంక్యుబేటర్ డీ.ఈ హబ్ ద్వారా తదుపరి నాలుగు నెలల శిక్షణ ఉండబోతుందని తెలిపారు.




# గ్యాస్ ధరలు తగ్గించాలి

- గ్యాస్ కొరత నియంత్రణ చేయాలి
- సిపిఐ,మహిళా సమాఖ్య నంద్యాల




**నంద్యాల, మార్చి14 (మనసులో మాట):** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరతను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని నంద్యాల పట్టణంలోని సాయి బాబా నగర సర్కిల్ వద్ద సిపిఐ---మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ గారు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్ గారు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, మహిళా సమాఖ్య నాయకురాలు సుశీలమ్మ,**ాఖజ నంద్యాల పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరినాద్, ఘా×ాఖీ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, సిపిఐ నాయకులు ధనుంజయ్, మహిళా సమాఖ్య నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు నియోజవర్గం పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో శ్రీ శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ వారు 14 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్, కూటమి ప్రభుత్వం 56 లక్షల సిజిఎఫ్ గ్రాంట్ ద్వారా మొత్తంగా 70 లక్షలతో శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి నూతన దేవాలయ పునఃనిర్మాణంనకు ఈ రోజు నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ గిత్త జయసూర్య గారు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి, తిమ్మారెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గోవిందు, కాంతారెడ్డి, హరినాథ్ రెడ్డి, మల్లీ ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ, సన్నీ, జనార్ధన్, కరీం, ఆదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి ప్రసాద్, స్వామి, లింగాల స్వామి, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## - కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు జిల్లా, మార్చి 14, (మనసులో మాట):** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి మార్చి 13 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 1,889 మంది పై , హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,763 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 79 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,686 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,223 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.



# చైనా దేశములో మెరుస్తున్న ధర్మవరం చేనేత చీరలు. డిజైనర్ నాగరాజు

ధర్మవరం మార్చి 14 (మనసులో మాట) చైనా దేశ రాజధాని బీజింగ్ , గాంఘ్జుహౌ నగరములో లో 2026 సంవత్సరం మార్చి నెల 14 నుండి 16 వరకు 3 రోజుల పాటు జరుగుతున్న వసంత్ మేళా అను కార్యక్రమం నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణమునకు చెందిన జూజారే నాగరాజు పాల్గొన్నారు. ఆ చైనా దేశం నుంచి పలు వివరాలను మీడియాకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశ సాంస్కృతి, సంప్రదాయాలలో ఒకటైన చేనేత వృత్తిని అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచంలోని అన్నీ దేశాలవారికి చూపించే విదంగా, మన కేంద్ర ప్రభుత్వం వారి ఆలోచనలలో భాగంగా, చైనా లోని ఈ నగరములలో ఒక చేనేత మగ్గమును ఏర్పాటు చేసి, మన ధర్మవరం చేనేత పట్టు చీరల ప్రదర్శన మరియు తయారీ విధానం అక్కడ చైనా దేశాల ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో టెక్నాలజీ పరంగా ఎంతో ముందుంటున్న చైనా వారు మన చేనేతను వారి దేశానికి ఆహ్వానం పలకడం మన దేశానికి ఎంతో గర్వకారణం అని డిజైనర్ జూజారే నాగరాజు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేనేత లోని డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డు అందుకున్న ధర్మవరం వాసి జూజారే నాగరాజు, మన ధర్మవరం పేరును ప్రపంచ వ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయిలో మారు మ్రేగేలా చేయాలనీ ధర్మవరం చేనేత కార్మికులందరూ, చేనేత పట్టణ ప్రముఖులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధర్మవరం మారుతి నగర్‌లో జూదం గుట్టు రట్టు ఆరుగురు అరెస్ట్



**ధర్మవరం, మార్చి 14 (మనసులో మాట)** పట్టణంలోని మారుతి నగర్ ప్రాంతంలో జూదం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ధర్మవరం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో నిందితుల వద్ద నుంచి రూ.27,500 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రెడ్డప్పకు అందిన సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు కార్డులను సీజ్ చేశారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# లెన్స్ కాట్ వద్దు లోకల్ ఆప్టికల్ ముద్దు"అంటూ ధర్మవరం లో ఆందోళన

## - లెన్స్ హాస్పిటల్‌కు వ్యతిరేకంగా ధర్మవరం లో నిరసన కార్యక్రమం

## - కార్పొరేట్ సంస్థల వల్ల స్థానికులకు ఉపాధి ప్రమాదం: ఆప్టికల్ అసోసియేషన్ ఆందోళన




**ధర్మవరం మార్చి 14 ( మనసులో మాట )** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ముంబాయికి చెందిన లెన్స్ హాస్పిటల్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు,సీపీఐ నాయకులు కలిసి లెన్స్ హాస్పిటల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. "లెన్స్ కాట్ వద్దు లోకల్ ఆప్టికల్ ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, ముంబాయికి చెందిన కార్పొరేట్ సంస్థ ధర్మవరం పట్టణంలోకి రావడం వల్ల స్థానికంగా ఆప్టికల్ దుకాణాల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే పెద్ద కార్పొరేట్ సంస్థలు రావడం వల్ల స్థానిక వ్యాపారులు మరియు కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత మంత్రి జోక్యం చేసుకుని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు సాయి రెడ్డి, హరికృష్ణ గుడిపాటి సురేష్,రమేష్, శ్రీకాంత్ రెడ్డి,హిమ బిందు,నాగరాజు ఆచారి,ప్రవీణ్ కుమార్,జబీ ఉల్లా,సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడుతాం

## 16వ రోజుకు చేరుకున్న దీక్షలు - జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్



**ధర్మవరం మార్చి 14 (మనసులో మాట)** .. మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, పరిష్కారం కానంతవరకు ఎంతటి వరకైనా పోరాడుతామని అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపేది లేదని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు. పట్టణంలోని హిందువులు కూడా రోజురోజుకు దీక్షకు మద్దతు పలుకుతూ నాటికి 16వ రోజుకు చేరుకుంది. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఈ దీక్షలకు పట్టణంలోని పూజారులు సుబ్బారావు పేట గంగాధర్, దారా పోతులయ్య పూజారి, సాయిరాం, పూజారి నాయుడు , మండల సూరి, సాయి నగర్ అక్కమ్మ, వెంకటప్ప, నారాయణస్వామి, అనిల్ కుమార్, రాజు పోతలే స్వామి గుడి, దుస్సా కృష్ణ, తదితరులు మద్దతు పలికారు. మద్దతు పలికిన వారందరికీ పేరుపేరునా డాక్టర్ వివేక్ కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం డాక్టర్ జయ కృష్ణ మాట్లాడుతూఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.

గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు.

# వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన వ్యక్తికి సన్మానం - ఏఐబిఎస్‌పి



**పలమనేరు, మార్చి14 (మనసులో మాట):** తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమరాజుకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు ఏఐబిఎస్పి రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి. మునిరత్నం,మణీ, సరస్వతి, చంద్ర మాట్లాడుతూ... పెద్దపంజాణి మండలం గోను మాకులపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడని, గంగవరం మండలం నాలుగు రోడ్ల వద్ద ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపడుతుండగా జనరేటర్ అకస్మాత్తుగా ఆన్ కావడంతో మహేంద్ర షాక్కు గురై అక్కడే కుప్పకూలిపోయాడని తెలిపారు. అటువైపు వెళుతున్న మానవ హక్కుల నాయకులు సోమరాజు విషయం తెలుసుకొని అక్కడకు చేరుకున్నారు. అతన్ని కాపాడ్డానికి ఎవరు సాహసించ లేకపోవడంతో ప్రాణానికి తెగించి కొయ్యలతో బాధితుడు వేలాడుతున్న కరెంట్ ఎగ్జిఫీజులను తొలగించాడు. అనంతరం సోమరాజు కరెంటు స్తంభం పైకి ఎక్కి చాకచక్యంగా మహేంద్రను కిందకి దింపి ఇతరుల సహాయముతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. అతను చేసిన సాహసాన్ని గుర్తించిన ఏఐబిఎస్పి నాయకులు సోమరాజును అభినందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. సోమరాజు ఈ త్యాగంతో పాటు గతంలో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు అందించారని కొనియాడారు. ఒక పేద కుటుంబం నుండి పొట్టకూటి కోసం ప్రమాదం అని తెలిసినా విద్యుత్ శాఖలో పనిచేస్తూ ప్రమాదంలో ఇరుక్కున్న మనిషిని చూసి కాపాడుదానికి ఎవరు ముందుకు రాకపోవడంతో తన ప్రాణం పోయిన పరవాలేదు బాధితుని కాపాడి వారి కుటుంబానికి పెద్ద దిక్కును అందించిన సోమరాజు సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం.సుబ్రమణ్యం, అమానుల్లా, సాంబశివ, ఆనంద్, బుజ్జి, శివన్న, రాజు, సూర, శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

## - క్యూలైన్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ - భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించండి....

## - భక్తులకు పోలీస్ వారి సూచన అనుసరిస్తూ సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి - జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

**కర్నూలు జిల్లా, మార్చి 14, (మనసులో మాట):** శ్రీశైల క్షేత్రం నందు జరగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. దేవస్థానం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వివిధ నుండి క్యూ లైన్లు పరిశీలించి భక్తుల భద్రత కొరకు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేశారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని గుడి ప్రవేశ మార్గం నందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (ఐఖీవీణలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. భక్తులకు పోలీస్ వారు సూచించే మార్గనిర్దేశాలను అనుసరిస్తూ సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా పాల్గొన్నారు.





# జనసేన పార్టీ ఉచిత రక్తదాన శిబిరం

**పల్నాడు, మార్చి 14, (మనసులో మాట):** జనసేన పార్టీ ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పగడాల శివపార్వతి ప్రారంభించారు. సత్తెనపల్లి తాలూకా సెంటర్లో జన సేన నాయకులతో కలిసి ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించి పులిహోర మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి సత్య బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ పార్వతి మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సంగటితంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నారని,ఉద్యమి సభ్యత్వంతో పేద బడుగు బలహీన వర్గాల వారి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని, నేడు రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుంది అంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులు పగడాల శ్రీనివాసరావు తదితరులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ పునఃనిర్మాణం



నందికొట్కూరు నియోజవర్గం పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో శ్రీ శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ వారు 14 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్, కూటమి ప్రభుత్వం 56 లక్షల సిజిఎఫ్ గ్రాంట్ ద్వారా మొత్తంగా 70 లక్షలతో శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి నూతన దేవాలయ పునఃనిర్మాణంనకు ఈ రోజు నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ గిత్త జయసూర్య గారు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో :- మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి, తిమ్మారెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గోవిందు, కాంతారెడ్డి, హరినాథ్ రెడ్డి, మల్లీ ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ, సన్నీ, జనార్ధన్, కరీం, ఆదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి ప్రసాద్, స్వామి, లింగాల స్వామి, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల పారిశుధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డ్స్ కు

# 2 నెలల పెండింగ్ జీతలు ఇవ్వండి

## - సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజీ హాస్టల్,కంటి ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డ్స్ కు 2నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన పద్మావతి,ఈగల్ ఏజెన్సీల మేనేజర్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు,మైమూద్,కుమార్, నాగరాజు లు ఏజెన్సీ వారితో మట్లాడుతూ కార్మికుల ఇబ్బందులు, బాధలు అధికారులకు వివరిస్తూ పద్మావతి,ఈగల్ ఏజెన్సీ 2 నెలల పెండింగ్ లో ఉండటం వలన కుటుంబాలు గడవక అప్పులపాలై అవమానాలు భరిస్తూ అర్ధాకాలితో బతుకుతున్నార ని గుర్తు చేశారు,ఈ ఏజెన్సీ లు కార్మికులతో చేయవలసిన పనే కాకుండా అదనపు పని చేయిస్తూ బానిసలకంటే హీనంగా చూస్తున్నారని తెలిపారు, ఈఎస్ఐ,పిఎఫ్ సక్రమంగా చెల్లించడశీ లేదు,టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తే కార్మికులకు నిరాశ మిగిలిందని, అక్రమ తొలగింపులు కార్మికులపై అరాచకత్వం పెరిగిందని బాధ వ్యక్తం చేశారు, ఏజెన్సీ అయితే మారింది కానీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వకపోవడం వలన కార్మికులు ఆకలితోనే బతుకుతున్నారు,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ++ఎ అధికారులు జోక్యంచేసుకొని వెంటనే ప్రభుత్వ సర్వజన వైద్యశాల పారిశుద్ధ, సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించా లని, ఉగాది శ్రీరామనవమి పండుగ రోజులు కూడా పస్తులు ఉండవలసి వస్తుందని గుర్తు చేశారు, పీఎఫ్, ఈఎస్ఐ,సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# పట్టణంలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

## ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్.





**ధర్మవరం మార్చి 14 (మనసులో మాట)..** జిల్లా కలెక్టర్, డీఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు రాయడానికి 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు 4, ప్రభుత్వ పాఠశాలలు 6 కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా సమయం ఉదయం 9 గంటల నుండి 12-45 నిమిషముల వరకు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా ఆయా పరీక్షా కేంద్రాలలో ఉదయం 8:30కే చేరుకోవాలని తెలిపారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు. ఎక్కడ కూడా ఆలస్యంగా పంపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వివరాలను తెలుపుతూ కాలేజీ సర్కిల్ వద్ద గల జీవి ఈ జెడ్పి గర్ల్స్ ఉన్నత పాఠశాల, సంజయ్ నగర్ లో బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల, సంజయ్ నగర్ లో బి ఎస్ ఆర్ బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేటలోని ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,ఎర్రగుంట, బత్తలపల్లి రోడ్డు కాకతీయ విద్యానికేతన్, పుట్టపర్తి రోడ్ యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిద్దయ్యగుట్టలోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రేగాటిపల్లి రోడ్డు జీవానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సుందరయ్య నగర్ లోని శ్రీ గణేష్ పురపాలక ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాలు కలవని తెలిపారు. కావున విద్యార్థులు గమనించి సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 15 మార్చి 2026


# గ్యాస్ దండిగా ఉన్నా కృత్రిమ కొరత

**దేశంలో ధరలను నియంత్రణలో ఉంచిన మోదీ ప్రభుత్వం**

**మూసీ పునరుజ్జీవానికి 50 మీటర్ల బఫర్ జోన్ అవసరం లేదు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు**



**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** దేశంలో గ్యాస్ దండిగా ఉన్నా కొందరు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం ధరలను నియంత్రణలో ఉంచిందని, మూసీ పునరుజ్జీవానికి 50 మీటర్ల బఫర్ జోన్ అవసరం లేదని స్పష్టం చేశారు. యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగినా మన దేశంలో మాత్రం ధరలు పెరగలేదని తెలిపారు. గతంలో గ్యాస్ ధర 1,200 రూపాయలు ఉంటే మోదీ ప్రభుత్వం 900 రూపాయలకు తగ్గించిందని గుర్తుచేశారు.

**సబర్మతి తరహాలో మూసీ అభివృద్ధి జరగాలి**

మూసీ పునరుజ్జీవానికి 7,000 కోట్లు కేటాయించడంపై స్పందిస్తూ ఈ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదని రామచందర్‌రావు అన్నారు. అయితే 50 మీటర్ల బఫర్ జోన్ నిబంధన అనవసరమని పేర్కొన్నారు. గాంధీ విగ్రహం ఏర్పాటుకు 100 ఎకరాలు కావాలా అని ప్రశ్నించారు. గుజరాత్‌లో ఎవరికీ నష్టం కలగకుండా సబర్మతి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేశామని ఈ సందర్భంగా వివరించారు.

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా ప్రయాణం

**రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ గొప్ప మార్పు : మంత్రి సీతక్క**

**ఢిల్లీలో జరిగిన 'షీ స్పార్క్ 2026' వేదికపై ఆదివాసీ బిడ్డ గళం**

**న్యూఢిల్లీ, మార్చి 14 (మనసులో మాట):** బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు తన జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్ 2026' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తాను ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసంతో ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు.

**కోర్టు బోను నుంచి న్యాయవాది వరకు**



ఢిల్లీ ఐఐటీలో జరిగిన ఈ కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్ని మలుపు తిప్పిందని గుర్తుచేశారు.

**ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక సాధికారత**

సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర కీలకమని సీతక్క పేర్కొన్నారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని తెలిపారు. తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో 46 లక్షలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక, ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, రుణాల ద్వారా వారిని ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

**నాయకత్వం వహించే స్థాయికి**

ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్' ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం కల్పించామన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని సీతక్క స్పష్టం చేశారు.

# నిర్భయ నిధికి ములుగు జిల్లా ఎంపిక

- **దేశవ్యాప్తంగా ఎంపికైన 10 జిల్లాల్లో చోటు దక్కించుకున్న ములుగు**
- **జిల్లాకు రూ.10 కోట్లు విడుదల.. కేంద్రమంత్రికి సీతక్క కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ, మార్చి 14 (మనసులో మాట):** నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సమ్మిళిత నగరాలు కార్యక్రమానికి ములుగు జిల్లా ఎంపికైందని మంత్రి సీతక్క తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 జిల్లాల్లో తెలంగాణ నుంచి ములుగుకు అవకాశం లభించడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకోసం రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం ఢిల్లీలో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయిన సీతక్క.. జిల్లా ఎంపికపై కృతజ్ఞతలు తెలుపుతూనే అంగన్వాడీ, క్రెష్ సెంటర్ల సమస్యలను వివరించారు.

**వేతనాల పెంపుపై కేంద్రమంత్రి సానుకూలత**

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో వర్కర్లకు కేవలం రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని చెప్పారు. వేతనాలు పెంచాలని చేసిన ప్రతిపాదనపై కేంద్రమంత్రి అన్నపూర్ణా దేవి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని వివరించారు.

**15,000 అంగన్వాడీ పోస్టుల భర్తీకి కసరత్తు**

త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని సీతక్క ప్రకటించారు. ఉపాధి హామీ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, మౌలిక వసతుల కోసం బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించామన్నారు. అంగన్వాడీల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్ ఫాస్ట్ కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు అందిస్తున్నామని, కేంద్రం కూడా వేతనాల్లో పెంపు చేపట్టాలని మంత్రి సీతక్క వెల్లడించారు.



# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్తు

## 22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట్ట ఫ్యాక్టరీ ప్రారంభం



- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **టన్ను ధర 21 వేలకు పెంపు.. రైతులు భారీగా సాగు చేయాలని పిలుపు**

**సిద్దిపేట, మార్చి 14 (మనసులో మాట):** ఆయిల్ పామ్ పంటకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, రైతులు దండిగా ఈ సాగు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మార్చి 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన ఫ్యాక్టరీని సందర్శించి పనులను పరిశీలించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టన్ను ధర 12 వేలు ఉంటే, కేంద్రంతో మాట్లాడి ఇప్పుడు 21 వేలకు పెంచామని చెప్పారు.

**నర్మెట్టలో 40 కోట్లతో రిఫైనరీ యూనిట్**

ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ ఇబ్బందులు లేవని, అన్ని విధాలా లాభదాయకమని తుమ్మల పేర్కొన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మళ్లాలని, లేకపోతే నష్టం జరుగుతుందని సూచించారు. సిద్ధిపేట కేంద్రంగా 300 కోట్లతో ఈ ఫ్యాక్టరీ పనులను పూర్తి చేయించామని, ఇక్కడ 40 కోట్లతో రిఫైనరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తామని వివరించారు. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తామని చెప్పారు. తన సొంత పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నానని, బాలకృష్ణ అనే దళిత రైతు ఈ పంటతో లాభాలు పొందుతున్నారని ఉదాహరణగా చెప్పారు. అంతర పంటలకు కూడా సబ్సిడీ ఇస్తామని, ప్రస్తుతం 30 జిల్లాల్లో ప్లాంటేషన్ జరుగుతోందని పేర్కొన్నారు.

**ప్రతి జిల్లాలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు కసరత్తు**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గుజరాత్ లోని అమూల్ పాల సేకరణ తరహాలో ఇక్కడ ఆయిల్ పామ్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ప్రతి జిల్లాకు ఒక ఫ్యాక్టరీని ప్రారంభించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ పంట పండదు అనే అపోహను తుమ్మల నాగేశ్వరరావు తొలగించారని కొనియాడారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా సురక్షితమైన ఈ పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలిచి అవగాహన కల్పిస్తామని మంత్రులు స్పష్టం చేశారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర



**మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్ల పాదయాత్ర**

**కొండగట్టును అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి హామీ**

**కరీంనగర్, మార్చి 14 (మనసులో మాట):**

కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీ కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10000 మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**బండి సంజయ్ బృందంపై తేనెటీగల దాడి**

కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్రలో అపశృతి చోటుచేసుకుంది. రామడుగు మండలం కోనరావుపేట వద్ద బండి సంజయ్ బృందంపై తేనెటీగలు దాడి చేశాయి. డ్రోన్ కెమెరా తేనెతుట్టెకు తగలడంతో ఈ ప్రమాదం జరిగి నలుగురు కార్యకర్తలు గాయపడ్డారు. రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ క్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు డ్రోన్ తగిలి తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. వెంటనే బండి సంజయ్, ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన నలుగురు బీజేపీ కార్యకర్తలను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడినా, అనంతరం తిరిగి మొదలైంది. కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర సాగనుంది. సాయంత్రానికి సంజయ్ కొండగట్టుకు చేరుకోనున్నారు.

**రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి**

తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. అంజన్న ఆశీర్వాద పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేల మంది పాల్గొనేలా ప్లాన్ చేశారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని బండి సంజయ్ పేర్కొన్నారు.

**విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా యాత్ర**

పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని బండి సంజయ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని గుర్తు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని, కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

**తుంగతుర్తి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆగ్రహం**

సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం అని సంజయ్ చెప్పారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలుస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభమైందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఇంద్రేశంలో దారుణం.. వాచ్‌మెన్ దంపతుల హత్య

**నిర్మాణంలో ఉన్న భవనం వద్దే కిరాతకంగా చంపిన దుండగులు**

**జీవనోపాధి కోసం నగరం వచ్చి శవాలుగా మారిన వైనం**

**ఇంద్రేశం, మార్చి 14 (మనసులో మాట):** నగర శివారు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ దంపతులను కొందరు దుండగులు దారుణంగా హత్య చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మహబూబాబాద్ జిల్లా గురుదు మండలం దొంగచింత తండాకు చెందిన దంపతులు సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) కొంతకాలం కింద జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనానికి వాచ్‌మెన్‌గా పనిలో చేరారు. అక్కడే నిర్మాణంలో ఉన్న భవనం దగ్గరే నివసిస్తున్నారు.

**ఉదయాన్నే వెలుగు చూసిన హత్యలు**

ఈ క్రమంలో శనివారం ఉదయం పనికి వచ్చిన భవన నిర్మాణ సిబ్బంది వాచ్‌మెన్ దంపతులను దారుణంగా హత్య చేసినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు ఘటనా స్థలిని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేపట్టారు. పాత కక్షల వల్ల ఈ హత్యలు జరిగాయా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

# దళిత అమ్మాయికి మోసం.. ఎమ్మెల్యే పీఏ అరెస్ట్

**ప్రేమ పేరుతో నమ్మించి వంచించిన శ్రీనివాస్**

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు**

**జయశంకర్ భూపాలపల్లి, మార్చి 14 (మనసులో మాట):** భూపాలపల్లి ఎమ్మెల్యే పీఏ శ్రీనివాస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ దళిత యువతిని ప్రేమపేరుతో మోసం చేశాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఎమ్మెల్యేకు పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ హనుమకొండలో పరిచయమైన చిట్యాల మండలానికి చెందిన ఓ దళిత అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. చాలాకాలంగా ప్రేమించుకోవడంతో పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అంతలోనే ఓ పోలీస్ కుటుంబానికి చెందిన అమ్మాయితో పెండ్లి సంబంధం కుదుర్చుకున్నాడు. విషయం తెలుసుకున్న బాధిత అమ్మాయి కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌పై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పెద్ద మనుషుల పంచాయితీలో సైతం శ్రీనివాస్ అమ్మాయితో పెండ్లికి నిరాకరించాడు. దీంతో అతడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అమ్మాయిని మోసం చేసిన కేసులో రిమాండ్‌కు పంపినట్టు చిట్యాల సీఐ మల్లేశ్ యాదవ్ తెలిపారు.

# 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

**స్మార్ట్ మొబిలిటీ, విద్యుత్ వాహనాలపై హైదరాబాద్‌లో చర్చ**

**రవాణా రంగ అభివృద్ధికి దోహదపడనున్న నేషనల్ సదస్సు**

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్మార్ట్ మొబిలిటీ, విద్యుత్ వాహనాలపై చర్చకు వేదికగా హైదరాబాద్ నిలవనుందని, దేశవ్యాప్తంగా రవాణా రంగం అభివృద్ధిపై ఈ సదస్సులో మేధోమథనం జరుగుతుందని వెల్లడించారు. రవాణా రంగం అభివృద్ధిపై చర్చించేందుకు హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ మొబిలిటీ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మిట్ నిర్వహణపై అధికారులతో మంత్రి సమీక్షించారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని, ఎలేట్స్ టెక్నోమీడియా నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ ముఖ్య భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు.

# ప్రయాణికుల్లా వచ్చి నిలువుదోపిడీ.. అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**సూర్యాపేట పోలీసుల చేతికి చిక్కిన దొంగల ముఠా**

**ఆంధ్ర, తెలంగాణలో 9 దోపిడీ కేసులు.. బంగారం, వెండి స్వాధీనం**

**సూర్యాపేట, మార్చి 14 (మనసులో మాట):** ప్రయాణికుల్లా నటిస్తూ అమాయక ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సూర్యాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా సభ్యులే ఆటో డ్రైవర్‌గా, ప్యాసెంజర్లుగా ఉండి లిఫ్ట్ పేరుతో దోపిడీలకు పాల్పడుతున్నట్లు ఎస్పీ నరసింహ శనివారం వెల్లడించారు. నిందితుల నుంచి 2.5 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, 1.5 కిలోల వెండి, 3 ఆటోలు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై రెండు రాష్ట్రాల్లో కలిపి 9 దోపిడీ కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది. నిందితుల దోపిడీ శైలి చాలా వింతగా ఉంటుందని ఎస్పీ వివరించారు. బస్టాపుల్లో ఉండే ప్రయాణికులను ఆటో ఎక్కించుకుని, వారు దిగాల్సిన చోట ఆపకుండా నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్తారు. అక్కడ ప్రయాణికులను బెదిరించి నగలు దోచుకుంటారు. సీసీఎస్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నారు. ఇలాంటి ఘటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వాహనాల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు.

# హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

**రాజశ్యామల ఆలయ ఉగాది ఉత్సవాలకు సాదర ఆహ్వానం**

**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ ఆయనకు ఆశీస్సులు అందజేశారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. సామాజిక ప్రగతి, భక్తి భావం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# పదో తరగతి పరీక్షలు ప్రారంభం

- రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- తొలిరోజు 5,28,239 మంది విద్యార్థుల హాజరు



**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):**

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరిగాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. అధికారులు 2,676 కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కేంద్రాల్లోకి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727 మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512 మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాలల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులు ఉండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.

**ఒక్క అభ్యర్థి కోసం ప్రత్యేక కేంద్రం**

నాగర్‌కర్నూలు జిల్లాలో ఒక విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఒక్క విద్యార్థి కోసం అధికారులు ప్రత్యేకంగా ఎగ్జామ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను నియమించారు. కేంద్రానికి పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఇదంతా చేసినా తీరా పరీక్ష సమయానికి ఆ విద్యార్థి హాజరుకాకపోవడంతో అధికారులు షాకిచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలో బ్రిడ్జి కోర్సుకు సంబంధించి పరీక్షల కోసం ఇటీవల దరఖాస్తులను స్వీకరించారు. ఇంటర్ పూర్తి చేసుకున్న వరుణ్ సందేశ్ అనే విద్యార్థి ఒక్కడే మ్యాథమేటిక్స్ పరీక్ష రాసేందుకు ఫీజు చెల్లించాడు. ఒక్కడే విద్యార్థి దరఖాస్తు చేసుకున్నా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఆ ఒక్కడి కోసమే జిల్లాలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఇంతా చేసినా ఆ విద్యార్థి హాజరుకాకపోవడంతో చేసిన ఏర్పాట్లన్నీ వృథా అయ్యాయి.

**తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి.. పరీక్ష రాసిన విద్యార్థి**

మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దుఃఖాన్ని దిగమింగుకుని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. తండ్రి మరణించిన పుట్టెడు దుఃఖంలో కూడా తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో పరీక్షా కేంద్రానికి వచ్చిన ఆ విద్యార్థిని చూసి గ్రామస్థులు చలించిపోయారు. తండ్రి కలలను నిజం చేయాలనే పట్టుదలతో ధనుశ్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నాడు. తండ్రిని కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని కళ్లలో నీళ్లతో పరీక్ష రాశాడు. అధికారులు, ఉపాధ్యాయులు ధనుశ్‌కు ధైర్యం చెప్పారు. సామాన్య కుటుంబానికి చెందిన నాగరాజు తన కొడుకును గొప్పగా చదివించాలని కలలు కనేవారని స్థానికులు తెలిపారు.

**గుండెపోటుతో టీచర్ మృతి.. శోకసంద్రంలో కొడుకు పరీక్ష**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలో జరిగిన మరో ఘటన అందర్నీ కలిచివేసింది. తండ్రి మరణించిన బాధలోనూ ఓ విద్యార్థి పదో తరగతి పరీక్షలకు హాజరయ్యాడు. మోత్కూరు పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూరెళ్ల హర్షవర్ధన్ తండ్రి కూరెళ్ల ఎల్లయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. ఎల్లయ్య గుండాల మండలం వస్తాకొండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. హర్షవర్ధన్‌కు శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమవడంతో తండ్రి చనిపోయాడన్న బాధలో ఉండి కూడా పరీక్షలకు హాజరయ్యాడు. పరీక్ష అయిపోయిన తర్వాత మధ్యాహ్నం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొని తలకొరివి పెడతాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకవైపు తండ్రి మరణించిన బాధ, మరోవైపు భవిష్యత్తు కోసం పరీక్ష రాయాల్సిన పరిస్థితి చూసి స్నేహితులు, ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు.

# 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా

- తెలంగాణ విద్యుత్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు
- 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను తట్టుకున్న విద్యుత్ సంస్థలు
- ఎంతటి లోడ్‌నైనా ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజు అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించాయి. మార్చి 13న నమోదైన ఈ గరిష్ట వినియోగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఆ రోజు ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను గ్రిడ్ విజయవంతంగా తట్టుకుందని తెలిపారు. గత ఏడాది మార్చి 18న నమోదైన 335.19 మిలియన్ యూనిట్ల రికార్డును ఇప్పుడు అధిగమించినట్లు పేర్కొన్నారు. గతంలో 17,162 మెగావాట్లుగా ఉన్న గరిష్ట డిమాండ్ రికార్డు కూడా ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయింది.



**పెరిగిన వినియోగం.. పక్కా ప్రణాళిక**

ఉష్ణోగ్రతలు పెరగడం, వ్యవసాయ అవసరాలు అధికమవ్వడం వల్ల విద్యుత్ వినియోగం పెరిగిందని భట్టి వివరించారు. రాబోయే రోజుల్లో 350 మిలియన్ యూనిట్లకు పైగా వినియోగం పెరిగినా తట్టుకునే సత్తా రాష్ట్రానికి ఉందన్నారు. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ నిర్వహణకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. బలమైన గ్రిడ్, సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఏ స్థాయి డిమాండ్‌నైనా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు



- డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేదు.. పుకార్లు నమ్మవద్దు
- కమర్షియల్ గ్యాస్ విషయంలోనే కొంత లోటు.. పరిష్కారానికి కేంద్రంతో చర్చలు
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.. హెల్ప్ లైన్ నంబర్ 180042500344
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** తెలంగాణలో గ్యాస్ కొరత లేదని, డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, డొమెస్టిక్ వినియోగదారులకు సరిపడా గ్యాస్ అందుబాటులో ఉందని వివరించారు. కేవలం కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రమే కొంత తగ్గుదల ఉందని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

**నిరంతరాయంగా డొమెస్టిక్ గ్యాస్ సరఫరా**

రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది డొమెస్టిక్ వినియోగదారులు ఉండగా, నెలకు సగటున 60 లక్షల సిలిండర్లు వినియోగిస్తున్నారు. గతంలో రోజుకు 2.15 లక్షల సిలిండర్లు సరఫరా చేసేవారని, ప్రస్తుత డిమాండ్ దృష్ట్యా దానిని 2.3 లక్షలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఇబ్బందుల్లోకి నెట్టవద్దని కోరారు. గృహ అవసరాల సిలిండర్లకు ఎలాంటి లోటు లేదని ఆయన పునరుద్ఘాటించారు.

**కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో తగ్గుదల**

హోటళ్లు, వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 20 శాతం మాత్రమే సరఫరా చేస్తోందని, గతంలో రోజుకు 23000 వస్తుంటే ప్రస్తుతం 6200 మాత్రమే వస్తున్నాయని చెప్పారు. ఈ సమస్యపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని, త్వరలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ సంస్థలకు కమర్షియల్ గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.

**బ్లాక్ మార్కెట్ పై ఉక్కుపాదం**

ఎవరైనా కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా లేదా బ్లాక్ మార్కెట్ కు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. దీనికోసం సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్ 180042500344 ను సంప్రదించవచ్చని సూచించారు. అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
ఆదివారం
15 మార్చి 2026




# ఎల్బీనగర్-హయత్ నగర్ డబల్ డెక్కర్ ఫ్లైఓవర్

- 950 కోట్లతో మెట్రోతో కలిపి భారీ ప్రాజెక్టు.. త్వరలోనే కేంద్రం ఆమోదం
- హయత్ నగర్ లో 10 కోట్లతో రోడ్డు విస్తరణకు కోమటిరెడ్డి శంకుస్థాపన

**ఎల్బీనగర్, మార్చి 14 (మనసులో మాట):** ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 950 కోట్ల రూపాయల వ్యయంతో మెట్రో రైలుతో కూడిన డబల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించనున్నట్లు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హయత్ నగర్ లో 10 కోట్ల రూపాయలతో పాత నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేయడంతో డబల్ డెక్కర్ రోడ్డుకు సానుకూలత లభించిందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 200 కోట్లను ముందస్తుగా చెల్లిస్తోందని వెల్లడించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి ఈ ప్రాజెక్టుకు తుది అనుమతులు తీసుకువస్తామన్నారు.

### నలువైపులా రోడ్ల విస్తరణ

ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో 400 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధి చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. హయత్ నగర్ నుంచి తారామతి పేట్, కోహెడ ఫ్రూట్ మార్కెట్, ఇంజాపూర్ వంటి కీలక రోడ్లను విస్తరిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ జాతీయ రహదారి వెంబడి 10 వేల కోట్ల రూపాయలతో సర్వీస్ రోడ్లను కూడా నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, ఉచిత బస్సు, కరెంటు వంటి పథకాలతో పేదలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవం ఎంతో అవసరమని, ఇళ్లు కోల్పోయే వారికి ప్రభుత్వం పూర్తి పునరావాసం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.

### మూసీ ప్రక్షాళనపై విపక్షాల విమర్శలు సరికావు

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. మూసీ కాలుష్యం వల్ల పరివాహక ప్రాంత





ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించాలన్నారు. గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ పై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉందని, అందుకే భారీ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ డబల్ డెక్కర్ రోడ్డుతో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయేవారికి టీడీఆర్ ఇచ్చి ఆదుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఎన్సీ మోహన్ నాయక్, నేషనల్ హైవే సీఈ ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





# కలికితురాయి ప్రారంభం

- వస్త్ర వ్యాపార రంగంలోకి రజినీ సాయిచంద్ అడుగులు
- వనస్థలిపురంలో అందుబాటులోకి పట్టు, చేనేత వస్త్రాలయం

**ఎల్బీనగర్, మార్చి 14 (మనసులో మాట):**

"కలికితురాయి" చేనేత, పట్టు వస్త్రాలయాన్ని దివంగత సాయిచంద్ సతీమణి రజినీ సాయిచంద్ శనివారం ఘనంగా ప్రారంభించారు. వనస్థలిపురంలో నూతన వ్యాపారాన్ని మొదలుపెట్టిన ఆమె, మహిళలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులోకి తెచ్చారు. ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ పరిధిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వనస్థలి హిల్స్ ప్రాంతంలో ఈ షోరూమ్‌ను తన కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించారు.

### వనస్థలిపురంలో మొదటి షోరూమ్

ఈ సందర్భంగా రజినీ సాయిచంద్ మాట్లాడుతూ పచ్చదనానికి మారుపేరైన వనస్థలిపురం ప్రాంతంలో తమ మొదటి షోరూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళలకు సరికొత్త నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ షోరూమ్‌లో పట్టు, చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచామని, పేద, మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలలో ఇవి లభిస్తాయని వెల్లడించారు.

### సరికొత్త డిజైన్లతో వస్త్రాలు

నిర్వాహకులు కాల్వ రాంరెడ్డి, రాధికలు మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంత మహిళల కోసం వైవిధ్యమైన డిజైన్లతో పట్టు, చేనేత చీరలను సిద్ధం చేశామన్నారు. తమ వద్ద నాణ్యతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సహస్ర, రాఘవ, హర్షిత నది, చరిష్ చందు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చాక నష్టపోయింది ఉద్యమకారులే

- మధుయాష్కి గౌడ్
- గత పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం
- సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని హామీ

**హైదరాబాద్, మార్చి 14 (మనసులో మాట):** తెలంగాణ వచ్చిన తర్వాత అత్యధికంగా నష్టపోయింది ఉద్యమకారులేనని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు ఈ బడ్జెట్ సమావేశాల్లోనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ సమాఖ్య' ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు తమ రక్తం ధారపోసి త్యాగం



చేశారని గుర్తు చేశారు.

### ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

బిడ్డల ప్రాణాలు పోవద్దన్న బాధతో సోనియా గాంధీ స్పందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మధుయాష్కి గౌడ్ తెలిపారు. ఉద్యమకారుల మనోవేదనను అర్థం చేసుకుని వారి సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషకులు పాశం యాదగిరి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది

### ఏడుస్మార్ట్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించిన నవజీవన్ రెడ్డి, నర్సింహా రెడ్డి

### పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి పునాది వేసేలా విద్యాబోధన



**ఎల్బీనగర్, మార్చి 14 (మనసులో మాట):** చిన్నారుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది అని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడుస్మార్ట్ ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రీ-ప్రైమరీ విద్య ఎంతో ముఖ్యమని తెలిపారు.

### ఆటపాటలతో సృజనాత్మక విద్యాబోధన

ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారికి మంచి విద్యా వాతావరణం కల్పించడం పాఠశాలల బాధ్యత అని నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. చిత్రసీమ కాలనీలో ఏడుస్మార్ట్ ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం కావడం అభినందనీయమని, చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

### ముస్లింల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది: జక్కిడి ప్రభాకర్ రెడ్డి

### మన్సూరాబాద్ లో కానుకలు అందజేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి



**ఎల్బీనగర్, మార్చి 14 (మనసులో మాట):** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పురస్కరించుకుని టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రజా ప్రభుత్వ కానుకలను పంపిణీ చేశారు. మన్సూరాబాద్ లోని తమ నివాసంలో పేద ముస్లిం కుటుంబాలకు ఈ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మరిన్ని సంక్షేమ పథకాలు వారికి చేరువయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి బంధుమిత్రునిలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### అండగా నిలిచిన యువజన కాంగ్రెస్

రాష్ట్రంలో ముస్లిం సోదరుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్యాంచరణ్ రెడ్డి, యరమల రామచంద్రా రెడ్డి, కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు. అలాగే జక్కిడి సత్య తేజ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం నరసింహారెడ్డి, పృథ్వీరాజ్, విట్టల్ రెడ్డి, శ్యామల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గిరి స్వామి, ఎర్ర మహేందర్, సుక్క వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

# బాధిత కుటుంబాలకు సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ భరోసా

### అనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్య, విజయ్‌లను పరామర్శించిన సర్పంచ్

### ఆర్థిక సాయం అందజేత.. అండగా ఉంటామని హామీ



**జనగామ, మార్చి 14 (మనసులో మాట):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడ ఎస్సీ కాలనీకి చెందిన బాధిత కుటుంబాలను సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎర్ర మల్లయ్యను, అదే కాలనీకి చెందిన ఇటుకల విజయ్‌ను సర్పంచ్ వేర్వేరుగా వారి ఇళ్లకు వెళ్లి పలకరించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇస్తూ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుకూరి నరసయ్య, గోడిశాల శ్రీనివాస్ పాల్గొనగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఐలయ్య, చింత బిక్షమయ్య, జోగు ముత్తయ్య, చింత చంద్రయ్య, ఉప్పుల యాదగిరి, కొంగ అశోక్, చింత ఎల్లయ్య, గాదరి కొండయ్య, ఉప్పుల అంజయ్య, ఉప్పుల బాబు, చింత బిక్షం, బర్ల ఎల్లయ్య హాజరయ్యారు. వీరితో పాటు కాంగ్రెస్ యువజన నాయకులు కారుపోతుల యాకస్వామి, చింత బాబు, కారుపోతుల మహేష్, ఆకుల సంతోష్, కారుపోతుల సతీష్, గాదరి బాబు, పత్తేపురపు శేఖర్, తోటకూరి మహేష్, ఉప్పుల విజయ్, చింత సాగర్, ఉప్పుల శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నర్సాపూర్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

**ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**

నర్సాపూర్‌లో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ శనివారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా హాళ్లను సందర్శించి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రశాంతంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ తనిఖీలో తాసిల్దార్ శ్రీనివాస్, పరీక్షా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి తొలి పరీక్ష

**మొదటి రోజు తెలుగు పరీక్షకు 99.83 శాతం హాజరు**

**పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయ**



**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**

హవేలీ ఘన్పూర్ మండలం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా మొదటి రోజు విజయవంతంగా ముగిశాయని పేర్కొన్నారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,220 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 19 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇది 99.83 శాతంగా నమోదు అయిందన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 14 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 09 మంది మాత్రమే హాజరయ్యారని 05 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఇది 64.28 శాతంగా నమోదైందని అన్నారు. జిల్లాలో 03 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయుల సలహాలు, పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

**కేంద్రాల వద్ద బీఎన్ఎస్ సెక్షన్ 163 అమలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: అదనపు ఎస్పీ మహేందర్**

**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**

జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల భద్రతా ఏర్పాట్లను అదనపు ఎస్పీ మహేందర్ శనివారం పరిశీలించారు. పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ కేంద్రాలను సందర్శించి నిబంధనల అమలును పర్యవేక్షించారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఉంచామని ఆయన తెలిపారు. కేంద్రాల పరిసరాల్లో బీఎన్ఎస్ సెక్షన్ 163 అమలులో ఉందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల లీకేజీ, చీటీలు పంపడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల రవాణాకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశామని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.







# హోప్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**కొండ విజయ్ కుమార్ మానవతా దృక్పథం గొప్పది**

**175వ వారం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మిరియాల రాఘవ రావు**

**శేరిలింగంపల్లి, మార్చి 14 (మనసులో మాట):**

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు అన్నారు. సమాజానికి తనవంతుగా సాయం చేయాలనే మానవతా దృక్పథంతో అన్నదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నూట డెబ్బై ఐదో వారం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**నిరంతరాయంగా అన్నదాన సేవలు**

ఈ కార్యక్రమంలో యువనాయకులు మిరియాల ప్రీతమ్ తో కలిసి రాఘవ రావు స్వయంగా ప్రజలకు భోజనాలు వడ్డించారు. ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భోజనానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోప్ సభ్యులు తీసుకుంటున్న జాగ్రత్తలు ప్రశంసనీయమని తెలిపారు. ఏ లోటు లేకుండా ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సాధారణ విషయం కాదని రాఘవ రావు పేర్కొన్నారు.

**నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు**

అనేక సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న కొండ విజయ్ కుమార్ తో పాటు ఫౌండేషన్ సభ్యులను రాఘవ రావు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని మంచి పనులను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

- అధికారులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశం
- పైప్‌లైన్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచన



**జుక్కల్, మార్చి 14 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామీణ తాగునీటి శాఖ అధికారులతో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన కనీస వసతుల్లో తాగునీరు అత్యంత కీలకమైందని, దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు.

**మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి**

పైప్‌లైన్ల మరమ్మతులు, నిర్వహణ పనులను తక్షణమే పూర్తి చేసి నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మోటార్ల సమస్యల వంటి చిన్న చిన్న లోపాలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. నీటి వృథా కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**నిరంతర పర్యవేక్షణ అవసరం**

ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఆవాస ప్రాంతానికి తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని, తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఒక గొప్ప ఊరట

- సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే విజయరమణ రావు
- 75 లక్షల 88 వేల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ



**పెద్దపల్లి, మార్చి 14 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్‌లో శనివారం నాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 238 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 75,88,000 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు ఈ నిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ రెండు రూపాయలకే రేషన్ బియ్యం పథకం ప్రవేశపెడితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు కూడా సన్న బియ్యంతో భోజనం చేయాలనే లక్ష్యంతో కొత్త పథకాన్ని తెచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

**నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యి కోట్ల నిధులు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి పనులు మంజూరు కావడం మన అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతి క్షణం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తున్నానని, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన సాగిస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని వెల్లడించారు. రాష్ట్రంలోనే సేవల విషయంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మొదటి స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్య సేవలు**

ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నవజాత శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతోందని వివరించారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి సహకారంతో పెద్దపల్లి ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను కూడా ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి పేదల ప్రాణాలకు రక్షణ కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.

**రైతులకు, పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం**

అడిగిన వారికి కాదనకుండా కొత్త రేషన్ కార్డులను అందించామని, రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలందరికీ సన్న బియ్యాన్ని అందించి ఆకలి తీరుస్తున్నామని చెప్పారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, త్వరలోనే బస్సు డిపోను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా తమ ప్రయాణం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నుగ్గిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్లు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందుకుని తమ కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పేద కుటుంబాలకు ఈ సాయం ఒక వరమని నాయకులు కొనియాడారు.





# విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

- ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో సత్కారం
- మరణించిన డ్రైవర్ కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం

**శేరిలింగంపల్లి, మార్చి 14 (మనసులో మాట):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులుగా పేరి వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం మయూరి నగర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక తాత్కాలిక అధ్యక్షులు కే. కోటయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు

ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. పేరి వెంకట్ రెడ్డి ఉపాధ్యాయ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర స్థాయి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన కష్టపడే తత్వం, నిబద్ధత వల్లే ఈ గౌరవం దక్కిందని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### బాధిత కుటుంబానికి అండగా ఐక్యవేదిక

ఇదే వేదికపై మానవత్వాన్ని చాటుకుంటూ ఒక పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి వలస వచ్చి మియాపూర్‌లో నివాసం ఉంటున్న శర్మ, గత నెల రోడ్డు ప్రమాదంలో మరణించారు. డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న శర్మ మృతితో ఆ కుటుంబం వీధిన పడింది. విషయాన్ని తెలుసుకున్న ఐక్యవేదిక సభ్యులు పది వేల రూపాయల నగదును సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక నాయకులు, మయూరి నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. కష్ట కాలంలో తమ జిల్లా వాసికి అండగా నిలిచిన ఐక్యవేదిక సభ్యుల చొరవను పలువురు అభినందించారు. సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

# విద్యార్థి జీవితాన్ని మార్చే శక్తి విద్యకే సొంతం

- మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సాయం
- పేద విద్యార్థికి ల్యాప్ ట్యాప్ అందజేత



**శేరిలింగంపల్లి, మార్చి 14 (మనసులో మాట):**
మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో నివసించే రవీందర్ నాయక్ కుమారుడు పాత్లవత్ ఓంప్రకాష్ నాయక్ అనే విద్యార్థికి విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తన సొంత నిధులతో ల్యాప్ ట్యాప్ ను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు చదువులో మరింత ముందుకు సాగాలని, డిజిటల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. నేటి కాలంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

### గ్రామీణ విద్యార్థులకు అండగా ఉండాలి

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఆధునిక విద్యా వనరులను పొందేలా సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. చదువు ద్వారానే విద్యార్థి జీవితంలో వెలుగులు నిండుతాయని, ప్రతి ఒక్కరూ లక్ష్యం వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, రవీందర్ నాయక్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు సీతారాం నాయక్, గోపి నాయక్, సుధాకర్, అబ్రహాం, మోహన్ నాయక్, భీమ్రాజు తదితరులు హాజరయ్యారు. ఉప్పలపాటి శ్రీకాంత్ చేసిన ఈ సాయం పట్ల విద్యార్థి కుటుంబ సభ్యులు, తండా ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

**పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి పిలుపు**



**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**
శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ స్పీకర్
పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా ఆత్మవిశ్వాసంతో, సానుకూల దృక్పథంతో ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు.

### ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మెదక్ పట్టణంలో ప్రగతి ప్రణాళిక పనులు

- వార్డుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
- జంతు జనన నియంత్రణ కేంద్రం సందర్శన




**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**
మెదక్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం 2, 3, 30, 31 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అలాగే జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని పాలకవర్గం సందర్శించింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అక్కడి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ భవాని, పారిశుద్ధ్య సిబ్బంది, వార్డు ప్రజలు హాజరయ్యారు.

# మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురు మృత్యువాత
- శుభకార్యానికి వెళ్లి వస్తుండగా విషాదం

**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ వద్ద జాతీయ రహదారి 765 డీ పై బైక్ ఘోర ప్రమాదానికి గురైంది. నర్సాపూర్ వైపు నుంచి మెదక్ వెళ్తున్న బైక్ ను మెదక్ నుంచి సంగారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు. రంగంపేట గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ విషాదం జరిగింది.

### మృతుల గుర్తింపు

మృతులు హవేలీ ఘనపూర్ మండలం బూర్గుపల్లికి చెందిన తండ్రీకొడుకులు అమృత్ గౌడ్ (51), శివర్ధన్ గౌడ్ (13) తో పాటు బొగడ భూపతిపూర్ కు చెందిన సాయ గౌడ్ (32) గా గుర్తించారు. ముగ్గురు ఒకేసారి మరణించడంతో బూర్గుపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉండటం చూసి స్థానికులు కన్నీరు మున్నీరు అయ్యారు.

### పోలీసుల దర్యాప్తు

కొల్చారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బస్సు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు.



# గంగాదేవిపల్లెలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు వేగవంతం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో స్లాబ్ పనులు పూర్తి**

**పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సంక్షేమ శాఖ**



**గొల్లపెల్లి, మార్చి 14 (మనసులో మాట):**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం భవనానికి స్లాబ్ పోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ భవనం అందుబాటులోకి వస్తే గ్రామంలోని చిన్నారులకు, గర్భిణీలకు మెరుగైన వసతులు కలుగుతాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లె గ్రామ సర్పంచ్ కొలకాని జలంధర్, ఉపసర్పంచ్ మని సాయి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ బాల్సాని రాజు, వార్డు సభ్యుడు బోయపోతు రాజేష్, ఇతర సభ్యులు పనులను పర్యవేక్షించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పంచాయతీ ఏఈ కళ్యాణ్, అసిస్టెంట్ ఏఈ హరీష్ సాంకేతిక పరమైన సూచనలు చేస్తూ పనులను వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ హాజరయ్యారు. గ్రామాభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రం పాత్ర ఎంతో కీలకమని, పిల్లల ప్రాథమిక విద్యకు ఇది సరైన వేదికగా మారుతుందని వారు పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్లాబ్ పనులను వీక్షించారు. పనులు త్వరగా పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థుల రవాణా ఖర్చు భరించిన ఉపసర్పంచ్ ముత్యాల స్వామి

**పరీక్షలకు వెళ్లే చిన్నారులకు ఆర్థిక తోడ్పాటు**

**వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు**



**గొల్లపెల్లి, మార్చి 14(మనసులో మాట):**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మానవత్వం చాటుకున్న సంఘటన చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదో తరగతి పరీక్షలు రాయడానికి గొల్లపల్లి కేంద్రానికి వెళ్లే విద్యార్థులకు గ్రామ ఉపసర్పంచ్ ముత్యాల స్వామి అండగా నిలిచారు. పరీక్షా కేంద్రం దూరం కావడంతో విద్యార్థులు పడే ఇబ్బందులను గమనించిన ఆయన, వారికి రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నారు. మొత్తం ఇరవై ఆరు మంది విద్యార్థులకు ముత్యాల స్వామి ఈ సాయం అందించారు. వీరిలో పద్నాలుగు మంది బాలికలు, పన్నెండు మంది బాలురు ఉన్నారు. వీరంతా పరీక్షా కేంద్రానికి వెళ్లి రావడానికి ఐదు రోజుల పాటు అయ్యే రవాణా ఖర్చులను ఆయనే స్వయంగా భరించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి పరీక్షకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ చొరవ తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల స్వామి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మన గ్రామం నుండి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా లేదా మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించే విద్యార్థులకు తగిన బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. చదువులో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సాయం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ రమాదేవి

**విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల పరిశీలన**



**మెదక్, మార్చి 14 (మనసులో మాట):**
మెదక్ జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ రమాదేవి, ఎస్ఎస్సి అధికారి మహేందర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల, సెయింట్ డాన్ బాస్కో పాఠశాలలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు..

## ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం



వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.



## గాయాలు త్వరగా మానిపోవాలన్నా, నొప్పుల నుంచి ఉపశమనం లభించాలన్నా..

# ఈ చిట్కాలను పాటించండి..

క్రీడల్లో పాల్గొన్నప్పుడు, వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసినప్పుడు, పలు ఇతర సందర్భాల్లో మనకు అనుకోకుండా గాయాలు అవుతుంటాయి. అవి పుండ్లుగా కూడా మారుతుంటాయి. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో తీవ్రమైన నొప్పి కూడా ఉంటుంది. గాయాలు అయినప్పుడు రక్తస్రావం కూడా ఒక్కోసారి అధికంగా అవుతుంది. అయితే గాయాలు మరీ తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. కానీ సాధారణ గాయాలు అయినప్పుడు, పుండ్లుగా మారినప్పుడు, నొప్పి ఉన్నప్పుడు పలు ఇంటి చిట్కాలను పాటిస్తే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. మన ఇండ్లలో లభించే సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి గాయాలను, పుండ్లను, నొప్పిని సులభంగా తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆయా చిట్కాలు చాలా అద్భుతంగా పనిచేస్తాయి.

ఆముదం, పసుపు..

గాయాలు, పుండ్లు, నొప్పిని తగ్గించేందుకు ఆముదం అద్భుతంగా పనిచేస్తుంది. ఒక టీస్పూన్ ఆముదాన్ని తీసుకుని కొద్దిగా వేడి చేసి గాయంపై మర్దనా చేయాలి. తరువాత గాయం అయిన భాగాన్ని వస్త్రంతో చుట్టి కట్టులా కట్టాలి. 20 నుంచి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత తీసేయాలి. రాత్రి పూట కట్టు కడితే రాత్రంతా దాన్ని అలాగే ఉంచి మరుసటి రోజు ఉదయం తీసేయాలి. దీని వల్ల నూనె లోపలికి శోషించుకోబడుతుంది. దీంతో గాయం త్వరగా మానుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గాయాలు, పుండ్లు, నొప్పులను తగ్గించేందుకు పసుపును కూడా ఉపయోగించవచ్చు. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుండ్లు త్వరగా మానిపోతాయి. అన్ని రకాల గాయాలు, నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. పావు టీస్పూన్ పసుపును ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి తాగాలి. ఉదయం, సాయంత్రం ఇలా చేయాల్సి ఉంటుంది. దీని వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**అల్లం..**

గాయాలు, పుండ్లను తగ్గించేందుకు పసుపు, నెయ్యి మిశ్రమం కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు గాను కొద్దిగా పసుపు, నెయ్యిని తీసుకుని బాగా కలిపి పేస్ట్‌లా మార్చాలి. అనంతరం గాయాన్ని లేదా పుండును శుభ్రం చేసి దానిపై ముందు సిద్ధం చేసుకున్న మిశ్రమాన్ని రాసి ఆపై కట్టు కట్టాలి. ఇలా రోజుకు 2 సార్లు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేయవచ్చు. అలాగే అల్లంను తీసుకున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు. ఇవి నొప్పులను తగ్గించి గాయాలు త్వరగా మానేలా చేస్తాయి. రోజువారి ఆహారంలో అల్లంను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా అల్లం రసం తాగవచ్చు. అలాగే అల్లం రసం కలిపిన గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. దీని వల్ల కూడా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గాయాలు త్వరగా మానుతాయి.

**ఆవనూనె..**

ఇక నొప్పులను తగ్గించి గాయాలు మానేలా చేయడంలో ఆవనూనె కూడా బాగానే పనిచేస్తుంది. ఇందులోనూ యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆవనూనెను కొద్దిగా తీసుకుని వేడి చేయాలి. అనంతరం దాన్ని నొప్పి ఉన్న ప్రదేశంలో రాసి సున్నితంగా మర్దనా చేయాలి. 15 నిమిషాల పాటు ఇలా చేయాల్సి ఉంటుంది. దీని వల్ల వాపు, నొప్పి తగ్గిపోతాయి. అలాగే గాయాలపై రాసి కట్టు కడితే అవి త్వరగా మానిపోతాయి. అలాగే గాయాలు అయినవారు, నొప్పులు ఉన్నవారు పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దానిమ్మ పండ్లను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటి జ్యూస్‌ను అయినా తాగవచ్చు. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, పసుపు వేసి కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ విధంగా ఆయా చిట్కాలను పాటించడం వల్ల గాయాలు త్వరగా నయం అయ్యేలా చూసుకోవచ్చు. నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

# తరచూ ఫుట్ మసాజ్ చేయడం వల్ల ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆయుర్వేదంలో బాడీ మసాజ్‌కు ఎంతో ప్రాధాన్యతను కల్పించారన్న విషయం అందరికీ తెలిసిందే. ఆయుర్వేదంలో పలు రకాల చికిత్సా పద్ధతుల్లో భాగంగా బాడీ మసాజ్ కూడా చేస్తారు. ఇందుకు గాను పలు రకాల నూనెలను పలు ఔషధాలతో కలిపి ఉపయోగిస్తారు. తరువాత స్టీమ్ బాత్ లేదా స్నానం చేయాల్సి ఉంటుంది. ఇలా ఆయుర్వేదంలో కొన్ని రకాల చికిత్సల్లో పద్ధతులను అనుసరిస్తారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. వారంలో కనీసం ఒకసారి అయినా సరే ఇలా బాడీ మసాజ్ చేసుకుని స్నానం చేయాలని ఆయుర్వేదం చెబుతోంది. అందుకనే చాలా మంది సెలబ్రిటీలు కూడా ఇలా తరచూ పాటిస్తుంటారు. అయితే బాడీ మసాజ్ మాత్రమే కాకుండా ఆయుర్వేదంలో ఫుట్ మసాజ్.. అంటే పాదాల మసాజ్‌కు కూడా అధిక ప్రాధాన్యతను కల్పించారు. దీని వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.



**మానసిక సమస్యలకు..**

మన శరీరంలో భిన్న అవయవాలకు మసాజ్ చేస్తే భిన్న రకాల లాభాలు కలుగుతాయి. అయితే దాదాపు అన్ని అవయవాలను కలిపే నాడులు మాత్రం పాదాలకు అనుసంధానమై ఉంటాయి. అందువల్ల పాదాలకు మసాజ్ చేస్తే అనేక అవయవాలు, కణాలు ఉత్తేజితం చెందుతాయి. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుకనే ఫుట్ మసాజ్‌కు అంతటి ప్రాధాన్యత ఏర్పడింది. ఫుట్ మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మానసిక సమస్యలు ఉన్నవారికి, మానసిక ఆరోగ్యం సరిగ్గా లేని వారికి ఫుట్ మసాజ్ ఎంతో దోహదం చేస్తుంది. దీని వల్ల ఆయా సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.

**స్త్రీల ఆరోగ్యానికి..**

ఫుట్ మసాజ్ వల్ల శరీరంలోని అనేక నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో శరీరానికి ఉత్తేజం లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. ఇక ఫుట్ మసాజ్ వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. నాడులు రిలాక్స్ అవుతాయి. హార్మోన్ల పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల నెలసరి సక్రమంగా వస్తుంది. రుతు సమస్యలు తొలగిపోతాయి. అధిక రక్తస్రావం ఉండదు. మెనోపాజ్ దశలో ఉండే మహిళలు చికాకు, ఆందోళనను తగ్గించుకోవచ్చు. శరీరం అసౌకర్యంగా ఉందన్న భావన తొలగిపోతుంది. గర్భిణీలకు ఫుట్ మసాజ్ వల్ల ఎంతో మేలు జరుగుతుంది. పాదాల వాపులను తగ్గించుకోవచ్చు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. సుఖ ప్రసవం అయ్యేందుకు వీలు కలుగుతుంది. పాదాల్లో నీరు తగ్గి వ్యాధులు రాకుండా ఉంటాయి.



**మెదడు ఆరోగ్యానికి..**

ఫుట్ మసాజ్ వల్ల కళ్లకు సంబంధించిన అనేక నాడులు ఉత్తేజితం చెందుతాయి. దీని వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. కంటి సమస్యలు తగ్గుతాయి. కండరాలకు కూడా ఈ మసాజ్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల కండరాల బలహీనత తొలగిపోతుంది. కండరాల నొప్పులు తగ్గుతాయి. అలాగే మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్‌గా మారుతారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వృద్ధాప్యంలో అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఫుట్ మసాజ్ వల్ల తలకు అనుసంధానం అయి ఉండే నాడులు సైతం ఉత్తేజితం చెందుతాయి. దీని వల్ల తలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. తలనొప్పి తగ్గుతుంది. పాదాలకు, వెన్నెముకకు కలిపే నాడులు పాదాలలో ఉంటాయి. కనుక ఫుట్ మసాజ్ చేస్తే ఆయా నాడులు సైతం యాక్టివేట్ అవుతాయి. దీని వల్ల వెన్నెముకకు శక్తి లభించి వెన్నెముక బలంగా మారుతుంది. ఇలా ఫుట్ మసాజ్ చేయడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# పెళ్లికొడుకు అయిన టీమిండియా స్టార్ క్రికెటర్

## భార్య ఆస్తి ఎంతో తెలుసా?

భారత క్రికెట్ జట్టు స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన జీవితంలో కొత్త ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు. తన చిన్ననాటి స్నేహితురాలు వంశిక చద్దాను ఆయన నేడు (మార్చి 14, 2026) వివాహం చేసుకోబోతున్నారు. ముస్సోరీలో అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ వేడుక వైభవంగా జరుగుతోంది. కుల్దీప్, వంశికలది కాన్పూర్‌లో మొదలైన అందమైన ప్రేమకథ అని వారి సన్నిహితులు చెబుతున్నారు. పొరుగు ఇళ్లలో పెరిగిన వీరిద్దరి మధ్య ఉన్న చిన్ననాటి స్నేహం కాలక్రమేణా ప్రేమగా మారింది. 2025లో ఈ జంట తమ నిశ్చితార్థాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. నిజానికి గతేడాదే పెళ్లి జరగాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడి ఈరోజు శుభముహూర్తం ఖరారైంది.

వంశిక చద్దా నేపథ్యం ఇదే.. లైమ్‌లైట్‌కు దూరంగా ఉండటానికి ఇష్టపడే వంశిక చద్దా వృత్తిరీత్యా కార్పొరేట్ ఉద్యోగి. ఆస్ట్రేలియాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఈమె ప్రస్తుతం ఎల్ఐసీ సంస్థలో పని చేస్తున్నారు. ఆమె తండ్రి యోగేష్ చద్దా కూడా అదే సంస్థలో పని చేయడం విశేషం. నిరాడంబరమైన మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వంశిక, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో కుల్దీప్ యాదవ్ -- వంశికల ఆస్తుల గురించి ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. పలు నివేదికల ప్రకారం వారి ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి.. టీమిండియా మ్యాచ్ ఫీజులు, ఐపీఎల్ (ఢిల్లీ క్యాపిటల్స్) కాంట్రాక్టులు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా కుల్దీప్ దాదాపు రూ.34 కోట్ల నికర విలువను కలిగి ఉన్నారు. ఇకపోతే వంశిక చద్దా ఆస్తుల విషయానికి వస్తే.. తన కార్పొరేట్ ఉద్యోగం ద్వారా వంశిక సుమారు రూ.40 -- 50 లక్షల వరకు ఆస్తిని కలిగి ఉన్నట్లు సమాచారం. ఆర్థికంగా కుల్దీప్ చాలా ముందంజలో ఉన్నప్పటికీ, వీరిద్దరి మధ్య ఉన్న బంధం ఆస్తులకు అతీతమని వారి సన్నిహితులు చెబుతుంటారు.

### రాయల్ వెడ్డింగ్ కార్డ్.. లక్నోలో రిసెప్షన్

ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రిక ఇప్పటికే నెట్టింట వైరల్ అయ్యింది. 'కేవీ' (కుల్దీప్-వంశిక) అనే ఇనీషియల్స్‌తో కూడిన 3డీ మెటాలిక్ బాక్స్ వెడ్డింగ్ కార్డ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ముస్సోరీలో ప్రైవేట్ వేడుకగా వివాహం ముగిసిన తర్వాత, లక్నోలో ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజాలతో పాటు పలువురు సెలబ్రిటీలు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం.

# అభిషేక్ శర్మ ఓ 'రాస్కల్'

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

ముగిసిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా డ్యాషింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తన ఫామ్‌పై పలు విమర్శలు ఎదుర్కొన్నాడు. ఫైనల్ కు ముందు జరిగిన ఏడు మ్యాచ్ లలో అతను కేవలం 89 పరుగులే చేశాడు. ఇందులో గ్రూప్ దశలో వరుసగా మూడు సార్లు డక్ గా అవుట్ అయ్యి.. అవసరంలేని రికార్డ్ ను మూటగట్టుకున్నాడు. అయితే ఫైనల్ మ్యాచ్ లో మాత్రం అభిషేక్ శర్మ తన నుండి రావాల్సిన ధనాధన్ ఇన్నింగ్స్ ను ఆడేసాడు. ఈ నేపథ్యంలో కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు భారీ స్కోరు అందించడంతో పాటు టోర్నీలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీని నమోదు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్, వైస్ కెప్టెన్ బ్రాడ్ హాడిన్ అభిషేక్ శర్మపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పెద్ద మ్యాచ్ ల్లో అభిషేక్ అద్భుతంగా ఆడతాడని, సరదాగా అతన్ని "రాస్కల్" అని కూడా వ్యాఖ్యానించాడు. ఇంకా నాకు అభిషేక్ శర్మ అంటే చాలా ఇష్టమన్నారు. టోర్నీలో అతని స్థానంపై చాలా చర్చ జరిగింది. గ్రూప్ మ్యాచ్ ల్లో వరుసగా కొన్ని డ క్‌లు రావడంతో అతను ఒత్తిడిలో ఉన్నాడని అనిపించింది. కానీ, పెద్ద మ్యాచ్ ల్లో ఇలాంటి ఆటగాళ్లే అవసరమని.. వారు ఒత్తిడిని ఎదుర్కొని ప్రత్యర్థిపై ఒత్తిడి పెడతారని ఆయన తన భావనని వ్యక్త పరిచారు. ఫైనల్‌లో అతను ఆడిన తీరు మ్యాచ్ ను భారత్ వైపు తిప్పిందని హాడిన్ ఓ క్రికెట్ పోడ్ కాస్ట్ లో అన్నారు. అలాగే హాడిన్ న్యూజిలాండ్ జట్టును కూడా ప్రశంసించాడు. ఫైనల్‌కు చేరుకోవడం గొప్ప విషయమని అంటూనే.. కీలక సమయంలో మాత్రం వారు తడబడతారని పేర్కొన్నాడు. న్యూజిలాండ్ మరోసారి ఫైనల్‌కు చేరుకోవడం మంచి విషయం. ఫిన్ అలెన్, టిమ్ సెఫెట్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. టోర్నీలో ప్రతిదీ వారి వైపే ఉందనిపించింది. కానీ చివరి అడ్డంకిని దాటలేకపోయారని.. చివరికి మెరుగైన జట్టే గెలిచిందంటూ బ్రాడ్ హాడిన్ అన్నారు.







# మైదానంలో 'రనౌట్' రచ్చ

నిన్నటి వరకు మైదానం వెలుపల మిత్రులుగా ఉన్న బంగ్లాదేశ్, పాకిస్తాన్ క్రికెటర్ల మధ్య ఒక్క 'రనౌట్' తీవ్ర ఉత్కంఠకు, వివాదానికి దారితీసింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాక్ బ్యాటర్ సల్మాన్ అలీ ఆఘా అవుట్ అయిన తీరు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఇరు దేశాల ఆటగాళ్లు, మాజీల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం నడుస్తోంది.

- బంగ్లా, పాక్ క్రికెటర్ల మధ్య మాటల యుద్ధం!
- నిబంధనలకే మా ప్రాధాన్యం అన్న లిటన్ దాస్
- క్రీడా స్ఫూర్తి ఎక్కడంటూ పాక్ మాజీల ధ్వజం

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ సమయంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ఒకరికొకరు మద్దతు ఇచ్చుకున్నాయి. బంగ్లాదేశ్ టోర్నీ నుంచి బయటకు వెళ్లడానికి పాక్ క్రికెట్ బోర్డు కూడా ఒక కారణం. కానీ ఇప్పుడు బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న సిరీస్ ఒక్క "రనౌట్" కారణంగా తీవ్ర వివాదంగా మారింది. పాకిస్తాన్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అలీ అఘా రనౌట్ కావడం వివాదానికి దారితీసింది. బంగ్లాదేశ్ కెప్టెన్ లిటన్ దాస్ రనౌట్ పూర్తిగా నిబంధనల పరిధిలో ఉందని,ఆట స్ఫూర్తిని ఉల్లంఘించలేదని పేర్కొన్నారు. సల్మాన్ అలీ ఆఘా, రమీజ్ రాజా వంటి వారు దీనిని క్రీడా స్ఫూర్తిని ఉ ల్లంఘించడమేనని విమర్శించారు. మార్చి 13వ తేదీ శు క్రవారం జరిగిన రెండో వన్డేలో రనౌట్ విషయంలో వివాదం చెలరేగింది. ఈ సంఘటనపై బంగ్లాదేశ్, పాకిస్తాన్ క్రికెటర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. పాకిస్తాన్ బ్యాటర్లు సల్మాన్ అఘా, మహ్మద్ రిజ్వాన్ బలమైన భాగస్వామ్యాన్ని నిర్మిస్తుండగా 39వ ఓవర్‌లో ఈ సంఘటన జరిగింది . బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మీరాజ్ బౌలింగ్ చేస్తున్నాడు. ఆ సమయంలో రిజ్వాన్ బాల్‌ను మెల్లిగా కొట్టగా అది నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మిరాజ్ వైపు వెళ్లింది. ఆ సమయంలో క్రీజ్ బయట ఉన్న సల్మాన్ అలీ ఆఘా మిరాజ్‌కు బాల్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. ఆ లోపే మిరాజ్ బాల్ తీసుకుని, వికెట్ల వైపు విసిరాడు. బెయిల్స్ లేచే సమయంలో ఆఘా క్రీజ్ బయట ఉన్నాడు. దీంతో ఎంపైర్ అతడిని ఔట్‌గా ప్రకటించారు. ఈ ఘటనపై ఆఘా, మిరాజ్‌తో వాగ్వాదానికి దిగాడు. లిట్టన్ దాస్ జోక్యం చేసుకోవడం పరిస్థితి కొంతవరకు దిగజారింది, కానీ రిజ్వాన్ జోక్యం చేసుకుని పరిస్థితిని శాంతింపజేశాడు. అయితే, మ్యాచ్ తర్వాత కూడా ఉద్రిక్తత కొనసాగింది, ఇరువర్గాలు ప్రకటనలు మార్చుకున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. మ్యాచ్ తర్వాత లిటన్ దాస్ మాట్లాడుతూ.. ఇది ఛారిటీ మ్యాచ్ కాదని, ఇది అంతర్జాతీయ మ్యాచ్ అని, నిబంధనల ప్రకారం అవుట్ అయితే, అది క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కాదని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ, రమీజ్ రాజా మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఇది ఖచ్చితంగా అవుట్ అయినప్పటికీ, బ్యాట్స్‌మన్ బౌలర్‌కు సహాయం చేయడానికి ప్రయత్నించడం వల్ల ఆట స్ఫూర్తి దెబ్బతింటుందని అన్నారు. అయితే, లిటన్ దాస్ ఈ అభిప్రాయంతో విభేదించాడు. ప్రతి ఒక్కరూ తమ సొంత అభిప్రాయాన్ని కలిగి ఉండవచ్చు, కానీ ఆటగాళ్లకు అవుట్ అంటే అవుట్ అని ఆయన అన్నారు. మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో సల్మాన్ అలీ ఆఘా మాట్లాడుతూ, మిరాజ్ స్థానంలో తాను ఉండి ఉంటే బహుశా అలాంటి పని చేసి ఉండేవాడని అన్నారు. ఆటలో క్రీడా స్ఫూర్తి ఒక అంశంగా ఉండాలని ఆయన నమ్ముతున్నారు. ఈ వివాదం ఉన్నప్పటికీ, పాకిస్తాన్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి డక్‌వర్త్ లూయిస్-స్టెర్న్ నియమం ప్రకారం బంగ్లాదేశ్‌ను 128 పరుగుల తేడాతో ఓడించింది.

# లెజెండ్స్‌కు బీసీసీఐ సలాం!

## రాహుల్ ద్రవిడ్, రోజర్ బిన్నీ, మిథాలీ రాజ్‌లకు అత్యున్నత పురస్కారాలు

**ఢిల్లీ:** భారత క్రికెట్ చరిత్రలో తమదైన ముద్ర వేసిన దిగ్గజాలకు బీసీసీఐ అత్యున్నత పురస్కారాలను ప్రకటించింది. టీమిండియా మాజీ కెప్టెన్, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్, మాజీ ఫాస్ట్ బౌలర్, మాజీ బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీలను ఈ ఏడాది ప్రతిష్టాత్మక కల్నల్ సి.కె.నాయుడు జీవిత సాఫల్య పురస్కారం వరించింది. అలాగే మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేయనున్నారు.




### దిగ్గజాల ప్రస్థానం ఇదే..

**రాహుల్ ద్రవిడ్:** అంతర్జాతీయ క్రికెట్‌లో 24,000 పరుగులు చేసిన ద్రవిడ్, భారత బ్యాటింగ్ వెన్నెముకగా నిలిచారు. కోచ్‌గా అండర్-19 ప్రపంచ కప్ (2018), సీనియర్ పురుషుల జట్టుకు ు20 ప్రపంచ కప్ (2024) అందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయం.

**రోజర్ బిన్నీ:** 1983 ప్రపంచ కప్ హీరోలలో ఒకరైన బిన్నీ, ఆ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసి రికార్డు సృష్టించారు. 2022-25 వరకు బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా సేవలందించారు.

**మిథాలీ రాజ్:** మహిళా క్రికెట్‌లో 10,868 పరుగులు చేసిన మిథాలీ, భారతదేశంలో మహిళా క్రీడకు కొత్త దిశను చూపించారు.

### స్టార్ ఆఫ్ ది ఇయర్ గా శుభ్‌మాన్ గిల్

2024-25 సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన శుభ్‌మాన్ గిల్ ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్ (పురుషుల విభాగం)గా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు పాలీ ఉమ్రిగర్ ట్రోఫీని ప్రదానం చేయనున్నారు. మహిళల విభాగంలో స్మృతి మంధాన ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్‌గా అవార్డు అందుకోనున్నారు.

డొమెస్టిక్ క్రికెట్‌లో ముంబై హవాదేశీయ టోర్నమెంట్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు అవార్డు లభించింది. అలాగే వివిధ విభాగాలలో (కూచ్ బెహార్, విజయ్ మర్చంట్ ట్రోఫీ) రాణించిన యువ క్రీడాకారులకు జగ్మోహన్ దాల్మియా, ఎం.ఏ చిదంబరం ట్రోఫీలను అందజేయనున్నారు. ఈ వేడుకలో ఇటీవల ఐసీసీ ట్రోఫీలు గెలిచిన భారత జట్లను కూడా సత్కరించనున్నారు. అయితే ఈసారి విజేతల జాబితాలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ పేర్లు లేకపోవడం గమనార్హం.



### అవార్డుల జాబితా ..

**ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్ (పురుషులు) :** శుభ్‌మాన్ గిల్
**ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్ (మహిళలు) :** స్మృతి మంధాన
**ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (పురుషులు) :** హర్షిత్ రాణా
**ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (మహిళలు) :** శ్రీ చరణిరంజీ
**రంజీ ట్రోఫీలో ఉత్తమ ఆల్ రౌండర్ :** హర్ దుబే
**పరిమిత ఓవర్లలో ఉత్తమ ఆల్ రౌండర్ :** ఆయుష్ మాత్రే
**రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు (ఎలైట్) :** యష్ రాథో
**ర్రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు (ఎలైట్) :** హర్ష్ దుబే
**ఉత్తమ అంపైర్ :** ఉల్హాస్ గాంధే



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



# తమన్నా బుగ్గపై అభిమాని ముద్దు

ఈ మధ్య పబ్లిక్ ప్లేస్‌లలో, ఈవెంట్స్‌లలో, పలు వేదికలపై సెలబ్రిటీలకు ఎదురయ్యే చేదు అనుభవాలను సోషల్ మీడియాలో చూస్తునే ఉంటాం. ముఖ్యంగా సినీ సెలబ్రిటీలు బయట కనిపిస్తే చాలు.. సెల్ఫీ కోసం అభిమానులు ఎగబడుతుంటారు. సదరు తారలు సైతం ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. కానీ, తాజాగా తమన్నా చేసిన పనికి మాత్రం ఫిదా అవాల్సిందే. ఆమెను ఓ అభిమాని ముద్దు పెట్టుకోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, ప్రస్తుతం ఇక్కడ అభిమాని అంటే లేడీ ఫ్యాన్ మాత్రమే.

లేటెస్ట్‌గా ఓ కల్చరల్ ఈవెంట్‌కు తమన్నా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. స్టేజ్ మీద తమన్నా తన గ్లామర్‌తో, డ్యాన్స్‌తో స్టూడెంట్స్‌ను ఉ ర్రూతలూగించారు. ఈ క్రమంలోనే ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. స్టేజ్ మీద తనతో పాటే ఉన్న ఓ లేడీ అభిమాని తమన్నాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఆమె బుగ్గపై ముద్దు పెట్టుకున్నారు. సాధారణంగా ఇలాంటి సమయంలో సెలబ్రిటీలు కాస్త ఇబ్బందిగా ఫీలవుతారు. కానీ తమన్నా మాత్రం ఏమాత్రం తడుముకోకుండా, చిరునవ్వుతో ఆ ఫ్యాన్‌ను హగ్ చేసుకుని తిరిగి ఆమె బుగ్గపై ముద్దు పెట్టారు. సెల్ఫీ అడిగితేనే విసుక్కునే ఈ రోజుల్లో.. అభిమాని ఇచ్చిన ముద్దుకు అంతే ప్రేమతో బదులివ్వడం చూసి అక్కడి వారంతా షాక్ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. తమన్నా నిజంగా గోల్డెన్ హార్ట్ ఉన్న వ్యక్తి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం తమన్నా చేతిలో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ఒకవైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే, మరోవైపు పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలతో దూసుకుపోతున్నారు.



# దురంధర్.. సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మ-రోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న



# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్నప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861